కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 08, ఆగస్టు 2026 16 పేజీలు



2లో

పక్క నియోజకవర్గాల్లో ఇసుకకు గ్రీన్‌సిగ్నల్...

ఇక్కడ ట్రాక్టర్లపై కేసులెందుకు..?

అధికారులను నిలదీసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

అభివృద్ధి సమీక్షలో ఇసుక, ఎరువులు, వైద్యం, సమస్యలపై సుదీర్ఘ చర్చ



చేయూత పింఛన్లపై చిగురించిన

ఆశలు..

ఈ నెల 15 నుంచి కొత్త పింఛన్ల మంజూరుకు శ్రీకారం..

11వ తేదీ నుంచి దరఖాస్తులకు అవకాశం

2లో

గొల్లపల్లి, ప్రభాతవార్త: గత కొన్ని సంవత్సరాలుగా కొత్త చేయూత పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన దరఖాస్తుదారుల్లో ఆశలు చిగురించాయి. రాష్ట్ర ప్రభుత్వం కొత్త చేయూత పింఛన్ల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి, స్వాతంత్ర దినోత్సవం కానుకగా ఈ నెల 15వ తేదీ నుంచి అర్హులైన వారికి చేయూత సామాజిక భద్రతా పింఛన్లు మంజూరు ప్రక్రియ ప్రారంభించనున్నట్లు ప్రకటించడం తో దరఖాస్తుదా రుల్లో ఆశలు చిగురించాయి. ఈ మేరకు జిల్లా అధికార యంత్రాంగానికి కూడా ఆదేశా లు జారీ అయినట్లు సమాచారం.

మార్కెట్ యార్డుకు



సైదాపూర్ రైతాంగానికి శుభవార్త

మహర్దశ..!

2లో

రూ.1.50 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం..

రూ.30 లక్షలతో ఆధునిక గోదాం నిర్మాణం

రైతు ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి పొన్నం

సైదాపూర్, ప్రభాతవార్త: ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని సైదాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డుకు కొత్త ఊపు రానుంది. రైతులు ఎదురు చూస్తున్న మోలిక సదుపాయాల కల సాకారం కానుంది. మార్కెట్ యార్డును ఆధునిక వసతులతో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం రూ.1.50 కోట్ల నిధులను మంజూరు చేయగా, శుక్రవారం బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ భూమిపూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు.

ఎల్లంపల్లికి

ఉరకలెత్తుతున్న వరద



16లో

పూర్తి స్థాయికి చేరువలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు

17.34 టీఎంసీలకు పెరిగిన నీటి నిల్వ..

12,887 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో, అదే స్థాయిలో విడుదల

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఎగువ గోదావరి పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాల ప్రభావం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుపై స్పష్టంగా కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా క్రమంగా పెరుగుతున్న వరద ప్రవాహంతో ప్రాజెక్టులోకి భారీగా నీరు చేరుతోంది. దీంతో ప్రాజెక్టు నీటిమట్టం పూర్తి స్థాయికి చేరువలోకి రావడంతో నీటిపారుదల శాఖ అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు న్నారు. వరద ప్రవాహం కొనసాగుతున్న నేపథ్యంలో దిగువ ప్రాంతాల పరిస్థితిపై కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు వెల్లడించారు. శుక్రవారం విడుదల చేసిన అధికారిక వివరాల ప్రకారం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థం 20.17 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 17.34 టీఎంసీల నీరు నిల్వ ఉంది.



ఆరుతడి పంటలతో

అధిక లాభాలు

ప్రత్యామ్నాయ పంటల సాగుతోనే రైతులకు భరోసా

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,..

పర్యాటక, సాంస్కృతిక, యువజన సేవల శాఖ మంత్రి జూపల్లి

పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరిను మరింత విస్తరించవద్దు...

ఆగస్టు 15 నుంచి తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

గత ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు...

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రాష్ట్రంలో రానున్న రోజుల్లో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశాలు ఉన్నందున రైతులను నీటి అవసరం అధికంగా ఉండే వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశిం చారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 16లో

మార్కెట్ యార్డుకు మహర్దశ..!

రూ.1.50 కోట్లతో సైదాపూర్ మార్కెట్ యార్డు అభివృద్ధి

రూ.30 లక్షలతో 100 మెట్రిక్ టన్నుల ఆధునిక గోదాం

ఆయిల్ పామ్ సాగుతో రైతులు అధిక ఆదాయం పొందాలి: మంత్రి

వనమహోత్సవంలో మొక్కలు నాటి పచ్చదనానికి ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. రైతు పండించిన ప్రతి గింజకు విలువ లభించేలా మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. మార్కెట్ యార్డులను కేవలం కొనుగోలు కేంద్రాలుగానే కాకుండా, నిల్వ, రవాణా, విక్రయాలకు అనువైన సమగ్ర వ్యవసాయ సేవా కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. సైదాపూర్ మార్కెట్ యార్డు అభివృద్ధి ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉందని గుర్తు చేసిన మంత్రి, రైతుల డిమాండ్ మేరకే ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి పనులు ప్రారంభించిందన్నారు. రూ.1.50 కోట్లతో మార్కెట్ యార్డులో మౌలిక సదుపాయాలు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, ఇతర సౌకర్యాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. రూ.30 లక్షలతో నిర్మిస్తున్న 100 మెట్రిక్ టన్నుల గోదాం రైతులు తమ పంటలను భద్రంగా నిల్వ చేసుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. పంటను వెంటనే అమ్మాల్సిన పరిస్థితి లేకుండా, మంచి ధర వచ్చినప్పుడు విక్రయించుకునే అవకాశం ఈ గోదాం ద్వారా లభిస్తుందని వివరించారు.

ప్రతి మండలానికి సబ్ మార్కెట్ లక్ష్యం

సైదాపూర్ మండలంలోని ఏ గ్రామమైనా ఐదు ఎకరాల భూమిని కేటాయిస్తే అక్కడ సబ్ మార్కెట్ యార్డు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ప్రకటించారు. రైతులు తమ ఉత్పత్తులను దూర ప్రాంతాలకు తరలించాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే విక్రయించే వేదికను కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. దీనివల్ల రవాణా ఖర్చు తగ్గడంతో పాటు రైతులకు సమయం, డబ్బు రెండూ ఆదా అవుతాయని తెలిపారు.

ఆయిల్ పామ్ సాగుతో ఆదాయం రెట్టింపు

ప్రపంచవ్యాప్తంగా ఆయిల్ పామ్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు అడుగులు వేయాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా ఐదు ఎకరాలకు పైగా భూమి కలిగిన రైతులు ఆయిల్ పామ్ సాగు చేపడితే స్థిరమైన ఆదాయం పొందవచ్చని అన్నారు. సమీపంలోనే ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ అందుబాటులో ఉండటం రైతులకు అదనపు ప్రయోజనమని పేర్కొన్నారు.

జలసిరితో భూగర్భ జలాలకు భరోసా

నీటి ప్రతి బొట్టును ఒడిసిపట్టుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, రైతులు తమ పొలాల్లో ఇంజెక్షన్ బోర్లు నిర్మించుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన "జలసిరి" కార్యక్రమంలో ప్రతి రైతు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. వర్షపు నీటిని భూగర్భంలోకి పంపించడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా చూడవచ్చన్నారు.

పచ్చదనమే భవిష్యత్తుకు పెట్టుబడి

వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా వెన్కేపల్లి, సైదాపూర్ మండల కేంద్రాల్లో మంత్రి మొక్కలు నాటారు. ప్రతి పౌరుడు జీవితంలో కనీసం ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.

రైతుకు అన్ని విధాలా అండగా ప్రభుత్వం

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. సాగునీరు, మార్కెటింగ్, గోదాములు, సబ్ మార్కెట్ యార్డులు, పంటల నిల్వ, విలువ ఆధారిత వ్యవసాయం వంటి ప్రతి అంశంలో రైతుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, మండల పార్టీ అధ్యక్షుడు చాడ కొండాల్ రెడ్డి, ఆర్డీవో జలకుమారి, తహసీల్దార్ గుర్రం శ్రీనివాస్, ఎంపీడీవో యాదగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రైతులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పక్క నియోజకవర్గాల్లో ఇసుకకు గ్రీన్‌సిగ్నల్...

ఇక్కడ ట్రాక్టర్లపై కేసులెందుకు..?

అధికారులను నిలదీసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట అభివృద్ధి సమీక్షలో ఇసుక, ఎరువులు, సాగునీరు, వైద్యం, విద్యుత్ సమస్యలపై సుదీర్ఘ చర్చ

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త: హుజురాబాద్ నియోజకవర్గంలో ఇసుక విధానంపై నెలకొన్న గందరగోళంపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. పక్కనే ఉన్న పెద్దపల్లి, మానకొండూర్ నియోజకవర్గాల్లో ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలింపునకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనుమతులు ఇస్తుంటే, హుజురాబాద్ నియోజకవర్గంలో మాత్రం ట్రాక్టర్లపై కేసులు నమోదు చేయడం ఏ నిబంధన ప్రకారమని అధికారులను నిలదీశారు. ఒకే ప్రభుత్వంలో ఒకే చట్టం ఉండాలే తప్ప, ఒక్కో నియోజకవర్గానికి ఒక్కో విధానం ఉండడం సరికాదని స్పష్టం చేశారు.శుక్రవారం జమ్మికుంట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన విస్తృత స్థాయి అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మండలంలోని అన్ని శాఖల అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, సర్పంచులతో దాదాపు అన్ని కీలక అంశాలపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి పనుల పురోగతి నుంచి రైతుల సమస్యలు, తాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం, విద్యుత్, మిషన్ భగీరథ వరకు శాఖల వారీగా సమీక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే అధికారుల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, అలసత్వం ఏ మాత్రం సహించబోమని హెచ్చరించారు.



ఇసుక విధానంలో ఎందుకీ వివక్ష..?

జమ్మికుంట పరిసర ప్రాంతాల్లో క్వారీలు ఉన్నప్పటికీ స్థానిక ప్రజలకు నిర్మాణ అవసరాలకు కూడా ఇసుక దొరకని పరిస్థితి నెలకొందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర నియోజకవర్గాల్లో ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలింపునకు అనుమతులు ఇస్తూ, ఇక్కడ మాత్రం కేసులు నమోదు చేయడం వల్ల సాధారణ ప్రజలు, ట్రాక్టర్ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా పారదర్శకమైన, స్పష్టమైన విధానాన్ని అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

రైతుకు ఎరువులు సులభంగా అందాలి

వ్యవసాయ సీజన్‌లో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా యూరియాను యాప్ విధానం ద్వారా కాకుండా నేరుగా ఎరువుల దుకాణాల ద్వారా పంపిణీ చేయాలని సమావేశంలో నిర్ణయించారు. డీఏపీ ఎరువును ఇతర ఎరువులతో లింక్ చేయకుండా రైతులకు అవసరమైన మేరకు అందుబాటులో ఉంచాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల వారీగా పర్యటించి ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని ఆదేశించారు.

సాగునీటి పనులు వేగవంతం చేయాలి

వ్యవసాయానికి నీటి కొరత లేకుండా ఉండేందుకు సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఇటీవల దెబ్బతిన్న తనుగుల చెక్‌డ్యామ్ మరమ్మతులను వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. జమ్మికుంట ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల్వల ప్రాజెక్టుకు ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కన్నెపల్లి పంపులను వెంటనే ప్రారంభించి తాగునీరు, సాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని సూచించారు.

వైద్యశాఖపై అసంతృప్తి

ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణంగా అవసరమయ్యే బీపీ, షుగర్ మందులు కూడా అందుబాటులో లేకపోవడంపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఏఎన్ఎంలు, వైద్య అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని సర్పంచులు చేసిన ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించిన ఆయన, వైద్య సిబ్బంది పని తీరులో వెంటనే మార్పు రావాలని హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.

విద్యుత్‌పై వాస్తవాలు చెప్పాలి

రైతులకు 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో కేవలం 12 గంటలే సరఫరా అవుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వాస్తవ పరిస్థితులను దాచిపెట్టకుండా రైతులకు అవసరమైన సమయంలో నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

మిషన్ భగీరథ, పాఠశాలలపై ప్రత్యేక దృష్టి

మిషన్ భగీరథ ద్వారా ప్రతి గ్రామానికి తాగునీరు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, పిల్లల ఆరోగ్యంతో రాజీ పడే పరిస్థితి ఉండకూడదన్నారు.

అధికారులకు స్పష్టమైన హెచ్చరిక

ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యం సహించబోమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించే విధంగా ప్రతి శాఖ అధికారి పనిచేయాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ పాలనకు గీటురాయి అని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎంపీడీవో, తహసీల్దార్, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

చేయూత పింఛన్లపై

చిగురించిన ఆశలు

ఈ నెల 15 నుంచి కొత్త పింఛన్ల మంజూరుకు శ్రీకారం

11వ తేదీ నుంచి దరఖాస్తులకు అవకాశం

గొల్లపల్లి, ప్రభాతవార్త: గత కొన్ని సంవత్సరాలుగా కొత్త చేయూత పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన దరఖాస్తుదారుల్లో ఆశలు చిగురించాయి. రాష్ట్ర ప్రభుత్వం కొత్త చేయూత పింఛన్ల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి, స్వాతంత్ర దినోత్సవం కానుకగా ఈ నెల 15వ తేదీ నుంచి అర్హులైన వారికి చేయూత సామాజిక భద్రతా పింఛన్లు మంజూరు ప్రక్రియ ప్రారంభించనున్నట్లు ప్రకటించడంతో దరఖాస్తుదారుల్లో ఆశలు చిగురించాయి. ఈ మేరకు జిల్లా అధికార యంత్రాంగానికి కూడా ఆదేశాలు జారీ అయినట్లు సమాచారం.గొల్లపల్లి మండలంలో వివిధ కేటగిరీలకు కలిపి ప్రస్తుతం 9,494 మంది లబ్ధిదారులు చేయూత పింఛన్లు పొందుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇందులో వృద్ధాప్య పింఛన్లు 3,228, ఒంటరి మహిళల పింఛన్లు 201, చేనేత కార్మికులకు 180, గీత కార్మికులకు 203,దివ్యాంగులు 953,వితంతువులు 2204,బీడీ కార్మికులు 2632, తదితర విభాగాల్లో పింఛన్లు కొనసాగుతున్నాయి. కాగా, వివిధ కారణాలతో 303 మంది పింఛన్‌దారులు మృతి చెందడంతో వారి పింఛన్లను తొలగించినట్లు సమాచారం.కొన్నేళ్లుగా కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియ నిలిచిపోవడంతో అర్హులైన వృద్ధులు,ఒంటరి మహిళలు,చేనేత కార్మికులు, బీడీ కార్మికులు,గీత కార్మికులు, దివ్యాంగులు, ఎయిడ్స్ బాధితులు అనేక మంది లబ్ధిదారులు పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త పింఛన్ల మంజూరుకు చర్యలు చేపట్టనున్నట్లు ప్రకటించడంతో వారిలో ఆనందం వ్యక్తమవుతోంది.11 నుంచి దరఖాస్తుల స్వీకరఈ నెల 11వ తేదీ నుంచి కొత్త చేయూత పింఛన్ల కోసం గ్రామపంచాయతీ కార్యదర్శుల వద్ద దరఖాస్తులు స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. దీంతో కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వారిలో ఉత్కంఠ నెలకొంది. గొల్లపల్లి మండలానికి ఎన్ని కొత్త పింఛన్ యూనిట్లు కేటాయిస్తారు? అర్హులైన వారిలో ఎవరెవరికి అవకాశం లభిస్తుంది? అనే ప్రశ్నలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. ఏళ్ల తరబడి పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులందరినీ గుర్తించి, ఎలాంటి రాజకీయ జోక్యానికి తావులేకుండా పారదర్శకంగా కొత్త పింఛన్లు మంజూరు చేసి పేదలకు సామాజిక భద్రత కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇందిరమ్మ ఇళ్లు ,పింఛన్ మంజూరు చేయాలి



సొంత ఇల్లు లేదు అద్దె ఇంట్లో భార్యతో కలిసి ఉంటున్నాం.స్వంత స్వంత ఇంటి స్థలం కూడా లేదు పక్షవాతం వచ్చి పదేళ్లుగా మంచానికే పరిమితమయ్యాను. సదరం సర్టిఫికెట్‌లో 52 శాతం వైకల్యం ఉంది. ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా వికలాంగుల పెన్షన్ గానీ, వృద్ధాప్య పెన్షన్ గానీ రాలేదు. ప్రజా పాలన ప్రభుత్వంలోనైనా నాకు ఇందిరమ్మ ఇల్లు, చేయూత పింఛన్ అందించి ఆదుకోవాలి.

చకినాల సాంబయ్య గొల్లపల్లి

కాంగ్రెస్ నాయకులపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ప్రధాని మోడీ చిత్రపటం వద్ద అవమానపరుస్తూ, అనుచిత వ్యాఖ్యలతో కూడిన స్టిక్కర్లను అతికేసిన కాంగ్రెస్ నాయకుల పై శుక్రవారం హుజూరాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ కు బిజెపి నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హుజూరాబాద్ పట్టణంలోని బస్టాండ్ వద్ద కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన చిత్రపటానికి అనుచిత వ్యాఖ్యలతో కూడిన స్టిక్కర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు అంటించారని అన్నారు. రాజకీయ విమర్శలు చేయడం వేరని, కానీ ఫ్లెక్సీల పై అనుచిత వ్యాఖ్యలతో కూడిన స్టిక్కర్లు అతికించడం సరికాదని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, కౌన్సిలర్ పంజాల మనోజ్, మంచికట్ల మురళి, పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, గంగిశెట్టి ప్రభాకర్, సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ సబ్బని రమేష్, నరాల రాజశేఖర్, రాజు పాల్గొన్నారు.



భూగర్భ జలాల పెంపే తెలంగాణ జలసిరి ప్రధాన ధ్యేయం

పంట కుంటలు, ఇంకుడు గుంతల నిర్మాణంపై
కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష
రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'తెలంగాణ జలసిరి' కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నీటి నిల్వలను పెంచి, భూగర్భ జలమట్టాలను పెంపొందించడమే తమ ప్రధాన లక్ష్యమని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ జలసిరి కార్యక్రమం మరియు వీబీజీ రామ్ జీ పథకం అమలు తీరుపై జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో చేపడుతున్న నీటి సంరక్షణ పనుల పురోగతిని ఒక్కొక్కటిగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు.సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. వీబీజీ రామ్ జీ పథకం ద్వారా గ్రామాల్లో నీటి సంరక్షణ పనులను పెద్ద ఎత్తున వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో మంజూరైన వ్యక్తిగత ఇంకుడు గుంతలు, సామూహిక ఇంకుడు గుంతలు మరియు పంట కుంటల నిర్మాణాలను ఏమాత్రం జాప్యం చేయకుండా వెంటనే పూర్తి చేయాలన్నారు. వర్షపు నీటిని నిల్వ చేయడం వల్ల రైతులకు అత్యవసర సమయంలో సాగునీరు



అందుబాటులోకి రావడమే కాకుండా, పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు ఊహించని రీతిలో పెరుగుతాయని చెప్పారు. కాబట్టి గ్రామీణ ప్రాంత రైతులు స్వచ్ఛందంగా పంట కుంటల నిర్మాణానికి ముందుకు వచ్చేలా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష అవగాహన కల్పించాలని ఆదేశించారు.ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని, నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. అధికారులు పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని, క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం లోపిస్తే పనుల్లో ఆలస్యం జరుగుతుందని, కాబట్టి ఎంపీడీఓలు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు పరస్పరం సహకరించుకుంటూ లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో డి.ఆర్.డి.ఓ. కాళిందిని, జిల్లాలోని ఎంపీడీఓలు, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కూల్చివేతల వెనుక అసలు కథేంటి?

గోదావరిఖని, ప్రభాత వార్త:

రామగుండం నగర రాజకీయాల్లో ఎల్బీనగర్ షాపుల వ్యవహారం మరో వివాదానికి తెరలేపింది. రోడ్డు విస్తరణలో భాగంగా దుకాణాలు కోల్పోయిన బాధితులకు ప్రత్యామ్నాయంగా షాపులు నిర్మించుకునే అవకాశం కల్పిస్తామని ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. అయితే నాలుగు దుకాణాలు కోల్పోయిన చోట ఏకంగా 12 షాపులు నిర్మాణంలోకి రావడం ఇప్పుడు రాజకీయంగా





ప్రకంపనలు సృష్టిస్తోంది. విలువైన సింగరేణి స్థలంలో ఈ నిర్మాణాలకు ఎవరి అండదండలు ఉన్నాయి? ఎవరి అనుమతితో పనులు ప్రారంభమయ్యాయి? అసలు బాధితులు ఎంతమంది? అన్న ప్రశ్నలు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీశాయి.

హామీ ఎవరిది.. నిర్మాణం ఎవరిది?

ఎల్బీనగర్ సెంటర్‌లో రోడ్డు విస్తరణ చేపట్టిన సమయంలో అక్కడి దుకాణాలను అధికారులు తొలగించారు. దీంతో ఉపాధి కోల్పోయిన బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. వారికి ప్రత్యామ్నాయంగా సమీపంలోని సింగరేణి షాపుల ప్రాంతంలో దుకాణాలు నిర్మించుకునే అవకాశం కల్పిస్తామని ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చినట్లు సమాచారం.దీంతో నర్సింగ్ కళాశాలను ఆనుకుని ఉన్న ప్రాంతంలో బాధితులు షాపుల నిర్మాణం ప్రారంభించారు. తొలుత కొద్దిపాటి నిర్మాణాలకే పరిమితం కాగా.. క్రమంగా వాటి సంఖ్య పెరుగుతూ వచ్చింది. చివరకు 12 షాపుల వరకు నిర్మాణాలు చేరడంతో అసలు వ్యవహారం బయటకు వచ్చింది. నాలుగు షాపులు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయం పేరుతో 12 షాపులు ఎందుకు? మిగిలిన షాపులు ఎవరి కోసం? అనే ప్రశ్నలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి.

సింగరేణి భూమి.. రాజకీయ అండ?

ఎల్బీనగర్‌లో నిర్మాణాలు చేపడుతున్న ప్రాంతం సింగరేణికి చెందిన విలువైన స్థలమని స్థానికులు చెబుతున్నారు. అలాంటి స్థలంలో నిర్మాణాలు చేపట్టాలంటే సంబంధిత యాజమాన్యం, మున్సిపల్ శాఖల అనుమతులు అవసరమని పేర్కొంటున్నారు. అయితే ఈ నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? ఉంటే ఎవరు మంజూరు చేశారు? స్థలాన్ని ఎవరి పేరుతో కేటాయించారు? అనే వివరాలు మాత్రం స్పష్టంగా లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు.బాధితుల పేరును ముందుకు పెట్టి కొందరు ప్రైవేటు వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చే ప్రయత్నం జరుగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికార పార్టీకి చెందిన కొందరు ప్రజాప్రతినిధుల హామీలతోనే నిర్మాణాలు మొదలయ్యాయా? లేక అధికారులు, సింగరేణి యంత్రాంగానికి తెలియకుండానే పనులు సాగాయా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

అధికారుల కూల్చివేత..

రాజకీయ వేడినిర్మాణాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో స్థానికుల నుంచి ఫిర్యాదులు వెళ్లినట్లు తెలిసింది. దీంతో శుక్రవారం ఉదయం రామగుండం మున్సిపల్ అధికారులు ఈపోలీసు బందోబస్తుతో ఎల్బీనగర్‌కు చేరుకున్నారు. నిర్మాణంలో ఉన్న ఆరు షాపులను కూల్చివేశారు. అధికారులు యంత్రాలతో రంగంలోకి దిగడంతో అక్కడికి బాధితులు, స్థానికులు భారీగా చేరుకున్నారు.తమకు ప్రజాప్రతినిధులే ప్రత్యామ్నాయంగా షాపులు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించారని బాధితులు వాదించినట్లు సమాచారం. ఒకవైపు హామీ ఇచ్చి.. మరోవైపు నిర్మాణాలను కూల్చివేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. దీంతో అధికారుల చర్యలపై రాజకీయ చర్చ మొదలైంది.

బాధితులకు న్యాయమా.. బినామీలకు లాభమా?

ఎల్బీనగర్ షాపుల వ్యవహారంలో అసలు బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యమైతే.. నాలుగు దుకాణాలకు బదులు 12 నిర్మాణాలు ఎలా వచ్చాయన్నది తేలాల్సి ఉంది. ప్రతి షాపు వెనుక ఉన్న వ్యక్తుల వివరాలు, వారి అర్హతలు, స్థల కేటాయింపు, నిర్మాణ అనుమతులు, సింగరేణి సమ్మతి వంటి అంశాలపై సమగ్ర విచారణ జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.అధికారులు కూల్చివేసిన ఆరు షాపులతో సమస్య ముగిసినట్లు కాకుండా.. ఈ నిర్మాణాల వెనుక ఉన్న రాజకీయ అండదండలు, అధికారుల పాత్ర, స్థల కేటాయింపుల వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరగాలని కోరుతున్నారు. లేదంటే బాధితుల పేరుతో సింగరేణి విలువైన స్థలాలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.ఇదిలా ఉండగా, ఎల్బీనగర్ ఘటన అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు కూడా ఇబ్బందికరంగా మారింది. ఒకవైపు అభివృద్ధి, రోడ్ల విస్తరణ పేరుతో పాత దుకాణాలను తొలగిస్తూ.. మరోవైపు ప్రత్యామ్నాయ దుకాణాల విషయంలో స్పష్టత లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పుడు అధికారులు కూల్చివేసిన ఆరు షాపుల కంటే.. నిర్మాణాలకు అసలు అనుమతి ఎవరిచ్చారు? నాలుగు స్థానంలో పన్నెండు ఎలా వచ్చాయి? అన్న ప్రశ్నలకే సమాధానం చెప్పాల్సిన పరిస్థితి నెలకొంది.

నకిలీ ఇంటి పన్ను రసీదు కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలం సర్వపూర్ గ్రామంలో నకిలీ గ్రామపంచాయతీ ఇంటి పన్ను రసీదు సృష్టించిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఇందులో శుక్రవారం ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి జగిత్యాల కోర్టుకు రిమాండ్ కు పంపినట్లు, మరొక నిందితుడు పరారీలో ఉన్నట్లు మల్యాల ఎస్ఐ సందీప్ తెలిపారు, గ్రామానికి చెందిన ఆకుల నగేష్, బాసోజి అనిల్ లు నకిలీ గ్రామపంచాయతీ ఇంటి పన్ను రసీదు తయారుచేసి, ప్రభుత్వ



అధికారుల సంతకాలు అధికారిక రబ్బర్ స్టాంపులు అక్రమంగా కలిగి ఉన్నారని మండల పంచాయతీ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపిన అనంతరం నిందితులను అరెస్టు చేయడం జరిగిందని ఎస్ఐ సందీప్ వివరించారు.

నేరాలు-దారుణాలు

అనారోగ్యంతో ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



అనారోగ్యం, వ్యసనాలకు గురై ఓ ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన గోదావరిఖనిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోదావరిఖని శారదా నగర్‌కు చెందిన అజ్మీర జైతులాల్ ఆర్టీసీ డ్రైవర్‌గా విధులు నిర్వర్తించేవాడు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న అతనికి 2025వ సంవత్సరంలో ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగింది. ఆ తర్వాత అతడు మద్యానికి, ధూమపానానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో మనస్తాపానికి గురై గురువారం రాత్రి తన ఇంట్లోని బెడ్‌రూమ్‌లో భార్య చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని కూతురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ కె. అనుష తెలిపారు.

డీసీఎం వ్యాన్‌ను ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

-రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి
-మరొకరికి గాయాలు

ముత్తారం, ప్రభాతవార్త:



రోడ్డుపై నిలిపి ఉంచిన డీసీఎం వ్యాన్‌ను ద్విచక్ర వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడిన ఘటన ముత్తారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మేసన్ కూలీగా పనిచేస్తున్న జాడి రాజేందర్ (56) శుక్రవారం తన పని ముగించుకుని కుమారుడు శంకర్‌తో కలిసి ద్విచక్ర వాహనం (ఏపి 15 ఎడబ్ల్యూ 7923) పై ఇంటికి బయలుదేరారు. మార్గమధ్యలో కేశనపల్లి గ్రామ సమీపంలోకి రాగానే, రోడ్డు పక్కన ఆగి ఉన్న డీసీఎం వ్యాన్ (టిఎస్ డియు 0150) ను వీరి ద్విచక్ర వాహనం అదుపు తప్పి వెనుక నుంచి వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో జాడి రాజేందర్‌కు తీవ్ర గాయాలు కావడంతో ఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచారు. ఆయన కుమారుడు శంకర్ గాయాలతో బయటపడ్డాడు. సమాచారం అందుకున్న ముత్తారం ఏఎస్సై సుధాకర్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటనపై మృతుని కుమారుడు శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్సై సుధాకర్ వెల్లడించారు.

జాతీయ చేనేత దినోత్సవం.. కార్మికులకు ఘన సన్మానం

ఓదెల, ప్రభాతవార్త:

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓదెల మండల కేంద్రంలో ఓదెల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని చేనేత కార్మికులైన క్యాతం సత్యనారాయణ, ఊరకొండ రామస్వామి, వంగరి రమేష్, క్యాతం శంకరయ్య తదితరులను శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, చేనేత కళను పరిరక్షించడంలో చేనేత కార్మికుల సేవలు అమూల్యమైనవని, వారి సంక్షేమానికి ప్రభుత్వం మరిన్ని ప్రోత్సాహక చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఓదెల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం, గౌరవ అధ్యక్షులు మెరుగు భీష్మచారి, మాజీ అధ్యక్షులు క్యాతం వెంకటేశ్వర్లు, క్యాతం శ్రీనివాస్, రాజేందర్ ప్రసాద్, సదానందం, రవీందర్, తుమ్మ మధు, తాటికొండ సత్యం, మాటేటి సతీష్, దిడ్డి సిద్దు, అరుకాల నారాయణ, క్యాతం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



చిన్నారుల సంక్షేమమే సమాజ అభివృద్ధికి పునాది

-కరువు పరిస్థితులను స్వార్థ రాజకీయాలకు వాడుకోవద్దు

– ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

మేడిపల్లి, ప్రభాతవార్త:





చిన్నారుల సంక్షేమమే సమాజ అభివృద్ధికి పునాది అని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.మేడిపల్లి, భీమారం మండలాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. వల్లంపల్లి గ్రామంలో నూతన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించడంతో పాటు రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మేడిపల్లి మండల పరిధిలోని లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి,ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. 22 మంది లబ్ధిదారులకు రూ.22,02,552 విలువైన కళ్యాణలక్ష్మి చెక్కులు, 25 మంది లబ్ధిదారులకు రూ.19 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. అనంతరం రంగాపూర్ వరద కాల్వ వద్ద గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు.కరువును రాజకీయాల కు వాడుకోవద్దుఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని అధికారులు సూచించిన నేపథ్యంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ కొండగట్టులో గిరి ప్రదక్షిణ, వేములవాడ రాజన్న సన్నిధిలో వరుణ యాగం నిర్వహించినట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం మూడు రోజులుగా సమృద్ధిగా వర్షాలు కురుస్తుండటంతో వాగులు, వంకలు, ఓరెలు, చెరువుల్లో జలకళ సంతరించుకుందని అన్నారు. వర్షాలతో రైతులు, ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు.కరువు పరిస్థితులను కొందరు స్వార్థ రాజకీయాల కోసం ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. జీవన్‌రెడ్డి, కేటీఆర్ ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలను మానుకోవాలని సూచించారు. ప్రజలు, రైతులకు కష్టకాలంలో అండగా నిలవాల్సిన సమయంలో కరువు పరిస్థితులపై రాజకీయాలు చేయడం సరికాదన్నారు.రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల అమలుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోం దని, ప్రజలకు మేలు చేసే విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తామ న్నారు.ఈ కార్యక్రమాల్లో మేడిపల్లి, భీమారం మండలాలకు చెందిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమాజాన్ని కించపరిచే విధంగా పోస్టులు చేస్తే కఠిన చర్యలు

కథలాపూర్ ఎస్సై రవికిరణ్

కథలాపూర్,(ప్రభాతవార్త):



సామాజిక మాధ్యమాలలో సమాజాన్ని కించపరిచే విధంగా షేర్ చేయడం ఫార్వర్డ్ చేయడం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కథలాపూర్ ఎస్సై రవి కిరణ్ అన్నారు, శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఎస్సై రవికిరణ్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, షేర్‌చాట్ తదితర సామాజిక మాధ్యమాలు ఇతర యాప్‌లలో ఎటువంటి వ్యక్తి, వర్గం లేదా సమాజాన్ని కించపరిచే విధంగా, అవమానించేలా, రెచ్చగొట్టే విధంగా,లేదా ఇతరులకు ఇబ్బంది కలిగించేలా పోస్టులు, ఫోటోలు, వీడియోలు, మెసేజ్‌లు లేదా కామెంట్లు చేయడం, షేర్ చేయడం, ఫార్వర్డ్ చేయడం చేయరాదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. అభ్యంతరకరమైన, రెచ్చగొట్టే లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పోస్టులను సృష్టించిన వారిపైనే కాకుండా, వాటిని ఉద్దేశపూర్వకంగా షేర్, ఫార్వర్డ్ చేసే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు.ప్రజలందరూ సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే లేదా సమాజంలో అశాంతికి దారితీసే ఎటువంటి సమాచారాన్ని పోస్ట్ చేయడం, షేర్ చేయడం లేదా ఫార్వర్డ్ చేయడం చేయవద్దని ఆయన సూచించారు.

ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన పథకం కింద లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణ మున్సిపల్ కార్యాలయం వద్ద మోప్మా భవనంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం కింద ఒక్కొక్కరికి 50వేల రూపాయల చొప్పున 17 మంది లబ్ధిదారుల మంజూరైన 8 లక్షల 50 వేల రూపాయల విలువైన చెక్కులను కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ స్థానిక వార్డు కౌన్సిలర్లతో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి అవకాశాలను ప్రతి లబ్ధిదారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నిధులతో కిరాణా దుకాణాలు జిరాక్స్ సెంటర్లు వంటి స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కోసం ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని వృథా చేయకుండా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల లక్ష్యం లబ్ధిదారుల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనేదే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ కమిషనర్ రాఘవేంద్ర, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన పథకం లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

సాయి జీనియస్ హైస్కూల్లో బోనాలు ఉత్సవాలు

కోరుట్ల,ప్రభాతవార్త:





కోరుట్ల పట్టణం లోని భీముని దుబ్బ లోని సాయి జీనియస్ ఉన్నత పాఠశాలలో శుక్ర వారం ఆషాడ మాసంలో జరుపుకొ నే బోనాలను పండుగ ను పాఠశాల యాజ మాన్యం, విద్యార్థు లు, ఉపాధ్యాయులతో కలిసి అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో అమ్మవారికి బోనాలు నైవేద్యం వండి బోనాలను అలంకరించి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనము సమర్పించి బాగా వర్షాలు కురవాలని, అందర్నీ చల్లగా చూడాలని, అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చొకీ రమేష్ మాట్లాడుతూ తెలంగాణలో అనాదిగా వస్తున్న ఆచార వ్యవహారాల బోనాల ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ చొకి సుధా మాట్లాడుతూ అంతరించిపోతున్న మన సంస్కృతీ, సంప్రదాయాలను మరవకూడదని వాటిని కాపాడవలసిన బాధ్యత మనపై ఉన్నదని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోతరాజులుగా అమ్మవారిగా పిల్లల వేషధారణ ఆకట్టుకున్నాయి. ఈ బోనాలు ఉత్సవాల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కథలాపూర్,ప్రభాతవార్త:



ఇటీవల కురిసిన వర్షాలకు ఎల్లంపల్లి లో నీరు చేరడంతో వరదల కాలువలోకి మీరు వదిలిన సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దుంపేటలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రైతులు ప్రజలు అంత క్షేమంగా ఉండేలా దీవించాలని గంగమ్మ తల్లిని కోరుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజక వర్గంలోని రైతులకు సాగునీరు పుష్కలంగా అందాలని సమృద్ధిగా పంటలు పండాలని ఆయన కోరారు, వరుణుడు కరుణించడంతో గ్రామాల్లోని చెరువులకు కుంటల్లోకి మీరు వచ్చిందన్నారు. ఎల్లీని నో వచ్చిందని శాస్త్ర వేత్తలు చెప్పడంతో రేవంత్ వచ్చిండు కరువు తెచ్చిండు అని రాజకీయం చేశారని, సమస్యల్లో ఉన్న రైతులను ఏ విధంగా రక్షించుకోవాలనే విషయంపై ఆలోచించాలి గానీ దీనిపై రాజకీయం చేయడం తగదు అన్నారు. అనంతరం ఒంటరి మహిళలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చెక్కులు పంపిణీ చేశారు కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఏఎంసీ చైర్మన్ నారాయ ణరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయతి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు కథలాపూర్ సర్పంచ్ న్యావనంది శేఖర్, నాయకులు వెలిచాల సత్యనారాయణ. తొట్ల అంజయ్య, చెదలు సత్యనారాయణ, ధనుంజయరెడ్డి, వెగ్యారపు శ్రీహరి, చట్పల్లి ప్రసాద్, ఆఫీస్, ముబీన్, పులి హరిప్రసాద్, కల్లెడ గంగాధర్, జంగా రంజిత్, కల్లెడ శ్రీనివాస్, దేవరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడాలి

మేడిపల్లి, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు, దేశభక్తిని ప్రతి ఇంటికి చాటిచెప్పే "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని గత సంవత్సరం కంటే మరింత ఘనంగా నిర్వహించాలని బిజెపి నాయకులు చిట్యాల సురేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కేవలం ఒక కార్యక్రమం కాదు, దేశభక్తిని ప్రతి గుండెలో నింపే జాతీయ ఉద్యమమని,ప్రతి భారతీయుడు గర్వంగా తన ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో కిషన్ మోర్చా అధ్యక్షులు తౌటి తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద రమేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు రాచర్ల హనుమాన్లు, ప్రధాన కార్యదర్శి రఘు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మాదరి శ్యామ్, ప్రధాన కార్యదర్శి దొడ్డి రాకేష్, యువ మోర్చా అధ్యక్షులు దాసరి రఘు, ప్రధాన కార్యదర్శి నల్ల నరేందర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సల్ల రజిత రెడ్డి, ప్రధాన కార్యదర్శి తోగారి రాజమణి, కాయతీ రాజు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శగోస్కి మధు, మండల పదాధికారులు, సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

కోరుట్ల ఎస్సైగా శ్యామ్ రాజ్ బాధ్యతల స్వీకరణ

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల ఎస్సైగా శ్యామరాజ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రత పరిరక్షణకు పట్టణ, మండల ప్రజలంతా సహకరించాలన్నారు. చట్ట వ్యతిరేక పనులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.అనంతరం పలువురు పోలీస్ సిబ్బంది ఎస్సై శ్యామ్‌రాజ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

కరెన్సీ నోట్లపై అంబేడ్కర్ ఫోటో ముద్రించాలి

ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో డిమాండ్
జంతర్ మంతర్ వద్ద ఇప్పటికే 27 సార్లు కార్యక్రమాలు నిర్వహించాం
ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని
సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి హామీ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

భారత కరెన్సీ నోట్లపై డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ చిత్రం ముద్రించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కరెన్సీ పై అంబేడ్కర్ ఫోటో సాధన కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ డిమాండ్‌పై ఇప్పటికే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 27 సార్లు వివిధ రకాల నిరసన కార్యక్రమాలు నిర్వహించినట్లు వక్తలు తెలిపారు. ఆర్‌బీఐ (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) సైతం అంబేడ్కర్ ఆలోచనా విధానాల ప్రాతిపదికన ఏర్పడిందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ, తాను మంత్రి స్థాయికి చేరడానికి అంబేడ్కర్ ఆశయాలే కారణమని పేర్కొన్నారు. కరెన్సీ నోట్లపై అంబేడ్కర్ ఫోటో ముద్రించే విషయాన్ని మంత్రివర్గంలో చర్చించి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ.. ఈ అంశంపై లక్ష్మ ణ్ కుమార్ మాల మరియు తాను కలిసి



రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖార్గే దృష్టికి తీసుకెళ్తామని, అలాగే పార్లమెంట్‌లో జీరో అవర్‌లో నిబంధన 377 కింద మాట్లాడతానని తెలిపారు. రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, అంబేడ్కర్ శాసనాల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలకు ఎన్నో అవకాశాలు లభించాయని, ఈ అంశంపై రాజ్యసభలో చర్చిస్తానని చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ సీహెచ్. కాశీం మాట్లాడుతూ.. ఆర్టికల్ 370 రద్దు, రామమందిర నిర్మాణం చేసిన ప్రధాని మోదీ తలుచుకుంటే ఒక్క రోజులోనే ఈ నిర్ణయం తీసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సాధన కమిటీ జాతీయ అధ్యక్షులు బొల్లి స్వామి, ఉపాధ్యక్షులు తాడం అనిల్, బండి నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డకు అండగా కళ్యాణ లక్ష్మి

జూలపల్లి మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి
విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా పటిష్టమైన చర్యలు
విద్యుత్ షాక్‌తో మరణించిన వ్యక్తి కుటుంబానికి
రూ.5 లక్షలు సాయం
ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు

జూలపల్లి,ప్రభాతవార్త:జూలపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం రోజున నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు పాల్గొన్నారు.అనంతరం జూలపల్లి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని పలు గ్రామాలకు సంబందించిన 27 మంది లబ్ధిదారులకు 27,03,132/ లక్షల రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను స్థానిక అధికారులు,నాయకులతో కలిసి ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట రమణా రావు పంపిణీ చేశారు.తదుపరి జూలపల్లి మండలం, పెద్దాపూర్ గ్రామానికి చెందిన సావనపల్లి రాజ్ కుమార్ విద్యుత్ ప్రమాదవశాత్తు మరణించడంతో రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో విద్యుత్ శాఖ ద్వారా 5,00,000/ లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్



విజయరమణా రావు మాట్లాడుతూ..జూలపల్లి మండల అభివృద్ధికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని జూలపల్లి అంటే మాకు ప్రముఖ ప్రాధాన్యం అని అన్నారు.మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు,ప్రజా ప్రతినిధులు పూర్తి స్థాయి బాధ్యత వహించి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు.పెద్దపల్లి నియోజకవర్గంలో జూలపల్లి మండలం మాకు రాజకీయంగా ప్రాముఖ్యతను సాధించిందని మండలంలో సాగునీటి విషయంలో ఎలాంటి రాజీ లేకుండా రైతన్నలకు ప్రయోజనం కలిగే విధానంగా చర్యలు తీసుకుంటామని మండలంలో ఉన్న కాలువల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ,తహసీల్దార్ దత్తు ప్రసాద్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొమ్మ పోశాలు,సింగిల్ విండో చైర్మన్ లు లోక జలపతి రెడ్డి, పుల్లూరి వేణుగోపాల్ రావు,పలు గ్రామాల సర్పంచ్లు,పలు శాఖల అధికారులు,మహిళలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి జైలు శిక్ష

కరీంనగర్ లీగల్, ప్రభాతవార్త:

ఇల్లు కాలీ చేయమని ఇంటి ఓనర్ చేస్తున్న ఒత్తిడికి పక్కింటి వారే కారణమని వారితో గొడవ పడగా మధ్యలో ఆపేందుకు వచ్చినా వ్యక్తిని తీవ్రంగా గాయపరచటంతో అతను చనిపోయిన నేరంలో నిందితులు షేక్ మజీద్ (22),షేక్ ఇర్ఫాన్ ఖాన్ (25) లకు 10 సంవత్సరాల జైలు శిక్ష వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శివకుమార్ శుక్రవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం... కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో గులాం షబ్బీర్ హుస్సేన్ తన కుటుంబంతో ఇల్లు కిరాయికి తీసుకొని నివాసం ఉంటున్నాడు. వీరి పక్కనే రియాజ్ బేగం కుటుంబం కూడా కిరాయికి ఉంటుంది . కానీ వారి పరిసరాలు అపరిశుభ్రంగా ఉంచుకుంటుండటంతో షబ్బీర్ వారి ఇంటి ఓనర్ కు ఫిర్యాదు చేశాడు. దాంతో వారి ఇంటి ఓనర్ రియాజ్ బేగం వాళ్లను ఇల్లు కాలీ చేయమని ఒత్తిడి చేయసాగాడు. ఓనరుకు ఫిర్యాదు చేసిన షబ్బీర్ కుటుంబంపై కక్షపెంచుకొని 2023 నవంబర్ 30న రియాజ్ బేగం కుటుంబ సభ్యులు ఉదయం షబ్బీర్ కుటుంబ సభ్యులతో గొడవపడి దాడి చేస్తుండగా ఆ సమయంలో పాలు పట్టుకొని వచ్చిన షబ్బీర్ మామ మహమ్మద్ ఉస్మాన్ (64) గోడవకు అడ్డుపడగా అతన్ని కర్రతో తీవ్రంగా గాయపరిచారు. గాయాలతో ఉన్న అతన్ని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయాడు. ఈ సంఘటనపై కరీంనగర్ త్రీ టౌన్ పోలీసులు షేక్ మజీద్,రియాజ్ బేగం,షేక్ ఇర్ఫాన్ ఖాన్, మున్నీ బేగం,మహమ్మద్ ముబీన్ లపై కేసు నమోదు చేయగా సిఐ శ్రీనివాస్ దర్యాప్తు జరిపారు. ఈ కేసులో సాక్షులను సీడివో సుధాకర్ కోర్టులో ప్రవేశ పెట్టగా పిపి ప్రతాప్ వారిని విచారించారు. సాక్షాదారాలు పరిశీలించిన జడ్జి షేక్ ముజీద్, షేక్ ఇర్ఫాన్ ఖాన్ లపై నేరం నిరూపణ జరగడంతో వారికి జైలు శిక్ష జరిమానావిధిస్తూ, మిగతా వారిపై కేసు కొట్టి వేశారు.

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని పద్మశాలి సంగం ఆధ్వర్యంలో మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు శుక్రవారం నిర్వహించారు అనంతరం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి కోమటిపల్లి సదానందం చేతుల మీదుగా చేనేత కార్మికులు గోలి రమణయ్య గోలి కేశవులుజక్కుల ఒగన్నాధంచేరాలపెద్దరయ్య కర్నె శంకర్సాధుల గట్టయ్య సాదులమలయ్య లను సన్మానించారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘంగ్రామశాఖఅధ్యక్షులు గోలి సుధాకర్. మండల అధ్యక్షులు సబ్బని రాయమల్లు జిల్లా ప్రచార కార్యదర్శి ఓడ్నాల శ్రీనివాస్ మాజీ సర్పంచ్

284 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

మానకొండూర్, ప్రభాతవార్త : అక్రమంగా తరలిస్తున్న 284 క్వింటాల రేషన్ బియ్యాన్ని పట్టుకొని, వాహనాన్ని సీజ్ చేసినట్లు మానకొండూరు సిఐ శ్రీలత శుక్రవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా నుండి మహారాష్ట్ర నాగపూర్ వైపు వెళ్తున్న వాహనాన్ని మండల కేంద్రంలో సమాచారం మేరకు సివిల్ సప్లై టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుపడ్డ వాహనంలో రేషన్ బియ్యం 284.35 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకుని సుమీర్ సింగ్, రామ్ గుజ్జర్ లారీ డ్రైవర్, క్లీనర్ పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే శిశువులకు అమృతం

ఆకెనపల్లిలో తల్లిపాల వారోత్సవాలు
గర్భిణులకు పట్టు వస్త్రాలతో సత్కారం
పోషకాహారం తీసుకోవాలని సూచన
అంగన్వాడీల అభివృద్ధికి ప్రాధాన్యం

అంతర్గాం,ప్రభాతవార్త:శిశువుల ఆరోగ్యకర ఎదుగుదలకు తల్లిపాలే అత్యుత్తమ పోషకాహారమని ఆకెనపల్లి సర్పంచ్ గాదె ప్రవంతిసుధాకర్ అన్నారు. అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామం లోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. కార్యక్రమానికి సర్పంచ్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. గర్భిణులు, బాలింతలను అభినందించి వారి ఆరోగ్యం, శిశు సంరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శ్రీమంతం నిర్వహిస్తున్న గర్భిణులు శ్రీరాముల నవీన్‌నవిత, పిట్టల ప్రియని



ఖిల్, మామిడాల జ్యోతిరమేష్, ఉప్పులేటి అమూల్యారాకేష్‌లకు సర్పంచ్ దంపతులు పట్టు వస్త్రాలు అందజేసి సత్కరించారు.తల్లిపాలు శిశువులకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని సర్పంచ్ తెలిపారు. శిశువుల మెదడు, శారీరక ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, గుడ్లు తదితరాలను క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు.మహిళలు, చిన్నారుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని సర్పంచ్ పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి అందిస్తున్న సహకారానికి అంగన్వాడీ సిబ్బంది తరఫున కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సున్నం విజయ, గుర్రాల చంద్రకళ, శ్రీరాముల విజయ, భాగ్యలక్ష్మి, ఇంద్ర, ఆయా శంకరమ్మ, ఏఎన్ఎం సరిత, ఆశ కార్యకర్త ఉప్పులేటి రాజేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయుడు సుంకే నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

10న చలో ఇందిరా పార్క్‌ను విజయవంతం చేయండి

-దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కోసం మహా నిరసన



మంథనిరూరల్ ప్రభాత వార్త:దళిత క్రైస్తవులకు జరుగుతున్న చారిత్రాత్మక అన్యాయానికి వ్యతిరేకంగా ఈనెల 10న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరగనున్న "చలో ఇందిరా పార్క్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు, కరీంనగర్ డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు పాస్టర్ తాళ్లపల్లి జాషువా పిలుపునిచ్చారు. శుక్రవారం మంథని పట్టణంలోని పాత పెట్రోల్ బంకు సమీపంలో "చలో ఇందిరా పార్క్" పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాస్టర్ తాళ్లపల్లి జాషువా మాట్లాడుతూ దళిత క్రైస్తవుల రాజ్యాంగ హక్కులను హరించిన రాష్ట్రపతి ఉత్తర్వులు అమలులోకి వచ్చిన ఆగస్టు 10వ తేదీన ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దళిత క్రైస్తవ మహా నిరసన కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ముఖ్య అతిథులుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గద్దపాటి విజయరాజు పాల్గొంటారని పేర్కొన్నారు. దళిత క్రైస్తవులకు దశాబ్దాలుగా జరుగుతున్న వివక్షను తొలగించి, ఎస్సీ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ హోదా సాధనే లక్ష్యంగా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల నుండి దళిత క్రైస్తవులు పెద్ద ఎత్తున తరలివచ్చి, తమ ఐక్యతను, ఉద్యమ స్ఫూర్తిని చాటాలని కోరారు. ఈ మహా నిరసన సభను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు అంకరి కుమార్, పాస్టర్ గంగరాజు, పాస్టర్ ఎం రాజకుమార్, పాస్టర్ మచ్చ దేవిడ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మిక దినోత్సవం రోజున ఖాదీ కార్మికులకు ఘన సన్మానం

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :

జాతీయ చేనేత కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మెట్‌పల్లి పట్టణంలోని ఖాదీ ప్రతిష్ఠాన్‌లో సేవలందిస్తున్న చేనేత కార్మికులు మచ్చ అశోక్, రాజేందర్‌లను ఘనంగా సన్మానించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మెల శంకర్ శాలువాలు కప్పి వారిని సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మెల శంకర్ మాట్లాడుతూ, భారతీయ చేనేత రంగం దేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. చేనేత కార్మికులు తమ నైపుణ్యంతో సంప్రదాయ వస్త్ర కళను సజీవంగా ఉంచుతూ సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్నారని



కొనియాడారు. చేనేత పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందించి, కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మెల శివ, చిన్నయ్య, రమేష్, ఖాదీ ప్రతిష్ఠాన్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాలక్ష్మి అమ్మవారికి ఆషాఢ మాసం బోనాలు

- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన జువ్వాడి నర్సింగరావు, మైలారపు లింబాద్రి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాసం బోనాల పండుగను పురస్కరించుకుని మెట్‌పల్లి పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి మ్మ అమ్మవారి దేవాలయంలో శుక్రవారం అత్యంత వైభవంగా ఉత్సవాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలతో ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించగా, ఆలయం అంతా భక్తి పారవశ్యంతో నిండిపోయింది. వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, కుంకుమార్చనలు నిర్వహించగా, ఆలయం ఆధ్యాత్మిక శోభతో అలరారింది. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి లు పాల్గొని శ్రీ మహాలక్ష్మి మ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు, పూలు, పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి వేదాశీర్వచనం అందించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అమ్మవారి ప్రసాదాన్ని పంపిణీ చేసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ, బోనాల పండుగ



తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే మహోన్నతమైన సాంస్కృతిక వేడుక అని పేర్కొన్నారు. అమ్మవారి కృపతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, పట్టణ ప్రజలందరూ ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని, మెట్‌పల్లి మరింత అభివృద్ధి చెందాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారి ఆశీస్సులు కోరుకున్నట్లు తెలిపారు. తెలంగాణ సంప్రదాయాలను భావితరాలకు చేరవేయడంలో బోనాల వంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. పెద్ద సంఖ్యలో మహిళలు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకోగా, భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని భక్తుల జయజయధ్వానాలతో ఆలయం మార్మోగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రైసుద్దీన్, కౌన్సిలర్లు బత్తుల నరేష్, నునుగొండ నరేష్, ఖాజా అజీమ్, పందిరి రమేష్, రెబ్బాస్ మహేష్ యాదవ్, పార్టీ నాయకులు జెట్టి లక్ష్మణ్ ,పిప్పెర రాజేష్, గజం రవి, కార్యకర్తలు, అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి అమ్మవారికి రజక శివసేన ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

మెట్‌పల్లి కల్చరల్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలో రజక శివసేన ఆధ్వర్యంలో శుక్రవారం మహాలక్ష్మి మ్మ అమ్మవారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ప్రతి ఏడాది సంప్రదాయంగా అమ్మవారిని దర్శించుకుని వర్షాలు సమృద్ధిగా కురిసి పట్టణ ప్రజలు సుఖ సంతోషాలు, సిరిసంపదలు కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రజక యువసేన, యూత్ సభ్యులు, దుబ్బవాడకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షి ంచాలని తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "వన మహోత్సవం" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మెట్‌పల్లి పట్టణంలోని శ్రీ మహాలక్ష్మమ్మ దేవాలయ ప్రాంగణంలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, డీఎస్పీ ఎ. రాములు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. వారు ఆలయ ప్రాంగణంలో వివిధ రకాల నీడ, ఫల, పుష్ప మొక్కలను నాటి వాటికి నీరు పోసి పర్యావరణ పరిరక్షణ పట్ల తమ నిబద్ధతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ, చెట్లు మానవ జీవనానికి ప్రాణాధారమని, స్వచ్ఛమైన గాలి, సమృద్ధిగా వర్షాలు, పర్యావరణ సమతుల్యత చెట్లపైనే ఆధారపడి ఉంటాయని అన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్ వంటి సమస్యలను అధిగమించేందుకు మొక్కల పెంపకం ఒక్కటే శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి, అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు బాధ్యతగా సంరక్షి ంచాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని కాపాడటమే నిజమైన వన మహోత్సవ స్ఫూర్తి అని అన్నారు. మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, మెట్‌పల్లి పట్టణాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు మున్సిపాలిటీ ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. రోడ్ల వెంట, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆలయాలు, పార్కులు, ఖాళీ స్థలాల్లో విస్తృతంగా మొక్కలు నాటుతున్నామని తెలిపారు. ప్రజలు, విద్యార్థులు, యువత పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. డీఎస్పీ ఎ. రాములు మాట్లాడుతూ, నేడు నాటిన ప్రతి మొక్క భావితరాలకు విలువైన ఆస్తి అని అన్నారు. ప్రతి ఒక్కరూ చెట్ల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా తీసుకుని, వాటి సంరక్షణకు కృషి చేయాలని సూచించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి నాటిన మొక్కలకు నీరు పోసి వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. సంబంధిత అధికారులు మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ సురేష్ బాబు, ఎస్ఐ పి. కిరణ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రైసుద్దీన్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త

బోర్ బావి కి భూమి పూజ

మల్లాపూర్ ప్రభాతవార్త: మల్లాపూర్ మండల కేంద్రం లో ఒడ్డెర కాలనీ



లో పాఠశాల లో మంచినీటి సమస్యతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని భావించి జువ్వాడి కృష్ణారావు సహకారం తో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో బోరుబావి కి భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమం లో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాట్ల సోమయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పూండ్ర శ్రీనివాస్ రెడ్డి,మాజీ వన సంరక్షణ సమితి చైర్మన్ సిరిపురం రవీందర్, కాంగ్రెస్ నాయకులు కోటగిరి ఆనంద్ గౌడ్,మరిపెల్లి మల్లయ్య, పెరుమాండ్ల రాజేందర్ గౌడ్,వార్డు సభ్యులు ఏనుగు లక్షి మ్మ,అరికుప్పల చిన్న రాజం,ముష్కరి రమేష్, భుక్యా శేఖర్, ముత్యాల గంగా రాజం,శనిగారపు నరేష్,అల్లె చంద్రయ్య, కదుర్క రాజేందర్,సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ్ రావు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ మహిళలు, యువత ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు అమలు చేస్తున్న ఇందిరమ్మ మైనారిటీ మహిళా-యువజన పథకం కింద కోరుట్ల, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాలకు చెందిన ఎంపికైన 8 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.50 వేల విలువైన చెక్కులను తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు శుక్రవారం మెట్‌పల్లిలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను అభినందించిన జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, స్వయం ఉపాధి పథకాల ప్రధాన ఉద్దేశ్యం పేద, బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించి వారిని స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించడమేనని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని కిరాణా దుకాణాలు, జిరాక్స్ సెంటర్లు, టైలరింగ్ యూనిట్లు, చిన్న వ్యాపారాలు వంటి స్వయం ఉపాధి రంగాల్లో స్థిరపడాలని సూచించారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని ఖర్చు చేయకుండా ఆదాయాన్ని పెంచే వ్యాపారాలపై పెట్టుబడిగా వినియోగిస్తే కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని తెలిపారు. స్వయం ఉపాధి ద్వారా ఉపాధి పొందడమే కాకుండా మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపికైన లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.50 వేల విలువైన చెక్కులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అందిన ఆర్థిక సహాయంతో స్వయం ఉపాధి ప్రారంభించి ఆర్థికంగా ఎదుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల ఎంపీడీవోలు, కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్, ఇబ్రహీంపట్నం మండల మార్కెట్ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



చేతినిండా పని.. నేతన్నకు చేయూత

- సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం.
- జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

సిరిసిల్ల బ్యూరో,ఆగస్టు7,ప్రభాతవార్త:



నేతన్నలకు చేతినిండా పని కల్పించి, వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల కోర్టు కాంప్లెక్స్ నుండి పాత బస్ స్టాండ్ వద్ద ఉన్న నేతన్న విగ్రహం వరకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కలసి జెండా ఊపి భారీ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం నేతన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో,చేనేతశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షణలో సిరిసిల్ల చేనేత, వస్త్రపరిశ్రమకు ప్రభుత్వం నిరంతరం అండగా నిలుస్తుందని తెలిపారు.ఏటా 8 నెలల పాటు ఉపాధిసిరిసిల్లలోని నేతన్నలు, కార్మికులు,



ఆసాములు,యజమానులకు సంవత్సరం లో సుమారు 8 నెలల పాటు పని కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గత ఏడాది 6.70 కోట్ల మీటర్ల ఇందిరా మహిళాశక్తి చీరల ఉత్పత్తికి ఆర్డర్లు ఇవ్వగా, ఈ ఏడాది ఇప్పటి వరకు 4.50 కోట్ల మీటర్ల ఆర్డర్లు ఇచ్చామని వివరించారు. త్వరలోనే మరో 1.50 కోట్లకు పైగా మీటర్ల ఆర్డర్లు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాంలు, ఇతర ప్రభుత్వ అవసరాల వస్త్రాల తయారీ బాధ్యతను కూడా స్థానిక నేతన్నలకే అప్పగిస్తున్నామన్నారు.

బకాయిల విముక్తి రుణమాఫీ

గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన రూ.400 కోట్లకు పైగా బకాయిలలో ఇప్పటికే రూ.350 కోట్లకు పైగా చెల్లించి పరిశ్రమను నిలబెట్టామని తెలిపారు. 2025-26కి సంబంధించి 80 శాతం బిల్లులు చెల్లించామని,మిగిలిన 20శాతం త్వరలో నే విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. భూదాన్ పోచంపల్లి వస్త్రాలబకాయిల చెల్లింపుపై కూడా దృష్టి సారించామన్నారు. త్రిఫ్ట్ పథకం ద్వారా పొదుపునకు ప్రభుత్వం సమాన వాటా ఇస్తోందని, నేతన్న బీమా ద్వారా సిరిసిల్లలో 129 మంది బాధితులకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష రూపాయిల లోపు ఉన్న చేనేత రుణాలను మాఫీ చేస్తూ రూ.25 కోట్లు కేటాయించామన్నారు.

విద్యుత్ సబ్సిడీతో పెరిగిన ఉపాధి

పవర్‌లూమ్ పరిశ్రమకు 25 హెచ్‌పీ వరకు యూనిట్‌కు రూ.2 విద్యుత్ సబ్సిడీ అమల్లోకి తేవడం వల్ల మూతపడిన అనేక పవర్‌లూమ్‌లు తిరిగి ప్రారంభమయ్యాయని, దీనివల్ల వేలాది మంది కార్మికులకు ఉపాధి పెరిగిందని హర్షం వ్యక్తం చేశారు. సిరిసిల్ల నేతన్నలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు, వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,ఆర్డీఓ శ్రీధర్ బాబు, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ సంతోష్, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, చేనేత, వస్త్ర పరిశ్రమ కార్మికులు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మండల స్థాయిలో ప్రజావాణి పై విస్తృత అవగాహన కల్పించాలి

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయిలో ప్రభుత్వ పని దినాల్లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలందరికీ తెలిసేలా క్షేత్ర స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ,తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలతో శుక్రవారం సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం ద్వారా క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమానికి ఎంపీడీఓలు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని, మండల స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను స్వీకరించి, వాటిని జాప్యం చేయకుండా పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఉన్న జలాశయాల, అన్ని చెరువులు, కుంటలు, వాగుల పరిస్థితులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలని నీటి పారుదల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షాల ద్వారా వరదలు వచ్చే అవకాశం ఉంటే ముందే ప్రజలను అప్రమత్తం చేయాలని, ఎలాంటి ప్రమాదాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సంబంధిత విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.లో లెవెల్ కల్వర్టుల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రిజర్వాయర్లు పూర్తి స్థాయిలో మత్తడి



పారడం, నీటి విడుదల పరిస్థితులు ఉంటే సమీప గ్రామాల ప్రజలు, రైతులు, గొర్రెలు, మేకల, పశువులు కాపర్లు ఆటువైపు వెళ్లకుండా చూడాలని, రాకపోకలను నియంత్రించాలని రెవెన్యూ, పోలీస్, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో సేవలు అందించాలని సూచించారు.పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయడంలో వేగం పెంచాలని, నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ఇండ్లు పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని ఎంపీడీఓ లను కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులు నిర్మాణాల పురోగతిలో వేగం పెంచేలా అవగాహన కల్పించాలని అన్నారు.చేయూత పెన్షన్ల మంజూరుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో అర్హులకు ఆదాయ, నివాస, కుల, ఇతర ధృవీకరణ పత్రాల మంజూరు ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత మండలాల తహసీల్దార్లు అందరూ ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలని, అర్హులైన వారికి మాత్రమే ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని, పత్రాల మంజూరులో జాప్యం చేయవద్దని ఆదేశించారు. అలాగే యూడీఐడీ కార్డుల జారీ ప్రక్రియకు సంబంధించి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన వారికి పారదర్శకంగా కార్డులు జారీ చేయాలని సూచించారు.ఈ సమీక్షలో డీఆర్ఓ జయశ్రీ, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ లు శ్రీధర్ బాబు, కేఎస్ బీ కుమారి, సంబంధిత ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా బోనాల వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని వల్లంపట్ల,దాచారం,పెద్దలింగాపూర్ తదితర గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం బోనాల పండుగను విద్యార్థులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సంప్రదాయ దుస్తులు ధరించిన విద్యార్థినులు రంగురంగుల బోనాలను తలపై ఎత్తుకుని ఊరేగింపుగా పాఠశాల ప్రాంగణంలో ప్రదర్శించారు. పోతురాజులు,శివసత్తుల వేశాలతో విద్యార్థులు చూపరులను ఆకట్టుకున్నారు. విద్యార్థులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిగీతాలు ఆలపించారు. ఉపాధ్యాయులు బోనాల పండుగ విశిష్టత,తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గురించి విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొనగా, తల్లిదండ్రులు, గ్రామస్థులు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. తెలంగాణ సంస్కృతిని భావితరాలకు పరిచయం చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్‌లు వసంత, రేణుక, ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, రాణి,సందీప్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

రోడ్డు పై వరినాట్లు వేస్తూ,నిరసన తెలుపుతున్న భాజపా నాయకులు

ముస్తాబాద్, ప్రభాతవార్త:



ముస్తాబాద్ నుండి దుబ్బాక వెళ్లే ప్రధాన రహదారి గుంతలుగా మారడంతో రహదారి ఏర్పాటుకు మంజూరు అయినా డబుల్ రోడ్డును వెంటనే ఏర్పాటు చేయాలని భాజపా నాయకులు శుక్రవారం ముస్తాబాద్ మండల కేంద్రములో గుంతలుగా వున్న రోడ్డులో వరినాట్లు వేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా భాజపా మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితమే ఈ రహదారికి మంజూరు అయినా నిధులు నల్లగొండ జిల్లాకు మల్లించారని ఆరోపించారు.ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఈ రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా మారిందంటే ఇక్కడున్న కాంగ్రెస్ నాయకులు ఏమి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు ఆంజాగౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మీసా సంజీవ్,మండల ప్రధాన కార్యదర్శులు ఎదునూరి గోపి కృష్ణ,బుచ్చేల్లి మహేశ్వరి,మండల ఉపాధ్యక్షులు గుండవేని తిరుపతి, చికోటీ మహేష్,బెదుర ప్రశాంత్,మేన్గని మహేందర్,కార్తీక్ రెడ్డి,చిగురు వెంకన్న,దీటి సత్యం,పున్నం అనిల్,నర్ర ప్రశాంత్,మార్గల వేణు గోపాల్,పాశం హరీష్,దగ్గు నవీన్,వినయ్,ఆకాశ్,సాయి,నర్సింలు,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

ముస్తాబాద్ ప్రభాతవార్త:



ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ముస్తాబాద్ మండల కేంద్రములో నున్న తిరుమల నర్సింగ్‌హోం హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అనురాధ చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా తల్లిపాల వారోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా సిద్దిపేటకు చెందిన శిశురక్ష ఆస్పత్రి పిల్లల వైద్య బృందం డాక్టర్లు హర్ష, మనీష్ రెడ్డి,శ్రీకాంత్, ప్రవంతి పాల్గొని పిల్లల తల్లులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. తల్లులు మంచి పౌష్టికాహారం తీసుకొని పాలు ఇస్తే బిడ్డకు మంచి ఆరోగ్యం చేకూరుతుందని,ఇలా ఇవ్వడం వల్ల ఎంతో ప్రయోజనకరమని అన్నారు.తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డలు బలంగా ఎదుగుతారని అన్నారు.కొంతమంది తల్లులు బిడ్డకు పాలు ఇవ్వడంవల్ల వారి అందం కోల్పోతుందని అపోహ చెందుతున్నారని దానిలో ఎలాంటి నిజం లేదన్నారు.డబ్బాపాలు ఇవ్వడం వల్ల బిడ్డకు సరైన ఎదుగుదల ఆరోగ్యం ఉండదన్నారు. సాధ్యమైనంత వరకు తల్లి మంచి పౌష్టికాహారం తీసుకుని బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల బలంగా పుష్టిగా ఉంటారని ఎలాంటి అనారోగ్యానికి గురికారని తెలిపారు.ఈ కార్యక్రమంలో చంటి పిల్లల తల్లులు వారి కుటుంబ సభ్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చందుర్తి ,ప్రభాతవార్త:

చందుర్తి మండలంలో మల్యాల, తిమ్మాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ ల పరిధి లో మైంటెనెన్సు పనులు చేస్తున్న నేపథ్యంలో శనివారం ఉదయం 10గంటలు నుండీ మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని చందుర్తి విద్యుత్‌శాఖ ఏఈ పృథ్వి తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో మల్యాల. కట్టలింగంపేట, చందుర్తి. తిమ్మాపూర్, నర్సింగ పూర్,రామన్నపేట గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుం దనిఈ విషయాన్ని రైతులు. వినియోగదారులు గమనించాలన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:





జిల్లాలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఆగస్టు 15న నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సమన్వయ సమావేశం లో ఏర్పాట్ల పై శాఖల వారీగా సమగ్రంగా సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత మాట్లాడుతూస్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహణ ఏర్పాట్ల పై ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను నిర్దేశిత గడువులో పూర్తి చేసి ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.వేడుకల ప్రాంగణంలో ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, విశిష్ట అతిథులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు సౌకర్యవంతంగా పాల్గొనేలా కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేదిక, జాతీయ పతాకావిష్కరణ, పరేడ్, ముఖ్య అతిథి సందేశం, సాంస్కృతిక కార్యక్రమాలు, తాగునీరు, పారిశుద్ధం, విద్యుత్, అత్యవసర వైద్య సేవలు, అగ్నిమాపక భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఆకర్షణీయమైన ప్రదర్శన శకటాలు (టేబ్లోలు), అవగాహన స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రతి శాఖ తమ విభాగం అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు,ప్రభుత్వ పథకాల ఫలితాలు ప్రతిబింబించేలా శకటాలు, ప్రదర్శనలు రూపొందించాలని తెలిపారు. అలాగే ఉత్తమ ప్రదర్శనలు, వినూత్న శకటాలు, ఆకర్షణీయమైన స్టాల్స్ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా తెలియజేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.వేడుకల నిర్వహణలో పాల్గొనే ప్రతి శాఖ అధికారి తమ బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వర్తించి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జిల్లాకు ఆదర్శంగా నిలిచేలా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రవీంద్ర ప్లే స్కూల్లో ఘనంగా ఆషాడ మాస బోనాల మహోత్సవాలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



పట్టణంలోని సిద్ధార్థ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రవీంద్ర ప్లే స్కూల్లో ఆషాడ మాస బోనాల మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ట్రస్మా జిల్లా అధ్యక్షులు బి. శ్రీధర్ రావు, పాఠశాల చైర్మన్ మంజుల రమాదేవి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాల ప్రాంగణం నుండి స్థానిక గాజుల పోచమ్మ ఆలయం వరకు పెద్ద సంఖ్యలో బోనాలతో శోభా యాత్ర నిర్వహించారు. ఆలయానికి చేరుకుని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్యాలు, పోతరాజుల వేషధారణలు, శివసత్తుల విన్యాసాలు ఆహుతులను, పట్టణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.పాఠశాల నిర్వాహకులు సుమన్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేలా, విద్యార్థుల్లో భక్తిభావాన్ని పెంపొందించేందుకు ప్రతి ఏటా ఇలాంటి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మంజుల రమాదేవి, డైరెక్టర్లు బి. శ్రీధర్ రావు, బి. హరిచరణ్ రావు, బి. రజిత, బి. అజిత, జె. మోనిక, జె. రాజు, రవళి, గాజుల పోచమ్మ ఆలయ చైర్మన్ గాజుల రాజేందర్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యకర సమాజం

గ్రామా పరిశుభ్రతకు అభివృద్ధికి గ్రామస్థులంతా సహకరించాలి

మంగేల గామ సర్పంచ్ బనక సతీష్.

బీర్‌పూర్,ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్ పుర్ మండలం లో మంగేల గ్రామాన్ని మండలంలోనే ఆదర్శవంతంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష ్యంగా గ్రామ సర్పంచ్ బనక సతీష్, కార్యదర్శి వినోదు లు నిరంతరం శ్రమిస్తున్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్న వారు, గ్రామంలో సీజనల్ వ్యాధులు దరిచేరకుండా, సుప్రీంకోర్టు ఉత్తర్వులు మరియు ఎస్ వి ఎం రూల్స్ 2026 నిబంధనల ప్రకారం చెత్త నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా మంగేళ గ్రామపంచాయతీ పరిధిలో ఇంటింటికీ తిరిగి వ్యర్థాల సేకరణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బనక సతీష్, కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ... గ్రామంలో ఆరోగ్యం, పరిశుభ్రత నిలవాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఇళ్ల వద్దే ఉత్పత్తి అయ్యే చెత్తను ఒకే చోట కలపకుండా తడి చెత్త (ఆకుపచ్చ డబ్బా), పొడి చెత్త (నీలం డబ్బా), శానిటరీ వ్యర్థాలు (ఎరుపు డబ్బా), మరియు హానికర ఈవేస్ట్/కెమికల్ వ్యర్థాలను (నలుపు డబ్బా)గా నాలుగు రకాలుగా వేరు చేసి పంచాయతీ ట్రాక్టర్‌కు అందించాలని వివరించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం, కాల్చడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడటం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘిస్తే తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం2018 ప్రకారం జరిమానాలు తప్పవని హెచ్చరించారు.గ్రామ శ్రేయస్సు కోసం సర్పంచ్, కార్యదర్శి చేపడుతున్న ఈ ప్రత్యేక కార్యక్రమాలు, ముందస్తు జాగ్రత్త చర్యల పట్ల గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా మార్చేందుకు నిరంతరం శ్రమిస్తున్న సర్పంచ్ కృషిని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరేష్, పంచాయతీ కార్యదర్శి వినోద్, వార్డు సభ్యులు, మహిళా సంఘం అధ్యక్షురాలు, సమాఖ్య సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తల్లిపాలే శిశువుకు తొలి రక్ష

కొడిమ్యాలలో తల్లిపాల వారోత్సవాలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో కీలకమని కొడిమ్యాల గ్రామసర్పంచ్ జీవన్‌రెడ్డి అన్నారు.కొడిమ్యాల మండల కేంద్రంలో ఐసీడీఎస్ మల్యాల ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రసవం జరిగిన వెంటనే అరగంటలోపు శిశువుకు తల్లి నుండి వచ్చే ముర్రుపాలను తప్పనిసరిగా పట్టించాలని సూచించారు.ఆరు నెలల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు తప్ప ఇతర ద్రవ పదార్థాలు ఇవ్వకూడదని,ఆరు నెలలు పూర్తయిన తర్వాత అనుబంధ ఆహారం ప్రారంభిస్తూ తల్లిపాలను రెండు సంవత్సరాల వరకు కొనసాగించాలని వివరించారు.తల్లిపాలలో శిశువుకు అవసరమైన అన్ని రకాల పోషకాలు సమృద్ధిగా లభిస్తాయని, ఇవి జీవితాంతం ఆరోగ్యానికి దోహదపడే వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ప్రీస్కూల్ విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమా, ఉప సర్పంచ్ నర్సయ్య, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్త్ సూపర్‌వైజర్, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, తల్లులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



ధర్మారంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాల ముగింపు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ ధర్మారం గ్రామ పంచాయతీలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పరమల సుమలత మల్లేష్ మాట్లాడుతూ, తల్లిపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ ఆహారమని,పుట్టిన వెంటనే మొదటి గంటలోనే తల్లిపాలు పట్టాలని సూచించారు.“తల్లిపాలే శిశువుకు మొదటి టీకా-ఆరోగ్యకరమైన జీవితానికి ఉత్తమ ఆరంభం“ అని ఆయన పేర్కొన్నారు.అనంతరం అంగన్వాడీ పర్యవేక్షకులు పవిత్ర మాట్లాడుతూ, ముర్రుపాలలో ఉండే పోషకాల ప్రాధాన్యతను వివరించారు.అధిక మోతాదులో ఉండే ప్రోటీన్లు శిశువు ఎదుగుదలకు సహాయపడతాయని, ఇమ్యునోగ్లోబులిన్లు,తెల్ల రక్తకణాలు ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తూ రోగనిరోధక శక్తిని పెంచుతాయని తెలిపారు.అలాగే ఇందులోని విటమిన్ఏ,విటమిన్ ఇ,జింక్,వృద్ధి కారకాలు కంటిచూపుకు,శరీర కణాల రక్షణకు,జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి ఎంతో తోడ్పడతాయని వివరించారు.ఈ ముగింపు కార్యక్రమంలో ఉప సర్పంచ్,దీకొండ ప్రేమ్ నాథ్,సూపర్వైజర్ పవిత్ర, కార్యదర్శి తిరుపతి,కోరేపూ రాజ్ కుమార్, అంగన్వాడి టీచర్స్ సరిత,సంగీత,ఏఎన్ఎం,ఆశా వర్కర్లు,గ్రామ ప్రజలు,తల్లులు,చిన్నారులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్,హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్,హెల్త్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డా.ఎల్లాల అరుణ,డా.పద్మా రాథోడ్,డా.జయంతి,డా.అంకం అరుణ,డా.జి. శ్రీలత,పిల్లల వైద్య నిపుణులు డా.ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి హాజరై విద్యార్థినులకు తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు.నవజాత శిశువులకు తల్లిపాలకు మించిన ప్రత్యామ్నాయ ఆహారం లేదని ఈ సందర్భంగా వైద్యులు స్పష్టం చేశారు.బిడ్డ జన్మించిన వెంటనే వచ్చే ముర్రుపాలలో ఉండే ప్రతిరక్షకాలు పిల్లలలో రోగనిరోధక శక్తిని పెంచుతాయని,కాబట్టి వాటిని తప్పక తాగించాలని సూచించారు.బిడ్డకు పాలు ఇవ్వడం ద్వారా తల్లికి రొమ్ము,అండాశయ క్యాన్సర్లు రాకుండా నివారించవచ్చని,అలాగే తల్లిబిడ్డల మధ్య ఆత్మీయ అనుబంధం పెంపొందుతుందని తెలిపారు.బాలింతల ఆహార నియమాలపై సమాజంలో ఉన్న అపోహలను తొలగిస్తూ,ఉద్యోగం చేసే మహిళలు పాలను సురక్షి తంగా నిల్వ ఉంచి బిడ్డకు పట్టే విధానాలను వివరించారు.ఇదే వేదికపై ఖీఅభయా దేఖీ సందర్భంగా నేటి సమాజంలో డాక్టర్లపై జరుగుతున్న దాడులను,అరాచకాలను అరికట్టాలని వైద్యులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రమోద్ కుమార్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.సంగీత, డా.శ్రీలత, డా.సుజాత, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ నీరజ,పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలి
విస్తృతంగా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలి
ప్రతి నీటి బొట్టును ఒడిసిపెట్టాలి

-రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి, ప్రభాత వార్త:



హుస్నాబాద్ నియోజకవర్గాన్ని వ్యవసాయం, గ్రామీణ మౌలిక వసతులు, మహిళా సాధికారత, పశుసంవర్ధక రంగాల్లో రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చిగురుమామిడి మండలంలో శుక్రవారం కోటి రూపాయలకు పైగా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తో పాటు ప్రజాప్రతినిధులు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లిలో రూ 30 లక్షలతో వెటర్నరీ సబ్ సెంటర్, రూ 16 లక్షలతో వివో మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే చిగురుమామిడి మండల కేంద్రంలో రూ 20 లక్షలతో ప్రాథమిక పశువైద్య కేంద్రానికి అదనపు గదులు, మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఐదు ఎకరాల స్థలం అందుబాటులో ఉంటే ఏ గ్రామంలోనైనా సబ్ మార్కెట్ యార్డు ఏర్పాటు చేసి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. రైతులు అధిక ఆదాయం ఇచ్చే పంటల వైపు మళ్లాలని సూచించిన మంత్రి, సమీపంలోనే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉన్నందున ఆయిల్ పామ్ సాగును పెద్ద ఎత్తున చేపట్టాలని పిలుపునిచ్చారు. చిగురుమామిడి, మండలం లో ఆయిల్ పామ్ విస్తరణకు ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. అదే సమయంలో ఆరుతడి పంటలను కూడా విస్తృతంగా సాగు చేయాలని సూచించారు.వర్షపు నీటి సంరక్షణ కోసం ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు, వ్యవసాయ భూముల్లో ఇంజెక్షన్ బోర్లు ఏర్పాటు చేసుకోవాలని, జలసిరి కార్యక్రమాన్ని రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని మంత్రి కోరారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ క్యాంటీన్లు, సోలార్ యూనిట్లు, బస్సులు, పెట్రోల్ బంకులు వంటి అనేక ఉపాధి అవకాశాలను మహిళా సంఘాలకు అందిస్తున్నామని చెప్పారు. ప్రతి గ్రామంలో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో గ్రామాల మధ్య రహదారి అనుసంధానం, 29 వంతెనల నిర్మాణానికి రూ 33 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇందుర్తి-ముల్కనూరు వంతెనలు త్వరలో పూర్తవుతాయని, కరీంనగర్ ఫోర్‌లైన్ రోడ్డు పనులు వేగవంతమవుతున్నాయని చెప్పారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణ వేగంగా కొనసాగుతోందని, త్వరలో సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాలకే ప్రాధాన్యం ఇస్తూ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, ఆర్డీవోలు షర్మిల, జల కుమారి జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమం

తిమ్మాపూర్, ఆగష్టు 7,ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో తల్లి పాల వారోత్సవాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో గర్భిణీలు, బాలింతలు, తల్లులు,అంగన్వాడీ టీచర్లు అనంతలక్ష్మి ,రాజేశ్వరీ, ఏ ఎన్ ఎం మంజుల, ఆశా కార్యకర్తలు జ్యోతి,రమ, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా నిల్వచేసిన నల్లమట్టి సీజ్

పోచంపల్లి చెరువులో నుండి మట్టి తరలింపు
తహసిల్దార్ విజయ్ కుమార్

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూరు మండలంలో చెరువులోని నల్ల మట్టిని ఇరిగేషన్ అధికారులు ఇచ్చిన పరిమితికి మించి చెరువులో మట్టిని అక్రమంగా తోడేసి మూడు గ్రామాలలో అక్రమంగా నిల్వ చేసిన నల్ల మట్టిని స్వాధీనం చేసుకున్నట్లు మానకొండూరు తహసిల్దార్ విజయ్ కుమార్ శుక్రవారం తెలిపారు. మండలంలోని రంగ పేట, పోచంపల్లి, కెల్లెడు గ్రామాలో అనుమతులు లేకుండా మూడు గ్రామాలలో నల్ల మట్టిని నిల్వ చేయడంతో మండల తాహ సిల్దార్ విజయ్ కుమార్, ఇరిగేషన్ డిఈ వేణుగోపాల్ పలు గ్రామాలలో దాడులు చేపట్టి, అక్రమంగా నిల్వచేసిన నల్ల మట్టిని సీజ్ చేసినట్టు తెలిపారు. మూడు చోట్ల నిలువ చేపట్టిన నల్ల మట్టి సుమారు 23 వేల క్యూబిక్ మీటర్ల వరకు ఉంటుందని తెలిపారు. నిలువ చేపట్టిన మట్టిని వేలంపాట చేపట్టనున్నట్లు తహసిల్దార్ తెలిపారు. అనుమతి లేకుండా అక్రమంగా మట్టి తరలించిన, నిలువలు చేపట్టిన కేసులు నమోదు చేస్తామని తాహసిల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ మనోహర్, ఆర్ ఐ అశోక్, పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు,బ్రెడ్లు పంపిణీ

మానకొండూర్, ప్రభాతవార్త:



పుట్టినబిడ్డకు తల్లిపాలే ఆరోగ్యకరమని లయన్స్ క్లబ్ అధ్యక్షులు బిల్ల రాజయ్య,ఎం.గంగాధర్ అన్నారు.ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శ్రీనిధి చిట్స్,లయన్స్ క్లబ్ బాలాజీ నగర్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మానకొండూర్ మండలం చెంజర్ల గ్రామంలోని అంగన్ వాడి కేంద్రంలో గర్భిణీలకు,బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వడం ప్రారంభించిన ఆరు నెలల తర్వాత కూడా తల్లిపాలుతో పాటు పౌష్టికాహారం అందించాలని సూచించారు.శిశువుకు సంపూర్ణ పోషక ఆహారం అందిస్తే వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. గర్భిణీలకు, బాలింతలకు పండ్లు,బ్రెడ్ ప్యాకెట్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనిధి చిట్స్,బాలాజీ నగర్ లయన్స్ క్లబ్ కార్యదర్శులు ఇ.శ్రీనివాస్ రెడ్డి,వి.రమణారెడ్డి,డాక్టర్ సిగ్న,అంగన్ వాడి టీచర్లు పల్లవి,పద్మ,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలి

సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ

మానకొండూర్, ప్రభాతవార్త : పుట్టిన బిడ్డకు గంటలోపే ముర్రుపాలు తాగిస్తే, ఆరోగ్యానికి ఎంతో శ్రేష్టకరమని లక్ష్మీ పూర్ గ్రామ సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మానకొండూరు మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ, ఉప సర్పంచ్ రాపాక ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తల్లిపాల వల్ల చిన్నారుల్లో రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిని, బాలింతలకు ప్రభుత్వం పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని తెలిపారు. గర్భిని, బాలింతలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమాదేవి, పంచాయతీ కార్యదర్శి చవన్ లాల్, హెల్త్ సూపర్వైజర్ హాజీ బాబా, పిహెచ్ఎన్ రుద్ర, ఏఎన్ఎం స్వప్న, అంగన్వాడి టీచర్ శైలజ రాణి, ఆశా



కరీంనగర్ వార్త

ఆదివాసీ సంస్కృతి.. ఆచారాల వెల్లువ

-ఘనంగా అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం
-శాతవాహన యూనివర్సిటీలో
హోరెత్తిన సంప్రదాయ నృత్యాలు, పాటలు

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:



ఆదివాసీ సంస్కృతి, ఆటపాటలతో ఉత్సాహభరిత వాతావరణంలో సంప్రదాయ నృత్యాలతో శాతవాహన యూనివర్సిటీ ప్రాంగణం శుక్రవారం ఆదివాసీ సంస్కృతికి అద్దం పట్టింది. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివాసీ విద్యార్థుల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆదివాసీల జీవన విధానం, సంస్కృతి, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. సంప్రదాయ నృత్యాలు, పాటలు, వాయిద్యాల ప్రదర్శనలతో యూనివర్సిటీ ప్రాంగణం హోరెత్తింది. విద్యార్థుల ఉత్సాహభరిత ప్రదర్శనలకు తోటి విద్యార్థులు చప్పట్లతో అభినందనలు తెలిపారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, కళలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. విద్యతోపాటు తమ మూలాలను, సంస్కృతిని కాపాడుకుంటూ ఆదివాసీ యువత అభివృద్ధి పైపు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముఖ్య ఆకర్షణగా ఆదిలాబాద్ జిల్లా నుండి వచ్చిన గుసాడియా బృందం నిలిచింది. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, యూనివర్సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దపల్లిలో రేషన్ బియ్యం దందా

అధికారుల అండతో అక్రమార్కుల హల్చల్
ఎమ్మెల్యే అనుచరుడినంటూ చలామణి..
22.5 క్వింటాళ్ల సన్నబియ్యం పట్టివేత
డీలర్‌పై చర్యలు తీసుకోకుండా కొమ్ముకాస్తున్న సివిల్ సప్లై అధికారులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:నిరుపేదల ఆకలి తీర్చడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపాయి ఖర్చు లేకుండా పంపిణీ చేస్తున్న పీడీఎస్ సన్నబియ్యం అక్రమార్కుల పాలవుతోంది. పెద్దపల్లి పట్టణంలో గురువారం రాత్రి ఏకంగా 22.5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా స్థానిక యువకులు పట్టుకున్న ఘటన కలకలం రేపింది. తాను స్థానిక ఎమ్మెల్యే అనుచరుడినంటూ చెలామణి అవుతున్న ఓ రేషన్ డీలర్, పౌరసరఫరాల శాఖ (సివిల్ సప్లై) అధికారుల అండదండలతోనే ఈ అక్రమ దందాకు తెరలేపారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.వివరాల్లోకి వెళితే.. పెద్దపల్లి పట్టణంలోని 33వ వార్డు పరిధిలోని రేషన్ షాప్ నంబర్ 361001 డీలర్ ఏలువాక సునందకు కేటాయించిన పీడీఎస్ సన్నబియ్యాన్ని లబ్ధిదారులకు ఇవ్వకుండా దొడ్డిదారిన సుమారు 21 రూపాయల నుండి 22 రూపాయలకు విక్రయిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. టాటా ఏసీ వాహనంలో బియ్యాన్ని లోడ్ చేసి వేరే ప్రాంతానికి తరలిస్తుండగా యువకులు అడ్డుకుని ప్రశ్నించారు. సమాచారం అందుకున్న పోలీసులు రాత్రికి రాత్రే వాహనాన్ని, సంబంధిత వ్యక్తులను స్టేషన్‌కు తరలించారు. అయితే ఇంత పెద్దమొత్తంలో బియ్యం పట్టుబడినా పౌరసరఫరాల శాఖ అధికారులు కనీసం కేసు నమోదు చేయకుండా, విచారణ జరపకుండా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రజాప్రతినిధి పేరు చెప్పుకుని చలామణి అవుతున్న సదరు డీలర్‌ను కాపాడేందుకు సివిల్ సప్లై అధికారులు ప్రయత్నిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఈ విషయంపై సివిల్ సప్లై అధికారులతో మీడియా ప్రతినిధి ఫోన్లో వివరణ కోరగా సమాచారం దాటవేస్తూ బదులిచ్చారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి డీలర్‌తో పాటు కొమ్ముకాస్తున్న అధికారులపై సమగ్ర విచారణ జరిపి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని డీలర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.సివిల్ సప్లయి అధికారి మిర్యాల వెంకటరాజు ఫిర్యాదు మేరకు దేవునిపల్లి గ్రామానికి చెందిన డీలర్ వారణాసి రమేష్‌పై కేసు నమోదు చేశామని పెద్దపల్లి టౌన్ పోలీసులు తెలిపారు.

స్వదేశీ ఉత్పత్తులనే కొందాం.. చేనేత కార్మికులకు అండగా నిలుద్దాం...

హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

స్వదేశీ వస్త్రాలనే వాడదాం... మన నేతన్నల కుటుంబాలకు అండగా నిలుద్దాం... అని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు కరీంనగర్ జిల్లా చేనేత సెల్ అధ్యక్షులు బండారి సదానందం ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు విచ్చేశారు. ఈ సందర్భంగా నేతన్నల నైపుణ్యాన్ని గుర్తిస్తూ, చేనేత కార్మికులను సభాముఖంగా సన్మానించారు. ఈ వేడుకలో చైర్ పర్సన్ సుహాసిని ప్రసంగిస్తూ... మన చరిత్రలోని ఒక కీలక ఘట్టాన్ని అందరికీ గుర్తుచేశారని, సరిగ్గా 1905లో, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆగస్టు 7వ తేదీన మన దేశంలో స్వదేశీ ఉద్యమం మొదలైందని, ఆ ఉద్యమ స్ఫూర్తితోనే మనం ప్రతి ఏటా ఈ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వివరించారు. అంతేకాకుండా మన హుజురాబాద్ పట్టణంలోని పారిశ్రామిక చేనేత సహకార సంఘంలో తయారవుతున్న అద్భుతమైన స్వదేశీ వస్త్రాలనే అందరూ కొనుగోలు చేయాలని ఆమె కోరారు. ముఖ్యంగా యువత



ముందుకు వచ్చి మన చేనేత కుటుంబాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, మండల అధ్యక్షురాలు పుల్ల రాధ, కాజిపేట శ్రీనివాస్, దుబాషి బాబు, కౌన్సిలర్స్ బొరగాల మొగిలి, సందమల్ల పుణ్య బాబు, ఖాలీద్ హుస్సేన్, సునీత బాబు, కో ఆప్షన్ మెంబర్ ఆలేటి సుశీల, ఎండి. ఆశు, దేవసాని ప్రియదర్శిని, కూరపాటి రామచంద్రం, గుండేటి దేవయ్య, ఆరుగొండ సాంబరాజు, కోమటి సదానందం, చిల్కమారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, సంగం శ్రీనివాస్, బింగి రాణి, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ ఎన్.ఎస్.యు.ఐ, అనుబంధ సంఘాలు మహిళా నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్‌లో ఘనంగా
ఆరోగ్యశ్రీ ఆవిర్భావ దినోత్సవం

మందకృష్ణ మాదిగ ఆదేశాలతో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ

కమలాపూర్: ప్రభాత వార్త.

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గురువారం ఆరోగ్యశ్రీ సాధన ఆవిర్భావ దినోత్సవాన్ని కమలాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ కమలాపూర్ మండల ఇన్చార్జి శనిగరపు రవీందర్ మాదిగ అధ్యక్షత వహించారు. ముందుగా కేక్ కట్ చేసి, అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల ఇన్చార్జి శనిగరపు రవీందర్ మాదిగ మాట్లాడుతూ. ఎమ్మార్పీఎస్ ప్రధానంగా ఏబీసీడీ వర్గీకరణ సాధన కోసం ఆవిర్భవించినప్పటికీ, సమాజంలోని అణగారిన వర్గాల బాధలను స్వయంగా తెలుసుకుని పోరాటాలు చేసిందని తెలిపారు.ప్రత్యేకించి పేద కుటుంబాల్లోని చిన్నపిల్లల గుండె ఆపరేషన్ల కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమం పెద్ద ఎత్తున పోరాటం చేసింది. ఆ పోరాట ఫలితంగానే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి స్పందించి చిన్నపిల్లలకు ఉచిత గుండె ఆపరేషన్లు చేయించారు. దీన్నే ఆదర్శంగా తీసుకొని, కుల మతాలకు అతీతంగా ప్రతి



పేదవాడికి ఉచిత వైద్యం అందాలనే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ పథకానికి రూపకల్పన చేశారని అన్నారు.ఇదంతా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలోనే సాధ్యమైందని, అందుకే ఈరోజు రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో, మండల కేంద్రంలో ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. పేద ప్రజల ప్రాణాలు కాపాడిన ఈ పథకాన్ని ఇంకా బలోపేతం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఇసంపెల్లి రమేష్ మాదిగ, కమలాపూర్ మండల కోఇన్చార్జి శనిగరపు చీరాల మాదిగ, కమలాపూర్ మండల కోఇన్చార్జి మాట్ల రమేష్, మాజీ ఎంపీపీ పుల్ల శోభన్, పుల్ల వినోద్ కుమార్, జనార్ధన్, మండల విహెచ్పిఎస్ అధ్యక్షులు మాట్ల సాగర్, పుల్ల స్వామి, పుల్ల పున్నం చందర్, మాట్ల ప్రసాద్, ఇనుగాల రవీందర్, మాజీ సర్పంచ్ మరిపెల్లిగూడెం ఓస్కుల రమేష్, జన్ను సదానందం, మాట్ల సుభాష్, గొరై ఆదాం తదితరులు పాల్గొన్నారు.

అందరి భాగస్వామ్యంతోనే ఆదర్శ గ్రామ నిర్మాణం సాధ్యం

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:



గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని మహాత్మా గాంధీ పేర్కొన్నట్లుగా, గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి సాధించి ఆదర్శ గ్రామాలుగా రూపుదిద్దుకోవాలంటే ప్రతి గ్రామస్థుడి భాగస్వామ్యం అత్యంత అవసరమని జమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన అన్నారు.శుక్రవారం జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో ఖిఆదర్శ గ్రామం – ఆవశ్యకతఖి అంశంపై మినీ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీని ఏర్పాటు చేశారు. సమిష్టి నిర్ణయాలు, ప్రజల చురుకైన భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి లక్ష్యాలను సాధించవచ్చని పబ్బు సులోచన పేర్కొన్నారు.గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల-వెంకటేష్ మాట్లాడుతూ, బాలవికాస సంస్థ తమ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేయడం సువర్ణావకాశమని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజాప్రతినిధులు, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులందరితో కలిసి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఉపసర్పంచ్ కస్తూరి శ్రీనాథ్ మాట్లాడుతూ, బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేయడం ఆనందదాయకమని, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మూగల అంజిరెడ్డి బాలవికాస కోఆర్డినేటర్లు కె. సుమలత, ఏ. స్వాతి, ఆసియా, కారోబార్ లింగమూర్తి, వార్డు సభ్యులు సురేష్, సాయిరాం, హసీనా, శ్రీనివాస్, సాగరిక, కళ్యాణి, రాజమణి, శశివదన, ఆంజనేయులు, చంద్రమోళి, రాజు, ఆశా వర్కర్లు, సీఏలు, అంగన్‌వాడీ టీచర్లు, యువజన నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మండల అధికారుల నిరక్ష్య వైఖరిపై బిజెపి నేతల మండిపాటు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము లో అధికారుల నిరక్ష్య వైఖరితో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో జరిగిన బీజేపీ మండల సమావేశములో ఆయన మాట్లాడుతూ వర్ష కాలం ప్రారంభమైనప్పటికీ గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా జరుగడం లేదని,డ్రైనేజీలు,చెత్త కుప్పలు,నిల్వనీటి కారణంగా దోమలు పెరిగి ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదమున్నారు .ఇదిలా ఉండగా మండలములో కొందరు కాంగ్రెస్ నేతలు ఇందిరమ్మ గృహాల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు లబ్ధిదారులనుండి సమాచారముందని,ఈలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరాడు.ప్రజా సమస్యలు పట్టించుకోకుండా అధికారులు నిరక్ష్యం చేస్తే ప్రజలతో ఆందోళన చేపట్ట వలసి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహ రాజు,నేతలు ఆదిరెడ్డి,పెద్ది మళ్ళా రెడ్డి, సర్పంచులు దాట్ల వీరస్వామి, రవీందర్,వినోద్,సరోజన రాజారాం తో పాటు తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:



ఏఐకేఎస్, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఈ నెల 10న కరీంనగర్‌లో నిర్వహించనున్న జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం సీఐటీయు నాయకులు ఇల్లంతకుంట మండల కేంద్రంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్వూరి రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీల హక్కులను కాలరాస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే విద్యుత్ సంస్కరణలను వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, రైతులు, వ్యవసాయ కూలీల జీవనోపాధిని దెబ్బతీసే చట్టాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల కారణంగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, కార్మికులు ఉపాధి భద్రత కోల్పోతున్నారని, వ్యవసాయ కూలీలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న కరీంనగర్‌లో జరిగే జైలు భరో కార్యక్రమంలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు భారీ సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక పంపాలని నాయకులు పిలుపునిచ్చారు. కొత్తూరు మల్లయ్య, కండే రాజయ్య, నరేష్, తిరుపతి, రమేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

జమ్మికుంటలో ఘనంగా ఆరోగ్యశ్రీ దినోత్సవం

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కృషి ఫలితంగా ఏర్పడిన ఆరోగ్యశ్రీ దినోత్సవాన్ని జమ్మికుంట అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఎమ్మార్పీఎస్ జమ్మికుంట మండల ఇన్చార్జి తునికి వసంత్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తునికి వసంత్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా సమాజంలోని అన్ని వర్గాల సమస్యల పట్ల పోరాటం చేస్తూ అణగారిన వర్గాల ప్రజలకు అండగా ఉన్నారని అన్నారు. నిరుపేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచితంగా వైద్య సేవలు అందించే ఆరోగ్యశ్రీ పథకాన్ని 2004లో ఆనాటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం పైన పోరాటం చేసి సాధించారని గుర్తు చేశారు. మందకృష్ణ మాదిగ కృషి ఫలితంగా ఏర్పడిన విజయాలు ఈనాడు ప్రతి ఇంటిలో కనిపిస్తాయని వసంత్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మారేపల్లి శ్రీనివాస్, హుజూరాబాద్ మండల ఇంచార్జ్ ఎర్ర ఆదిత్య, కనగర్తి సర్పంచ్ రామంచ సంపత్, ముంజల రాజేష్ గౌడ్, దొడ్డ అనిల్, రామంచ రాజు, రాచపల్లి సమ్మయ్య, జీడి మోహన్, రాచపల్లి వంశీ, ఎర్ర జస్వంత్ సాయి, పూరెల్ల రాహుల్ , తౌడం దిలీప్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



సుల్తానాబాద్ ప్రభుత్వ కళాశాలకు పూర్వ వైభవం తెస్తాం

జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం

వచ్చే విద్యా సంవత్సరం నుంచే తెలంగాణ పబ్లిక్ స్కూల్

విద్యారంగ అభివృద్ధికి రూ.50 కోట్ల కేటాయింపు

ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి రూ.50 కోట్లను కేటాయించినట్లు వెల్లడించారు. శుక్రవారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో సుల్తానాబాద్‌లో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే ఈ పాఠశాల ప్రారంభమవుతుందని, నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు అత్యున్నత విద్యా ప్రమాణాలతో బోధన అందించనున్నట్లు చెప్పారు.జూనియర్ కళాశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ పథకం విద్యార్థుల హాజరు పెరగడంతో పాటు చదువుపై మరింత ఆసక్తి పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి చదివిన అనేక మంది ఉన్నత స్థానాలకు చేరుకున్నారని, తాను కూడా ఇదే కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థినని గుర్తుచేసుకున్నారు. పూర్వ విద్యార్థిగా కళాశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. క్రమశిక్షణతో కళాశాలను నిర్వహిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపక బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుష్పలత, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ కూల్చివేతలపై బీజేపీ కన్నెర్ర

అక్రమ కబ్జాలకు కలెక్టర్ అడ్డుకట్ట వేయాలి

కాలయాపన చేస్తే ఉద్యమం ఉధృతం చేస్తాం

కందుల సంధ్యారాణి

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఎల్బీనగర్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు మున్సిపల్ అధికారులు శ్రీకారం చుట్టడాన్ని బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి స్వాగతించారు. అయితే అక్కడ కొన్ని నిర్మాణాలను కూల్చివేసి చేతులు దులుపుకోకుండా.. రామగుండం నగరవ్యాప్తంగా ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై సమగ్ర చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.రోడ్డు విస్తరణలో ఇళ్లు, దుకాణాలు కోల్పోయిన నిజమైన బాధితుల పేరుతో కొందరు అక్రమంగా ప్రయోజనం పొందుతున్నారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. తిలక్‌నగర్, ఓల్డ్ అశోక్‌నగర్, జూనియర్ కళాశాల పరిసరాల్లో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌లను అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించాలని కోరారు. అర్హులైన బాధితులను గుర్తించి వారికి మాత్రమే దుకాణాలు కేటాయించాలని స్పష్టం చేశారు. బాధితుల సెంటిమెంట్‌ను అడ్డుపెట్టుకుని అనర్హులు దుకాణాలు దక్కించుకునే పరిస్థితి ఉంటే దానిని అడ్డుకోవాలని సంధ్యారాణి అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన



నిర్మాణాలు, అనర్హుల ఆధీనంలో ఉన్న గదులు, దుకాణాలను గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. నగరంలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా కబ్జాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాలను కాపాడటం అధికారుల ప్రధాన బాధ్యతగా గుర్తించాలన్నారు.అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు కాలయాపన చేస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదని సంధ్యారాణి హెచ్చరించారు. నగరంలోని నిజమైన బాధితులు, అర్హులైన లబ్ధిదారులను సమీకరించి ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు. అక్రమార్కులకు అండగా నిలిచే వారిపైనా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు

లక్ష్యసాధనే విద్యార్థుల ధ్యేయం కావాలి

పదో తరగతి విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నుల పంపిణీ

సుల్తానాబాద్, ప్రభాతవార్త: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని



వాటి సాధన దిశగా నిరంతరం కృషి చేయాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శి ఆయిల రమేష్ సూచించారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం కీర్తిశేషులు పెగడ చందు జయంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు పెగడ శారద, ఐలయ్య, పరశురాములు ఆధ్వర్యంలో జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు సాయిల్ మహేందర్ సహకారంతో పదో తరగతి విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెగడ చందు అకాల మరణం అనంతరం ఆయన జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏడాది విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలనే లక్ష్యంతో కుటుంబ సభ్యులు చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ-విద్యార్థులు, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో 8,9,10 తరగతిలో మెరిట్ విద్యార్థులకు 19 76 77 78 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు నగదు ప్రోత్సాహకాలు శుక్రవారం అందించారు. పాఠశాలలోని 110 మంది విద్యార్థులకు విద్యాసామాగ్రి అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం వెంకటేష్ పూర్వ విద్యార్థులకు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేష్‌పూర్వ విద్యార్థులు అమరేందర్ రెడ్డి ఆనందం హరిప్రసాద్ కృష్ణ కుమార్ వెంకన్న కోటేశ్వర్ మాధవరెడ్డి సత్యనారాయణరెడ్డి శశికాంత్ రెడ్డి జనార్ధన్ అశోక్ రెడ్డి, రాజ మల్లయ్య సల్వాల రాజయ్య విజయపాల్ రెడ్డి సదానందం రంగారావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

పెద్దపల్లి వార్త

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద ప్రవాహం

నీటిపారుదల శాఖ అధికారులు146.98 మీటర్లకు చేరిన ప్రస్తుత నీటిమట్టం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద ప్రవాహం అని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద ప్రవాహం క్రమంగా వచ్చి చేరుతోందని తెలిపారు. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థం 20.17 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 17.34 టీఎంసీలకు చేరిందని పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 148 మీటర్లు కాగా, ప్రస్తుతం నీటిమట్టం 146.98 మీటర్లుగా నమోదైంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 12,887 క్యూసెక్కులు నమోదు కాగా, గేట్ల ద్వారా అవుట్‌ఫ్లో 12,887 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు.

నిరుపేద కుటుంబానికి తంజీమ్ ఆపన్నహస్తం

అనారోగ్యంతో బాధపడుతున్న దంపతులకు రూ.6 వేల ఆర్థిక సాయం

జామ మస్జిద్ అధ్యక్షుడు అయాజ్ అహ్మద్ చేతుల మీదుగా అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద



కుటుంబానికి రామగుండం ము స్లిం ఫ్రెండ్స్ వెల్ఫేర్ ఆర్గనై జేషన్ (తంజీమ్) ఆపన్నహస్తం అందిం చింది. రామగుండం నియోజక వర్గంలోని సంతోష్‌నగర్, 8 ఇంక్లైన్ ప్రాంతానికి చెందిన షేక్ బాబా, ఆయన భార్య అనా రోగ్యంతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న తంజీమ్ ప్రతినిధులు రూ.6 వేల ఆర్థిక సాయం అందజేశారు.జామ మస్జిద్ 8 ఇంక్లైన్ అధ్యక్షుడు అయాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చేతుల మీదుగా షేక్ బాబాకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా అయాజ్ అహ్మద్ మాట్లాడుతూ.. తంజీమ్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమకు తోచినంత సహకారం అందించాలని కోరారు. తంజీమ్ ప్రతినిధులు క్షేతస్థాయిలో విచారణ నిర్వహించి నిజంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి అవసరమైన సమయంలో అండగా నిలుస్తున్నారని తెలిపారు.తంజీమ్ అధ్యక్షుడు మొహమ్మద్ హఫీజుద్దీన్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ వంతు సహాయం అందించడమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న నిరుపేదలకు దాతల సహకారంతో మరింత విస్తృతంగా సేవలు అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో తంజీమ్ సభ్యులు మొహమ్మద్ జియా, గౌస్ సాబ్రీ, నసీమ్ ఖాన్, అహ్మద్, యూసఫ్, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలి

మహిళల భద్రతపై నిరంతరం నిఘా: ఎస్ఐ లావణ్య

పెద్దపల్లి పాఠశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో చైతన్య సదస్సు

పెద్దపల్లి, ప్రభాతవార్త:ప్రస్తుత డిజిటల్ యుగంలో విద్యార్థులు సామాజిక మాధ్యమాలను అత్యంత బాధ్యతాయుతంగా వినియోగించాలని పెద్దపల్లి షీ టీమ్ ఇన్‌చార్జి ఎస్ఐ లావణ్య సూచించారు. శుక్రవారం పెద్దపల్లి అమర్‌నగర్ ఎంపీయూపీఎస్ పాఠశాలలో రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.సమావేశంలో ఎస్ఐ లావణ్య మాట్లాడుతూ.. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ గేమింగ్, మాదకద్రవ్యాల బారినపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు హితవు పలికారు. బాలల హక్కుల పరిరక్షణకు రూపొందించిన పోక్సో చట్టం ప్రాముఖ్యతను వివరించారు. ఈ క్రమంలో పాఠశాలలు, జనావాసాలు, ప్రధాన కూడళ్ల వద్ద షీ టీమ్‌ల నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.

ఆపద ఉన్నదంటే...ఆదుకోవడమే ..చొప్పదండి ఎమ్మెల్యే తీరు ఇదే

- అత్యవసర పరిస్థితుల్లో 9 లక్షల ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:

ఈ పార్టీ అని.. ఆ పార్టీ అని తారతమ్యాలు చూపే మనస్తత్వం వారిది కాదు... ఆపద ఉన్నదంటే ఆదుకోవడం ఒక్కటే తెలుసు... చొప్పదండి నియోజకవర్గం లో ఏ మూల ఎవరికి ఆపద వచ్చిన నేనున్నానంటూ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముందడుగు వేస్తుండడం నియోజకవర్గ ప్రజలకు భరోసాను ఇస్తుంది. ఈ మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన ఎండి సాదుల్లా ఇటీవల గుండెపోటుతో నిమ్స్ ఆస్పత్రిలో చేరారు. ఆస్పత్రిలో చేరిన సాధుల్లాకు స్టంట్ వేసి చికిత్స అందజేశారు. మరోసారి స్టంట్ వేయాలని ఆస్పత్రి వర్గాలు చెప్పడంతో సాదుల్లా కుటుంబ సభ్యులు చొప్పదండి మునిసిపల్ పరిధిలోని రెండవ వార్డ్ కౌన్సిలర్ కొట్టె సునీత అశోక్ లా దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సాధుల్లా పరిస్థితిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆరోగ్య వివరాలను, చికిత్స వివరాలను తెలుసుకొని, చికిత్సకు అయ్యే ఖర్చు తొమ్మిది లక్షల రూపాయల ఎల్ఓసిని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. తక్షణమే స్పందించి ఎల్ఓసి మంజూరు చేసి ఆదుకున్న చొప్పదండి ఎమ్మెల్యేను సాధుల్లా కుటుంబ సభ్యులతో పాటు



చొప్పదండి పట్టణ ప్రజలు అభినందించారు.చొప్పదండి నియోజకవర్గం లో ఎవరికి ఆపద వచ్చినా తానున్నానంటూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో చికిత్స పొందుతూ డబ్బులు కట్టలేని పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు అండగా ఉంటూ ఎల్ఓసిని తక్షణమే మంజూరు చేస్తూ ప్రతి ఒక్కరికి చేయూతనందిస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు నియోజకవర్గ ప్రజల నుండి అభినందనలు వెళ్ళు వెతుతున్నాయి.ఈ కార్యక్రమంలో రెండవవార్డు కౌన్సిలర్ కొట్టె సునీత అశోక్, ఎండి నాసర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

గంగాధర,ప్రభాతవార్త:



గంగాధరమండలం గర్శకుర్తి గ్రామంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని నేతన్న విగ్రహాన్ని పూలతో అలంకరించి పద్మశాలి నాయకులు పూలమాలలు వేశారు.ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు, వస్త్రోత్పత్తి వ్యాపారుల సంఘం అధ్యక్షుడు అలువాల విరోభ మాట్లాడుతూ సమాజంలో నేతాకార్మికులు, పద్మశాలీల పాత్ర ఎంతో కీలకం అన్నారు. నేతన్న తయారు చేస్తున్న గుడ్డ ఉత్పత్తి ద్వారే ప్రతి వ్యక్తి వస్త్రధారణ ధరించగలుగుతున్నారని అన్నారు. వస్త్రోత్పత్తి వెనుక నేతన్న పడుతున్న శ్రమ విలువ కట్టలేనిదన్నారు. ప్రతి యేటా జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటూ నేతన్న విలువలను గుర్తు చేసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి చిందం రాజమోళి, గర్శకుర్తి గ్రామ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అలువాల రాజేశం, కోశాధికారి చిందం శేఖర్, పద్మశాలి సంఘం మండల నాయకులు చిప్ప చక్రపాణి, అలువాల తిరుపతి, అన్నల్ దాస్ వెంకట్రాద్రి, వస్త్రోత్పత్తి వ్యాపారుల సంఘం ప్రధాన కార్యదర్శి అన్నల్ దాస్, శ్రీనివాస్,ఉపాధ్యక్షులు గుండా రాజేశం, చిందం సత్యనారాయణ, కోశాధికారి బొల్లబత్తి నగేష్, గ్రామకార్మిక సంఘం అధ్యక్షుడు అలువాల శ్రీశైలం,గడ్డం నారాయణ,పద్మశాలి సంఘం,కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

చొప్పదండి పట్టణంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

చొప్పదండి,ప్రభాతవార్త:



జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చొప్పదండి పట్టణంలో శుక్రవారం ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా చేనేత కార్మికుల సేవలను గుర్తు చేసుకుంటూ వారి శ్రమ, నైపుణ్యాన్ని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు మాట్లాడుతూ, చేనేత భారతీయ సంస్కృతికి ప్రతీక అని, చేనేత వస్త్రాల వినియోగాన్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. చేనేత పరిశ్రమ వేలాది కుటుంబాలకు జీవనాధారమని, స్థానిక చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా నేయకారులకు అండగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా జాతీయ చేనేత దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దండే రాజయ్య, ఇప్పననపెల్లి సాంబయ్య, ఒల్లాల కృష్ణహరి, పచ్చునూరి తిరుపతి, అనుమల్ల మహేష్, అనుమల్ల సత్యం, కార్యవర్గ సభ్యులు, కుల బంధువులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



జిల్లాలో బీజేపీ బలోపేతం కై కృషి చేస్తా

అధ్యక్షులు సాయిని మల్లేశం

జిల్లా బీజేపీ అధ్యక్షుని సన్మానించిన ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ

చొప్పదండి,ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎన్నికైన సాయిని మల్లేశంని మర్యాదపూర్వకంగా కలిసి బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు భక్తుల లక్ష్మీనారాయణ శుక్రవారం జిల్లా అధ్యక్షులు మల్లేశం ను రంగ సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం మాట్లాడుతూ అంచెలంచలుగా ఎదిగిన నాకు పార్టీ గుర్తించి జిల్లా అధ్యక్షుడు పదవి ఇవ్వడం అదృష్టంగా భావించి పార్టీని జిల్లాలో బలోపేతం చేస్తానని ప్రతి కార్యకర్త కండగా ఉంటానని ప్రజా సమస్యలపై పోరాడుతానని తెలిపారు అధ్యక్ష పదవి ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావుకి సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సన్మానం చేసిన వారిలో బామండ్ల రాజు, లింగంపల్లి కళ్యాణ్, కాయిత సాయి, మాచర్ల శశి కుమార్, ఎడ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తి చెంది యువకుడి ఆత్మహత్య

బోయిన్ పల్లి,(ప్రభాత వార్త)

బోయినపల్లి గ్రామానికి చెందిన భోటుకు మహేష్ (34) అనే వ్యక్తి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు భరించలేక జీవితం పై విరక్తి చెంది తన నివసిస్తున్న నివాసం లో దూలానికి నైలాన్ తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి భోటుకు లక్ష్మి ఇచ్చిన ఫిర్యాద మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు బోయిన్ పల్లి ఎస్.ఐ తెలిపారు.

చొప్పదండి వార్త



పవర్ లూమ్ కేంద్ర సందర్శన

రామడుగు,ప్రభాతవార్త:



జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మండలం లోని గోపాలరావు పేట శ్రీ ప్రగతి హైస్కూల్ కు చెందిన 5వ తరగతి విద్యార్థులు గోపాల్‌రావు పేట గ్రామంలోని పవర్‌లూమ్ కేంద్రాన్నిశుక్రవారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా వస్త్రాల తయారీ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి, నూలు నుంచి వస్త్రం తయారయ్యే ప్రతి దశను ఆసక్తిగా తిలకించారు.అలాగే, పవర్‌లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న కష్టనష్టాలు, వారి శ్రమ, నైపుణ్యం గురించి తెలుసుకొని వారిపట్ల గౌరవ భావాన్ని పెంపొందించుకున్నారు. ఈ విద్యా విహారం ద్వారా విద్యార్థులు ప్రత్యక్ష అనుభవంతో ఎన్నో కొత్త విషయాలను నేర్చుకొని ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థులు నేరేళ్ల వస్త్రాల తయారు దారులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అజయ్,పద్మ , పద్మశాలి యువజన సంఘం సభ్యులు కొలిపాక కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళపై లైంగిక దాడికి పాల్పడ్డ నలుగురు అరెస్ట్

మల్యాల,ప్రభాతవార్త :



మల్యాల మండలం నూకపల్లి రెండు పడకల సముదాయంలో ఈనెల 3న ఓ మహిళ తనకు తెలిసిన వారి ఇంటికి రాగా ఆమె ని బెదిరించి వీడియో తీసి సామూహిలైంగిక దాడి బెదిరింపులకు పాల్పడినట్లు బాధితురాలు గురువారం మల్యాల పోలీసులకు ఫిర్యాదు చేసింది, ఈ మేరకు కేసు దర్యాప్తు చేసి ఈ దారుణానికి పాల్పడ్డ నలుగురు నిందితులను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు మల్యాల సిఐ రాజకుమార్ విలేకరులకు తెలిపారు. నిందితులలో రాజారంకు చెందిన ఇద్దరు రౌడీషీటర్లు తో పాటు మరో ఇద్దరిలో ఒకరు ధరూరు, రాజారం కు చెందిన వారని సీఐ తెలిపారు. మల్యాల ఎస్ఐ సందీప్ పాల్గొన్నారు.

రంగరావుపల్లిలో ఉచిత వైద్య శిబిరం

గంగాధర,ప్రభాతవార్త:



మండలంలోని రంగారావుపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సన్ రైస్ హాస్పిటల్ సహకారంతో శుక్రవారం రోజున ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి వచ్చిన వారికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. సన్ రైస్ హాస్పిటల్ వారికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి శంకరయ్య,ఉపసర్పంచ్ ద్వావ బహదూర్ రెడ్డి,డాక్టర్స్,వైద్య సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

ఆఖరి బిల్లులకు మోక్షం ఎప్పుడో ?

- ఇంటి నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నా అందని ఆఖరిబిల్లు
- బిల్లుల కోసం లబ్దిదారుల నిరీక్షణ

కోనరావుపేట,ప్రభాతవార్త :



సొంత ఇల్లు అనే కలను సహకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం పేద కుటుంబాలకు ఆశా కిరణంగా మారింది. దశాబ్దాలుగా గుడిసెల్లో, రేకులషెడ్ల లో, తాత్కాలిక నివాసాల్లో జీవిస్తున్న వేలాది కుటుంబాలకు ఈ పథకం ద్వారా శాశ్వత నివాసం పొందుతున్నారు. అయితే ఇండ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత విడుదల కావాల్సిన చివరి విడత బిల్లులు ఆలస్యం కావడంతో లబ్దిదారులు ఆందోళనలకు గురవుతున్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన(పిఎంఏవై) క్రింద ఆర్థిక సహాయం అందిస్తోంది. పట్టణ ప్రాంతాల్లో ఇంటికి 1,50,000 గ్రామీణ ప్రాంతాల్లో 72,000 వరకు కేంద్రం వాటా ఉంది. ఈ నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఖాతాకు కాకుండా నేరుగాలబ్దిదారుల ఖాతాలో జమ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో తుదిబిల్లులు విడుదలలో జాప్యం ఏర్పడిందని అధికారులు అంటున్నారు. దీంతో ఇండ్లు పూర్తి చేసిన లబ్ది దారులు ఆఖరి బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు.మండలంలో మొత్తం 489 ఇండ్లు మంజూరయ్యాయి. అందుకు 318 ఇండ్లు పూర్తయ్యాయి మరికొన్ని మిగతావి వివిధ దశలలో నిర్మాణాలుజరుగుతున్నాయి. అందులో మంది 318 మంది లబ్దిదారులు ఇండ్ల నిర్మాణాన్ని పూర్తయ్యాయి. వీరికి చివరి దశ బిల్లులు విడుదల కావాల్సి ఉంది. అయితే బిల్లులు ఆలస్యంకావడంతో లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి.

బొజ్జము మల్లేశం యాదవ్ రాజన్న గొల్లపల్లి సర్పంచ్

ఇండ్ల నిర్మాణం పూర్తయిబిల్లులు చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయ లోపం కారణంగా ఇబ్బందులకు గురి చేయడం సరికాదు. పెండింగ్ బిల్లులన్నింటిని వెంటనే విడుదల చేయాలి. ఇంకా గ్రామాలలో చాలా మంది అర్హులు ఉన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎల్ 2 ఎల్ 3 కేటగిరీలో నుంచి తొలగించి అర్హులందరికీ రెండో విడత ఇల్లులు మంజూరు చేయాలి. ప్రభుత్వాన్ని కోరారు.

సాంకేతిక కారణాల వల్ల బిల్లులు రాలేదు.

హౌసింగ్ ఏఈ రాజశేఖర్.

రాష్ట్ర వ్యాప్తంగా సాంకేతిక కారణాల వలన ఇందిరమ్మ ఇండ్లకు చివరి బిల్లు ఎవరికి పడలేదు. కేంద్ర రాష్ట్ర రెండు ప్రభుత్వాలు కలిసి ఇవ్వవలసిన ఆఖరి బిల్లులబ్ధిదారులందరికీ త్వరలోనే మంజూరు అవుతాయని అన్నారు.

తల్లిపాల తోనే సంపూర్ణ ఆరోగ్యం

చందుర్తి, ప్రభాతవార్త:



తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని గ్రామ సర్పంచి అసనిపర్తి శోభారాణి అన్నారు. చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ఐసిడిఎస్. అంగన్వాడి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు ముర్రుపాలను పట్టిస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను వైద్య సిబ్బంది గర్భిణీలకు,బాలింతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు గడ్డం జ్యోతి, మాదాసు రమ ,ఆశా కార్యకర్త గడ్డం జ్యోతి, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

తాత్కాలిక ఉద్యోగుల తొలగింపు.. నిలిచిన భూభారతి రిజిస్ట్రేషన్లు....

వేములవాడ రూరల్, ప్రభాతవార్త:

వేములవాడ రూరల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో భూభారతి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ తాత్కాలిక ఉద్యోగుల తొలగింపుతో తీవ్ర ప్రభావం చూపుతోంది. భూభారతి దరఖాస్తుల నమోదుకు నియమించిన తాత్కాలిక ఆపరేటర్లను విధుల నుంచి తొలగించడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన పరిస్థితి నెలకొంది. దీంతో భూ సమస్యల పరిష్కారం కోసం ఆశగా వస్తున్న రైతులు, భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భూభారతి ద్వారా భూ రికార్డుల సవరణ, వారసత్వ నమోదు, మ్యుటేషన్లు, విభజన తదితర సేవలను పొందేందుకు ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు తహసీల్దార్ కార్యాలయానికి వస్తున్నారు. అయితే నమోదుకు అవసరమైన సిబ్బంది లేకపోవడంతో గంటల తరబడి నిరీక్షించినా పనులు పూర్తికాక నిరాశతో వెనుదిరుగుతున్నారు.తాత్కాలిక ఉద్యోగులను తొలగించే ముందు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం అమలులో సిబ్బంది కొరత అడ్డంకిగా మారడం పట్ల రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.భూభారతి రిజిస్ట్రేషన్లు తిరిగి వేగవంతం కావాలంటే వెంటనే తగిన సిబ్బందిని నియమించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను నమోదు చేయాలని రైతులు, భూ యజమానులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. గడువు ముగిసేలోపు ప్రతి దరఖాస్తు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

హర్ ఘర్ తిరంగా ర్యాలీని జయప్రదం చేయండి

బోయిన్ పల్లి మండల బీజేపీ అధ్యక్షులు ఎడపల్లి పరశురాములు

బోయిన్ పల్లి ,ప్రభాతవార్త:



విద్యార్థులు, యువత, మహిళలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జాతీయ ఐక్యత, సమైక్యత మరియు దేశభక్తి స్ఫూర్తిని చాటిచెప్పాలని బిజెపి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురాములు పిలుపునిచ్చారు. జాతీయ జెండా మన గౌరవానికి ప్రతీక..తిరంగా మన జాతీయ ఐక్యతకు ప్రతీక. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేసి దేశభక్తి స్ఫూర్తిని చాటుదాం" అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహాచారి, సీనియర్ నాయకులు గుడి రవీందర్ రెడ్డి, స్తంభంపల్లి గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు మెరుపుల గంగాధర్ గౌడ్, రాజేంద్ర ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు కందారపు వెంకటేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ మోర్చా మండలఅధ్యక్షులు సుంకపాక ప్రభు, సీనియర్ నాయకులు స్వామి కుమార్, సారంపల్లి రాజు, రాచర్ల రాజేశం,రమేశ్, కదిరి నాగరాజు, బోగోజి గంగాధర్ చారి,అమిరిశెట్టి గంగయ్య,కొనుకటి హరీష్,దూస శ్రీకాంత్,వినయ్, బ్రహ్మ ప్రసాద్, సాయికుమార్ గుంటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆరోగ్యశ్రీ దినోత్సవం

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

బోయిన్ పల్లి,ప్రభాతవార్త:



బోయిన్‌పల్లి మండలంలోని కొదురుపాక ఎక్స్‌రోడ్ వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు పుట్టా రవి ఆధ్వర్యంలో ఘనంగా ఆరోగ్యశ్రీ దినోత్సవం నిర్వహించారు. ఆనాడు మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం వల్ల ఆరోగ్యశ్రీ అమలు అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొంకటి రమేష్,జిల్లా నాయకులు చిన్నమనేని పురుషోత్తం,ప్రభాకర్,లక్ష్మణ్ ,రవీందర్, బాబు, సోషల్ మీడియా ఇంచార్జ్ కత్తెరపాక మనోహర్, మల్లారెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.



బిజెపి పార్టీ మండల కార్యదర్శిగా ఎగోలపు గణేష్ గౌడ్

చందుర్తి,ప్రభాతవార్త :



చందుర్తి మండల భారతీయ జనతా పార్టీ మండల కార్యదర్శిగా ఏగోళపు గణేష్ గౌడ్ ను నియమిస్తూ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ శుక్రవారం తెలిపారు. సనుగుల గ్రామ ఏడవ వార్డు సభ్యులుగా పనిచేస్తున్న గణేష్ గౌడ్ పార్టీలో మరుకైన నాయకుడిగా పని చేస్తుండగా అధిష్టానం గణేష్ ను గుర్తించి ఈ పదవిని కట్టబెట్టింది. ఈ సందర్భంగా గణేష్ గౌడ్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్, వేములవాడ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి చెన్నమనేని వికాసరావు. జిల్లా పార్టీ అధ్యక్షులు రెడ్డబోయిన గోపి . జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. చందుర్తి మండలం లో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ అభ్యర్థి చెన్నమనేని వికాసరావు విజయానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తామన్నారు. నూతనంగా మండల కార్యదర్శిగా నియామకమైన గణేష్‌గౌడ్ ను మండల పార్టీ కార్యవర్గం సన్మానించింది.

జెడ్పీ .హెచ్.ఎస్ మల్లాపూర్ లో ఘనంగా బోనాల పండుగ

బోయిన్‌పల్లి,ప్రభాతవార్త :



ఆషాడ మాసంలో తెలంగాణ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో, సంతోషంగా జరుపుకునే పండుగ బోనాల పండుగను జడ్పీ.హెచ్.ఎస్ మల్లాపూర్ పాఠశాలలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. చదువును ప్రసాదించి చల్లంగా చూడాలని వేడుకుంటూ పోతురాజు వేషధారణలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా మల్లాపూర్ సర్పంచ్ ఏ.వనితానాగరాజు మాట్లాడుతూ ఆషాడంలో అమ్మ వారికి భక్తిశ్రద్ధలతో, ప్రేమానురాగాలతో తమకు ఇష్టమైన దేవతలకు సమర్పించే నైవేద్యమే బోనం అని, అంటువ్యాధులు ప్రబలకుండా మనందరి ని అమ్మవారు రక్షించాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు రామారావు, టాపస్ జిల్లా అధ్యక్షులు గసికంటి శ్రీనివాస్, జీవన్ సాయి,కుమార్,శ్రీనివాస్,రవళి,విజయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీఎం శ్రీ ఎంపీపీ పాఠశాలలో ముందస్తు బోనాల సంబరాలు

కోనరావుపేట,ప్రభాతవార్త:



పీఎం శ్రీ ఎంపీపీ పాఠశాలలో ముందస్తు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలో బాలికలు అందంగా ముస్తాబై బోనాలు నెత్తిన పెట్టుకొని పాఠశాలకు చేరుకున్నారు. బాలురు పోతురాజు వేషధారణలతో సందడి చేశారు. పాఠశాల ఆవరణ మొత్తం భక్తి, సాంప్రదాయ శోభతో కళకళలాడింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మస్కూరి కాశీరాం, ప్రధానో పాధ్యాయులు మదన్ లాల్ ఉపాధ్యాయులు విజయ్ కుమార్, భాస్కర్, రాము,వెంకటేష్,సంజీవ్,శృతి, రాధ విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

అధికారులు ప్రజలకు జవాబుదారీగా పని చేయాలి

ప్రజల అవసరాలకు అనుగుణంగా శాఖల వారీగా ప్రణాళికలు రూపొందించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని ప్రభాత వార్త :





ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు జవాబుదారీగా పని చేయాలని అదేవిధంగా మండలంలో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు పూర్తి స్థాయిలో చేరేలా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.శుక్రవారం మంథని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వ్యవసాయం, వైద్యం, విద్య, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, ఐసీడీఎస్, విద్యుత్, ఉద్యానవనం, రవాణా, నీటిపారుదల, ఆర్ అండ్ బీ తదితర శాఖల అమలు చేస్తున్న కార్యక్రమాల పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ వీబీజీ-రామ్‌జీ పథకం కింద చేపడుతున్న జలసిరి కార్యక్రమం, ఇంకుడు గుంతలు, పంటకుంటలు, ఇతర సహజ వనరుల అభివృద్ధి పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి గ్రామాలకు దీర్ఘకాలిక ప్రయో జనం కలిగేలా చర్యలు తీసు కోవాలని సూచించారు. వ్యవ సాయ రంగంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, రైతులకు క్షేత్రస్థాయిలో సాం కేతిక సలహాలు అందిం చాలని తెలిపారు. యూరియా పం పిణీ పారదర్శకంగా జరిగేలా పర్యవేక్షించడంతో పాటు సేంద్రియ సాగు విధానాలపై రైతులను మరింతగా ప్రోత్స హించాలని సూచించారు. మిషన్ భగీరథ పరిధిలో నీటి సరఫరా వ్యవస్థలో ఉన్న సమస్యలను గ్రామాల వారీగా గుర్తించి, శాశ్వత పరిష్కారాల కోసం సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా ఎక్కడా నిలిచిపోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ప్రభుత్వ వైద్య సేవలపైప్రత్యేక దృష్టి సారించాలని, ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రతి వైద్యాధికారికి ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

ఆర్ జి త్రీ, జిఎం

రామగిరి ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు.80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ సంబంధిత అధికారులతో శుక్రవారం జీ.యం కార్యాలయం నందు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఆగస్టు 15న నిర్వహించే 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జి.ఎం కార్యాలయాల ఆవరణ లో ఘనంగా నిర్వహించనున్నట్లు వారుతెలిపారు.మొదట జాతీయ జండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బందిచే గౌరవ వందనం అనంతరం ఏరియా నుండి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమము, తదువరి పాఠశాల విధార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ తెలిపారు.వేడుకలకు వచ్చే వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఏరియా అధికారులకు సూచించారు. అలాగే ఉద్యోగులు, వారి



కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతమయ్యేలా చూడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్పోటుజియంలు బండి సత్య నారాయణ, యం. రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.శంకర్, విభాగాధిపతులు రాజేంద్ర కుమార్, బి.టి. మురళీ కృష్ణ, కాశీ విశ్వేశ్వర రావు, బి.సుదర్శనం, సి.జె.సురేఖ, అప్సర్ పషా, రాజేశ్వరి, శ్యామల, మేఘన, జ్ఞాన సంబంధన్, డి వై పి యం వంశీధర్, వివిధ గనుల సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం నిషేధం.. గ్రామపంచాయతీ ఏకగ్రీవ తీర్మానం

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామాన్ని మద్యం రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా మద్యం నిషేధ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానాన్ని శుక్రవారం మంథని ఆర్‌డీఓ, ఎక్సైజ్ శాఖ అధికారులకు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు అందజేశారు.గ్రామంలో మద్యం సేవించడం, విక్రయించడం వల్ల కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, యువత భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతోందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజల ఆకాంక్ష మేరకు గ్రామపంచాయతీ సమావేశంలో మద్యం నిషేధంపై ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.గ్రామపంచాయతీ తీర్మానం ప్రకారం ఆగస్టు 15, 2026 నుంచి ఎక్లాస్‌పూర్ గ్రామంలో మద్యం నిషేధం పూర్తిస్థాయిలో అమల్లోకి రానుంది. గ్రామంలో ఎవరైనా మద్యం విక్రయించినా, అక్రమంగా నిల్వ చేసినా లేదా సరఫరా చేసినా వారి మీద ఎక్సైజ్, పోలీసు శాఖల సహకారంతో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తీర్మానంలో పేర్కొన్నారు.గ్రామాన్ని మత్తు పదార్థాల రహితంగా, శాంతియుతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి గ్రామస్థుడు సహకరించాలని గ్రామపంచాయతీ ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, బొడ్డు రజిత శ్రీనివాస్, ఉపసర్పంచ్ అప్పల పర్వతాలు,వార్డు సభ్యులు, పంచిక దేవేందర్,గుడిమల్ల తిరుపతి, బర్ల రజిత సురేందర్, జంజర్ల శశికల ప్రభుదాస్, గంట ప్రశాంత్ గ్రామస్థులు సుమన్ నితీష్ పాల్గొన్నారు.

తల్లి పాలతో బిడ్డకు ఎంతో మేలు

ముత్తారం, ప్రభాతవార్త:

తల్లి పాలతో బిడ్డకు ఎంతో మేలు చేకూరుతుందని సర్పంచ్ నక్క రాజేశ్వరీ రాజయ్య అన్నారు. ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లిలో గల అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రు పాలు తప్పక పట్టించాలని, నిర్దేశిత వయస్సు వచ్చే వరకు తల్లి పాలు పట్టించడం ద్వారా పిల్లల సమగ్ర ఎదుగుదలకు దోహద పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అల్లం రమ, రమ, గొర్ల తిరుమల, కార్యదర్శి బద్రి వైద్య, ఉప సర్పంచ్ కారుకూరి సతీష్, వార్డు మెంబర్లు పి.రాజేందర్, పి.సౌందరయ్య, ఆర్.లక్షి ్మ, ఎం.రాజేశ్వరీ, ఎ.రమేష్ తదితరులున్నారు.



మంథని వార్త



సత్యనారాయణ గౌడ్ కుటుంబానికి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త:



అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో గుండెకు సంబంధించిన చికిత్స పొందుతూ గురువారం ఉదయం కన్నుమూసిన మంథనికి చెందిన మాచిడి సత్యనారాయణ గౌడ్ కుటుంభానికి మంత్రి శ్రీధర్ బాబు అండగా నిలిచారు. సత్యనారాయణ గౌడ్ ఆరోగ్యంతో హైదరాబాదు లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఏ రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తి అనే భేదం చూడకుండా వారి చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.3 లక్షల ఎల్ఓసి మంజూరు చేయించారు.అంతేకాకుండా, ఆస్పత్రి సహాయకులు మహేందర్ నాథ్ యాదవ్ ద్వారా సత్యనారాయణ గౌడ్ ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు.దురదృష్టవశాత్తూ చికిత్స పొందుతూ సత్యనారాయణ గౌడ్ మృతి చెందడంతో, ఈ విషాద వార్త తెలుసుకున్న మంత్రి శ్రీధర్ బాబు నిమ్స్ ఆస్పత్రికి చేరుకుని వారి పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యం చెప్పారు.నిమ్స్ ఆసుపత్రి నుండి మంథనికి పార్థివ దేహాన్ని తరలించడానికి మంత్రి శ్రీధర్ బాబు ఉచిత అంబులెన్స్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసి పంపించారు.ఈ సందర్భంగా మంత్రి మానవతా దృక్పథాన్ని, ప్రజల పట్ల ఆయన చూపుతున్న ఆప్యాయతను కుటుంబ సభ్యులు, స్థానికులు అభినందించారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్

మంథని రూరల్ ప్రభాతవార్త:



ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర) మంథనిలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో గడ్డి, పిచ్చి మొక్కలు పెరగడంతో పాములు, తేళ్లు సంచరిస్తూ విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ఆవరణలో పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. పరిశుభ్రమైన కళాశాల వాతావరణం విద్యార్థుల ఆరోగ్యానికి, భద్రతకు ఎంతో అవసరమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు తమ పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కోట ఉష, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

నేతన్నల శ్రమకు గుర్తింపే చేనేత దినోత్సవం

గొల్లపల్లి, ఆగస్టు 7 (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత చిత్రపటానికి పద్మశాలి సంఘం నాయకులు పూలమాలలు వేశారు.పద్మశాలి సంఘం అధ్యక్షుడు అంకం భూమయ్య మాట్లాడుతూ.. 1905 ఆగస్టు 7న కోల్‌కతాలో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమానికి గుర్తుగా ప్రతి ఏటా ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. విదేశీ వస్త్రాలను బహిష్కరించి, స్వదేశీ చేనేత వస్త్రాలను ప్రోత్సహించడమే ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశమన్నారు.చేనేత కార్మికుల కష్టాన్ని, వారి అద్భుతమైన నైపుణ్యాన్ని గుర్తించి గౌరవించడంతో పాటు దేశ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటంలో నేతన్నలు చేస్తున్న సేవలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. చేనేత రంగాన్ని బలోపేతం చేసి, చేనేత ఉత్పత్తులను ప్రజలు ఆదరించడం ద్వారా నేత కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు.కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చౌటపల్లి తిరుపతి, ఉపాధ్యక్షుడు గాజంగి హనుమాన్లు, సహాయ కార్యదర్శి చౌటపెల్లి రఘునందన్, కోశాధికారి అంకం లక్ష్మీనారాయణ, సభ్యులు తిరుపతి, లక్ష్మణ్, లింబాద్రి, సత్తయ్య, శంకర్, ఇమాకర్, సాంబయ్య, వీరస్వామి, రాజు, లక్ష్మీనారాయణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది

గొల్లపల్లి, ఆగస్టు 7 (ప్రభాతవార్త):



తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచి ఆరోగ్యంగా ఎదగడానికి దోహదపడతాయని స్థానిక సర్పంచ్ నల్ల నీరజ సతీష్‌రెడ్డి అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు అందించడం ఎంతో ముఖ్యమన్నారు. తల్లిపాలు బిడ్డకు అవసరమైన పోషకాలను అందించడంతో పాటు అనేక రకాల అనారోగ్యాల నుంచి రక్షణ కల్పిస్తాయని తెలిపారు. తల్లిపాలు తాగిన పిల్లలు ఆరోగ్యంగా ఎదిగి, జీవితాంతం మెరుగైన ఆరోగ్యాన్ని పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి వారంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు అంగన్వాడీ సూపర్‌వైజర్ జానకి తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యత, శిశువుకు కలిగే ప్రయోజనాలపై బాలింతలకు అవగాహన కల్పించారు. శిశువుకు తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలను కొనసాగించాలని సూచించారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు భోజనపు అనంతలక్ష్మి, చెన్నాడి హరిప్రియ, బొండ్ల పద్మ, నక్క విజయ, కనుకుట్ల జలజ, జనువ జమున, ఏ ఎన్ ఎం లు రజిత, లావణ్యతో పాటు ఆయాలు పాల్గొన్నారు.

అనాథలైన చిన్నారులకు ఎన్ఆర్ఐ భోజేందర్ రెడ్డి

ఆర్థిక సాయంరూ.10 వేల నగదు అందజేత

దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి

గొల్లపల్లి,ప్రభాతవార్త



గొల్లపల్లి మండలంలోని రాపల్లి గ్రామానికి చెందిన కల్లేపల్లి మహేష్, గౌతమి దంపతులు తొమ్మిది నెలల వ్యవధిలోనే మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. సుమారు 35 ఏళ్ల వయస్సు కలిగిన ఈ దంపతుల మరణంతో వారి ముగ్గురు చిన్నారులు అనాథలుగా మారడం గ్రామస్థులను కలచివేసింది.వారికి హర్షిత (15), రిషి (13), రోహన్ (10) అనే ముగ్గురు సంతానం ఉన్నారు. ప్రస్తుతం చిన్నారుల సంరక్షణ బాధ్యతలను వారి అమ్మమ్మ చూసుకుంటున్నారు. ఉండేందుకు సొంత ఇల్లు కూడా లేకపోవడంతో అమ్మమ్మతో కలిసి గుడిసెలోనే జీవనం సాగిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న సామాజిక సేవకుడు, ఎన్ఆర్ఐ ఎడమల భోజేందర్ రెడ్డి చిన్నారుల కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్నారు. చిన్నారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తక్షణ సాయంగా రూ.10 వేల నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చా రు. ఈ సందర్భంగా చిన్నా రుల దయనీయ పరిస్థితిని చూసిన పలువురు గ్రామ స్థులు, సేవా సంస్థలు, దాతలు ముందుకు వచ్చి వారి విద్య, పోషణ, నివాసం కోసం తోచిన విధంగా ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శంకరాపేట గ్రామ ఉపసర్పంచ్ గుర్రం రంజిత్ రెడ్డి, యువ నాయకుడు అవారి చందు, సామాజిక సేవకులు చౌటపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాల ఈ కేవైసీ ప్రక్రియ పరిశీలన

పెగడపల్లి, ప్రభాతవార్త: పెగడపల్లి మండల కేంద్రంలో సెర్ప్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యుల ఎన్ఆర్ఎల్ఎం లోకోస్ అప్లికేషన్‌లో ఈ కేవైసీ నవీకరణ ప్రక్రియను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఏపీఎం ఓదెల గంగాధర్ శుక్రవారం పరిశీలిం చారు.ఈ సందర్భంగా ఈ కేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సీసీలు, వీఓఏలు కు పలు సూచనలు చేశారు. సభ్యుల వివరాలను నిర్దేశిత గడువులోగా నవీకరించి ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం అంబాల రవివర్మ, సీసీలు గుర్రం తిరుపతి, మెరుగు శశికుమార్, పిట్టల స్వామి, తడగొండ యేసుమణి, వీఓఏలు పాల్గొన్నారు.



నామపూర్‌లో గ్రామ సభ

పెగడపల్లి, ప్రభాతవార్త: పెగడపల్లి మండలం నామపూర్ గ్రామ పంచాయతీ కార్యాల యంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి చిర్ర రజిత రమణాకర్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక గ్రామసభ శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రజితరమణాకర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజల సూచనల మేరకు అవసరమైన పనులకు నిధులు కేటాయించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ గ్రామసభలో ఉప సర్పంచ్ ఎలగందుల విష్ణు, పంచాయతీ కార్యదర్శి చింతల లావణ్య, వార్డు సభ్యులు లెంకల రజితగంగరాజు, గుమ్మడి స్వప్నప్రేమ్ సాగర్, కొడిమ్యాల అర్చన ఆంజనేయులు, బొజ్జ లత, జాగిరి సంతోష్, ఆడెపు శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు దేవేంద్ర, రాధా, చంద్రకళ, ఆశా వర్కర్లు స్వప్న, లత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలం రాజారంపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు, బోనాల పండుగ ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపే తల్లిపాలు అందించడం వల్ల అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. రెండు నుంచి ఐదు సంవత్సరాల వయస్సు గల చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపించడం ద్వారా వారికి పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన ఆహారం, పాలు అందించి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తోడ్పడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏగుర్ల మహేందర్, అంగన్వాడి టీచర్ లక్ష్మి, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌ను పరామర్శించిన నాయకులు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరుకంటి రాజేశ్వరరావు ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా శుక్రవారం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.పరామర్శించిన వారిలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు మాదారపు కరుణాకర్ రావు, సర్పంచులు కాసెట్టి వీరేశం, రాచకొండ ఆనంద్, నాయకులు ఉప్పులంచ లక్ష్మణ్, రమణాకర్, కుంటాల శ్రీనివాస్, ముంజ మధుకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎండోమెంట్ ధార్మిక సెల్ ఆధ్వర్యంలో రవీందర్‌కు సన్మానం

ధర్మపురి,ప్రభాతవార్త.

జాతీయస్థాయి జర్నలిస్టు ఫోటో కాంపిటీషన్‌లో ఉత్తమ ఫోటో జర్నలిస్టుగా అవార్డు అందుకున్న ధర్మపురికి చెందిన వడ్లూరి రవీందర్ ను బీజేపీ ధార్మిక సెల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవీందర్ ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ధార్మిక సెల్ బాధ్యులు పిల్లి శ్రీనివాస్, కొత్తపల్లి కిషన్, ముత్యపు రాధిక, మరియాల అనూష, దివిటి శ్రీకాంత్, కలకోట రాజేష్, ముత్యపు రమేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



డేటా నాణ్యత, ఖచ్చితత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలి

జనగణన సంచాలకులు భారతి హొళికేరి

కాలపట్టికను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించరాదు



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: డేటా నాణ్యత, ఖచ్చితత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని జనగణన సంచాలకులు భారతి హొళికేరి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీపై అన్ని జిల్లాల కలెక్టర్లతో దృశ్యమాధ్యమ సమావేశం నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ పెద్దపల్లి నుంచి అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనగణన సంచాలకులు భారతి హొళికేరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా ప్రతి జిల్లాకు ప్రత్యేక జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ రూపొందిస్తున్నామని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లకు ప్రత్యేక హ్యాండ్‌బుక్‌లు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా జనగణన హ్యాండ్‌బుక్‌లో జనాభా, సామాజిక, ఆర్థిక, పరిపాలనా, మౌలిక వసతులకు సంబంధించిన సమగ్ర సమాచారం పొందుపరుస్తామని, భవిష్యత్ ప్రభుత్వ విధానాల రూపకల్పన, అభివృద్ధి ప్రణాళికలు, పరిశోధనలు, జనగణన విశ్లేషణలకు ఇది ప్రధాన ఆధార పత్రంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి శాఖ నుంచి అన్ని రకాల సమాచారాన్ని సేకరించి, రెవెన్యూ గ్రామం, పట్టణ స్థాయి వరకు పూర్తి వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. 2025 డిసెంబర్ 31 నాటికి అందుబాటులో ఉన్న సౌకర్యాలు, మౌలిక వసతులు, శాఖల సమాచారాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. గృహాల జాబితా సేకరణ అనంతరం జనాభా గణాంకాలను జాతీయ స్థాయిలో విశ్లేషించి అధికారికంగా ప్రచురిస్తారని తెలిపారు. జిల్లా జనగణన హ్యాండ్‌బుక్‌లో పొందుపరిచే ప్రతి సమాచారం సంబంధిత శాఖల అధికారిక నమోదుల ఆధారంగా మాత్రమే ఉండాలని, సమాచారం సంపూర్ణంగా, ఖచ్చితంగా, ఏకరూపంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆగస్టు 10 నుంచి 21 వరకు సమాచార సేకరణ చేపట్టాలని, జిల్లా స్థాయిలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, ప్రతి శాఖకు బాధ్యతలు కేటాయించాలని ఆదేశించారు. శాఖల వారీగా నోడల్ అధికారులను నియమించి, అవసరమైన నమూనా పట్టికలను ముందుగానే అందించాలని, అన్ని శాఖలు ఒకే నిర్ధారిత తేదీని ప్రామాణికంగా తీసుకొని సమాచారాన్ని అందించాలని సూచించారు. అధికారికంగా ధృవీకరించిన పూర్తి సమాచారాన్ని మాత్రమే ఉపయోగించాలని, అన్ని శాఖల్లో గణాంకాల ఏకరూపతను పాటించాలని తెలిపారు. ఆగస్టు 22 నుంచి సెప్టెంబర్ 8 వరకు సమాచార నమోదు, పరస్పర పరిశీలన చేపట్టాలని సూచించారు. ప్రతి పట్టికను సంబంధిత శాఖాధికారి, జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ విభాగం రెండుసార్లు పరిశీలించాలని, ప్రతికూల విలువలు, ఖాళీ గడులు, పునరావృత నమోదులు లేకుండా చూడాలని, మొత్తాలు, ఉపమొత్తాలు సరిగా ఉండేలా ధృవీకరించాలని తెలిపారు. గత జనగణన గణాంకాలు, ప్రస్తుత శాఖల సమాచారాన్ని పోల్చి అసాధారణ వ్యత్యాసాలు ఉంటే వాటికి కారణాలు నమోదు చేయాలని సూచించారు. నిర్దేశించిన నమూనా పట్టికలను మాత్రమే ఉపయోగించాలని, టైపింగ్ పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని, పదాల అక్షరక్రమంలో ఏకరూపత పాటించాలని, గ్రామాల పేర్ల అధికారిక రెవెన్యూ నమోదుల ప్రకారమే నమోదు చేయాలని, సంకేత సంఖ్యల్లో ఎలాంటి మార్పులు చేయరాదని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 8లోపు జిల్లా సమగ్ర పరిచయాన్ని సిద్ధం చేయాలని తెలిపారు. ఇందులో జిల్లా పరిచయం, భౌగోళిక స్థితి, పరిపాలనా నిర్మాణం, ఆర్థిక కార్యకలాపాలు, సామాజిక పరిస్థితులు, విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు, అభివృద్ధి సూచికలు, జిల్లాకు సంబంధించిన ప్రత్యేక విశేషాలను పొందుపరచాలని సూచించారు. సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు సమాచార ధృవీకరణ నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి పట్టికలో అన్ని గడులు పూర్తిగా నింపబడ్డాయా, మొత్తాలు సరిగా ఉన్నాయా, శాఖల మధ్య గణాంకాల్లో వ్యత్యాసాలున్నాయా, వివరణాత్మక సమాచారం గణాంకాలకు అనుగుణంగా ఉందా, తేదీలు సరిగ్గా నమోదయ్యాయా, అధికారిక ఉత్తర్వుల ఆధారంగా వివరాలు నమోదు చేశారా, పటాల అనుసంధానం సక్రమంగా ఉందా అనే అంశాలను బాధ్యతాధికారులు తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. ప్రతి సమాచారం ప్రామాణికమైనది, ఖచ్చితమైనది, తాజాదైనది, సంపూర్ణమైనది, ఏకరూపమైనది అనే ఐదు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని సూచించారు. ప్రతి దశ పూర్తైన తర్వాత అంతర్గత నాణ్యత తనిఖీ నిర్వహించాలని, ప్రతి సవరణకు సంబంధించిన ఆధార పత్రాలను భద్రపరచాలని, అన్ని అభ్యంతరాలను పరిష్కరించి బాధ్యతాధికారి ధృవీకరణ అనంతరం మాత్రమే జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ పార్ట్‌ఎను రాష్ట్ర జనగణన కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ జనగణన సంచాలకులు ఇచ్చిన అన్ని సూచనలను జిల్లాలో కచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. సంబంధిత శాఖల నుంచి నిర్ణీత నమూనాలో సమాచారం సేకరించి, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పరిశీలించి, నిర్ణీత కాలపట్టిక ప్రకారం జిల్లా జనగణన హ్యాండ్‌బుక్‌కు సంబంధించిన పూర్తి వివరాలను పోర్టల్ ద్వారా రాష్ట్ర జనగణన కార్యాలయానికి గడువులోపు సమర్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పవిత్ర, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళింది, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కల్పన, జిల్లా ఉపాధి అధికారి రాజశేఖర్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, రోడ్లుభవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ భావ్ సింగ్, సి సెక్షన్ పర్యవేక్షకులు ధీరజ్ తోపాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఎల్లంపల్లికి ఉరకలెత్తుతున్న వరద

పూర్తి స్థాయికి చేరువలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు

17.34 టీఎంసీలకు పెరిగిన నీటి నిల్వ..

12,887 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో, అదే స్థాయిలో విడుదల

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఎగువ గోదావరి పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాల ప్రభావం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుపై స్పష్టంగా కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా క్రమంగా పెరుగుతున్న వరద ప్రవాహంతో ప్రాజెక్టులోకి భారీగా నీరు చేరుతోంది. దీంతో ప్రాజెక్టు నీటిమట్టం పూర్తి స్థాయికి చేరువలోకి రావడంతో నీటిపారుదల శాఖ అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. వరద ప్రవాహం కొనసాగుతున్న నేపథ్యంలో దిగువ ప్రాంతాల పరిస్థితిపై కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు వెల్లడించారు. శుక్రవారం విడుదల చేసిన అధికారిక వివరాల ప్రకారం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థం 20.17 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 17.34 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పూర్తి నీటిమట్టం 148.00 మీటర్లు కాగా, ప్రస్తుతం 146.98 మీటర్ల నీటిమట్టం నమోదైంది. ప్రాజెక్టు పూర్తి స్థాయికి చేరువలో ఉండటంతో నీటి మట్టంలో వచ్చే ప్రతి మార్పును అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు.

ఇన్‌ఫ్లో-అవుట్‌ఫ్లో సమతుల్యం

ప్రస్తుతం ప్రాజెక్టులోకి 12,887 క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తుండగా, అదే స్థాయిలో 12,887 క్యూసెక్కుల నీటిని గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్నారు. ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో సమానంగా కొనసాగించడం ద్వారా ప్రాజెక్టు నీటిమట్టాన్ని నియంత్రణలో ఉంచుతున్నట్లు అధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాల తీవ్రతను బట్టి అవసరమైతే నీటి విడుదలలో మార్పులు చేసే అవకాశముందని పేర్కొన్నారు.

వర్షాలపై అధికారుల నిరంతర నిఘా

మహారాష్ట్ర, ఉత్తర తెలంగాణ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరిలో వరద ప్రవాహం కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఎగువ నుంచి వచ్చే నీటి పరిమాణాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రాజెక్టు నిర్వహణ చేపడుతున్నామని వివరించారు. వర్షాలు ఇదే విధంగా కొనసాగితే ఇన్‌ఫ్లో మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

రైతులకు ప్రయోజనం.. నీటి భద్రతకు ఊరట

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో నిల్వలు పెరగడం వల్ల ఉమ్మడి కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, మంచిర్యాలతో పాటు ఆయకట్టు ప్రాంత రైతులకు సాగునీటి పరంగా ఊరట లభించనుంది. రాబోయే యాసంగి, వేసవి అవసరాలకు కూడా నీటి లభ్యత మెరుగుపడే అవకాశాలు ఉన్నాయని నీటిపారుదల శాఖ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రాజెక్టులో నీటి నిల్వలు ఆశాజనకంగా ఉండటంతో సాగునీటి నిర్వహణ మరింత సులభతరం కానుంది.

అప్రమత్తంగా ఉండాలని సూచన

ప్రాజెక్టు నుంచి ప్రస్తుతం నియంత్రిత స్థాయిలోనే నీటిని విడుదల చేస్తున్నప్పటికీ, వరద ప్రవాహం పెరిగే పరిస్థితులు తలెత్తితే విడుదల పరిమాణాన్ని పెంచే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. గోదావరి దిగువ పరివాహక ప్రాంతాల ప్రజలు, మత్స్యకారులు, నదీ తీర ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారుల హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

ఆరుతడి పంటలతో అధిక లాభాలు

ప్రత్యామ్నాయ పంటల సాగుతోనే రైతులకు భరోసా

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,..

ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, యువజన సేవల శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి సాగును మరింత విస్తరించవద్దు.. ..

ఆగస్టు 15 నుంచి 1.05 కోట్ల కుటుంబాలకు తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

గత ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు... ప్రస్తుతం 16 లక్షలకు పైగా కొత్త కార్డుల మంజూరు

మండల ప్రజావాణిని ప్రతి వారం తప్పనిసరిగా నిర్వహించి ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలి

వనమహోత్సవం, చేయూత పెన్షన్లు, యూనిఫాం కుట్టు పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రాష్ట్రంలో రానున్న రోజుల్లో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశాలు ఉన్నందున రైతులను నీటి అవసరం అధికంగా ఉండే వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, యువజన సేవల శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ పరిస్థితులు, వ్యవసాయం, మండల ప్రజావాణి, వనమహోత్సవం, రేషన్ కార్డుల పంపిణీ, చేయూత పెన్షన్లు, పాఠశాల యూనిఫాంల కుట్టు పనుల పురోగతిని సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనాల ప్రకారం రానున్న నెలల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటల సాగును విస్తరించకుండా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లని సూచించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను చూసి రైతులు వరి సాగును పెంచే అవకాశం ఉందని, అలాంటి పరిస్థితి భవిష్యత్తులో రైతులకు నష్టాన్ని కలిగించే అవకాశం ఉన్నందున ప్రతి రైతుకు స్పష్టమైన సందేశం చేరేలా వ్యవసాయ అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ప్రస్తుతం సాగునీటి విడుదలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, మరో 15 రోజుల పాటు అన్ని ప్రధాన ప్రాజెక్టుల నీటి మట్టాలను సమీక్షించిన అనంతరం పరిస్థితులకు అనుగుణంగా సాగునీటి విడుదలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కృష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లోకి వస్తున్న నీటి ప్రవాహాలను బట్టి అందుబాటులో ఉన్న ప్రతి జల వనరును నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అన్ని నీటిపారుదల ప్రాజెక్టుల నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డుల జారీ జరగలేదని, ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం పేద కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 16 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందని చెప్పారు. రాష్ట్రంలోని 1.05 కోట్ల రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ ఆగస్టు 15వ తేదీ నుంచి తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని పకడ్బందీగా నిర్వహించి అర్హులైన ప్రతి కుటుంబానికి సకాలంలో అందేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. మాట్లాడుతూ ప్రతి జిల్లాలో పంటల వైవిధ్యీకరణ కార్యాచరణ ప్రణాళికను యథావిధిగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన అన్ని రకాల విత్తనాలను రైతులకు ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 99,81,167 ఎకరాల్లో వివిధ పంటల సాగు జరిగిందని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఆగస్టు 15 తర్వాత వర్షపాతం మరింత తగ్గే అవకాశమున్నందున ప్రతి జిల్లాలో సాగునీటి సలహా సమావేశాలు నిర్వహించి నీటి లభ్యత ఆధారంగా సాగు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో భవిష్యత్తులో విద్యుత్ సరఫరాపైనా ప్రభావం ఉండే అవకాశమున్నందున నీటి వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, వరి సాగును మరింత పెంచవద్దని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 35 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగిందని, అది మరింత పెరగకుండా ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని ఆదేశించారు.

పెద్దపల్లిలో ప్రజల ఆరోగ్యంతో చెలగాటం

మయూరి రెస్టారెంట్, బార్‌పై తీవ్ర ఆగ్రహం

కౌంటర్ వద్ద ముక్కలు చూపిస్తూ నిర్వాహకులను నిలదీసిన కస్టమర్లు

ఫిర్యాదు చేసినా పట్టించుకోని ఫుడ్ సేఫ్టీ అధికారులు

స్థానికుల ఆగ్రహం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార భద్రతా ప్రమాణాలు ఏ స్థాయిలో దిగజారాయో చెప్పడానికి పెద్దపల్లి పట్టణంలో శుక్రవారం చోటుచేసుకున్న ఘటనే నిదర్శనం. స్థానిక మయూరి రెస్టారెంట్‌లో భోజనానికి వెళ్లిన వినియోగదారులకు కుళ్ళిపోయి దుర్వాసన వస్తున్న చికెన్ బిర్యానీని వడ్డించడం తీవ్ర కలకలం రేపింది.ఘటన వివరాల్లోకి వెళితే.. 8 ఇన్‌లైన్ కాలనీకి చెందిన బుక్ లోతు రవికుమార్, నాయి కోటి నరేష్ అనే ఇద్దరు యువకులు మధ్యాహ్నం వేళ భోజనం కోసం సదరు రెస్టారెంట్‌కు వెళ్లి రెండు చికెన్ బిర్యానీలు ఆర్డర్ చేశారు. అయితే, వారికి వడ్డించిన బిర్యానీలోని చికెన్ ముక్కల నుంచి తీవ్రమైన దుర్వాసన రావడంతో వారు తినలేకపోయారు. వెంటనే ఆ ముక్కలను హోటల్ కౌంటర్ వద్దకు పట్టుకెళ్లి, “ఈ చికెన్ ముక్కలను మీరే వాసన చూసి చెప్పండి“ అంటూ హోటల్ సిబ్బందిని, నిర్వాహకులను కడిగిపారేశారు.ఈ విషాదకర పరిస్థితిపై జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ కమిషనర్‌లకు బాధితులు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయగా.. అధికారులు నిరక్ష్యంగా వ్యవహరించడం మరింత వివాదాస్పదమైంది. క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలించాల్సిన అధికారులు “వాట్సాప్‌లో ఫోటోలు పంపండి, తర్వాత చూస్తాం“ అంటూ బాధ్యతారాహిత్యంగా సమాధానమిచ్చినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఇలాంటి రెస్టారెంట్లపై తక్షణమే ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించి, కలుషిత ఆహారాన్ని విక్రయిస్తున్న హోటల్ సీజ్ చేయాలని స్థానికులు, వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

నూతనంగా ఎన్నికైన సింగిల్ విండో డైరెక్టర్లకు ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణంలో నూతనంగా ఎన్నికైన సింగిల్ విండో డైరెక్టర్లుగా బొజ్జ రాయ మల్లయ్య,బుర్ర నర్సయ్య, పల్నాటి రవి,దేవరబోయిన కనకయ్య లకు పెద్దాపూర్ గ్రామ పాలకవర్గం సభ్యులు శుభాకాంక్షలు తెలిపి,శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్, ఉపసర్పంచ్ జెకె యాదవ్,వార్డు సభ్యులు తీగల అశోక్ గౌడ్,కల్లేపల్లి మహేందర్,కల్లేపల్లి స్వామి, బుర్ర మహేష్ గౌడ్,ఎండి.ఫరూక్,సంకేంద్ల చంద్రమోళి,బైరిమల్లయ్య, గుండు చంద్రమోళి,గోపాల్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నాలాల ఆక్రమణలు తొలగించాల్సిందే

మేయర్ మహంకాళి స్వామి

గోదావరిఖని, ప్రభాతవార్త: నాలాలు, డ్రైనేజీలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతమాత్రం ఉపేక్షి ంచేది లేదని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి హెచ్చరించారు. నాలాలపై నిర్మాణాల కారణంగా మురుగు, వరద నీరు సాఫీగా ప్రవహించక ఇళ్లలోకి చేరుతున్న పరిస్థితులు నెలకొంటున్నాయని తెలిపారు. ప్రజలు నగరపాలక సంస్థకు సహకరించి నాలాలపై చేపట్టిన అక్రమ నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని సూచించారు.కాలువల్లో పూడిక తొలగింపువార్డు సందర్శనలో భాగంగా శుక్రవారం మూడో డివిజన్‌లోని ప్రశాంత్‌నగర్, వినాయక్‌నగర్ ప్రాంతాల్లో మేయర్ మహంకాళి స్వామి స్థానిక కార్పొరేటర్ వడ్లూరి రవితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్‌లో పారిశుద్ధ్య ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించడంతోపాటు రహదారులకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు, పిచ్చి మొక్కలు, పొదలను తొలగించే పనులను చేపట్టారు. పారిశుద్ధ్య పనులను మేయర్ స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

కేంద్ర బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనపై పోరాడాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

ఆగస్టు 10 నుంచి 13 వరకు జిల్లాలో ప్రజా చైతన్య యాత్ర

సీపీఐ జిల్లా కార్యాలయంలో గోడ ప్రతుల ఆవిష్కరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కేంద్రంలోని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలపై ప్రజలు ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో ఆగస్టు 10 నుండి 13 వరకు పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న ‘ప్రజా చైతన్య యాత్ర’కు సంబంధించిన గోడ ప్రతులను (వాల్ పోస్టర్లు) శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తాండ్ర సదానందం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నయా ఫాసిస్టు, మతతత్వ విధానాలతో దేశంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు నిత్యం దిగజారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టడంలో, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం దారుణంగా విఫలమైందని విమర్శించారు. నిరంకుశ, అవినీతి పాలనకు నిరసనగా సీపీఐ పిలుపుమేరకు ఆగస్టు 6 నుంచి 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా చైతన్య యాత్రలు జరుగుతున్నాయన్నారు.ఈ యాత్ర పెద్దపల్లి జిల్లాలో ఆగస్టు 10న సుల్తానాబాద్ మండల కేంద్రంలో ప్రారంభమై, ఆగస్టు 13న గోదావరిఖని పట్టణంలో ముగుస్తుందని వెల్లడించారు. జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి మండలంలో ఈ యాత్రను జయప్రదం చేయాలని కార్యకర్తలకు సూచించారు. అలాగే సెప్టెంబర్ 1న న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న ఖిబద్లావ్ జరూరీ హై చలో ఢిల్లీఖి భారీ ర్యాలీని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోసిక మోహన్, గౌతమ్ గోవర్ధన్, జిల్లా సమితి సభ్యులు ఆరెపల్లి మానస్ కుమార్, పూసల రమేష్, నాయకులు పెర్క శివ, కుక్క రవి, కల్లేపల్లి శంకర్, బొంకూరి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలి

మహిళల భద్రతపై నిరంతరం నిఘా: ఎస్ఐ లావణ్య

పెద్దపల్లి పాఠశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో చైతన్య సదస్సు



పెద్దపల్లి, ప్రభాతవార్త:ప్రస్తుత డిజిటల్ యుగంలో విద్యార్థులు సామాజిక మాధ్యమాలను అత్యంత బాధ్యతాయుతంగా వినియోగించాలని పెద్దపల్లి షీ టీమ్ ఇన్‌చార్జి ఎస్ఐ లావణ్య సూచించారు. శుక్రవారం పెద్దపల్లి అమర్‌నగర్ ఎంపీయూపీఎస్ పాఠశాలలో రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.సమావేశంలో ఎస్ఐ లావణ్య మాట్లాడుతూ.. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ గేమింగ్, మాదకద్రవ్యాల బారినపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు హితవు పలికారు. బాలల హక్కుల పరిరక్షణకు రూపొందించిన పోక్సో చట్టం ప్రాముఖ్యతను వివరించారు. ఈ క్రమంలో పాఠశాలలు, జనావాసాలు, ప్రధాన కూడళ్ల వద్ద షీ టీమ్‌ల నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.ఎవరైనా ఈవ్‌టీజింగ్ లేదా ఆన్‌లైన్ వేధింపులకు పాల్పడితే 6303923700 నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని, అత్యవసర సమయాల్లో 112, సైబర్ మోసాలకు 1930 సంప్రదించాలని తెలిపారు. ప్రయాణాల్లో ఉన్న మహిళల రక్షణ కోసం టీసేఫ్ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, షీ టీమ్ సిబ్బంది స్నేహలత, మోనిక తదితరులు పాల్గొన్నారు. .

సాంస్కృతిక సారథిలో ఉద్యమ కళాకారులకు న్యాయం చేయాలి

టీపీసీసీ సాంస్కృతిక సేన

ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు వినతిపత్రం సమర్పణ

పెద్దపల్లి ముద్దుబిడ్డ మన విజన్న పాట విడుదల చేసిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమంలో ఆట, పాటలతో ప్రజలను చైతన్యపరిచిన ఉద్యమ కళాకారులకు ఖిసాంస్కృతిక సారథిఖిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) సాంస్కృతిక సేన పెద్దపల్లి జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావును కలసి కళాకారులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షుడు పిట్టల రమేష్ స్వయంగా రచించి ఆలపించిన ‘పెద్దపల్లి ముద్దుబిడ్డ మన విజన్న’ అనే ప్రత్యేక పాటను ఎమ్మెల్యే విజయరమణారావు ఆవిష్కరించారు.అనంతరం కళాకారుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తూ పిట్టల రమేష్ మాట్లాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో గజ్జె కట్టి, పల్లెపల్లెనా ధూం ధాం వేదికలపై ప్రదర్శనలు ఇస్తూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కళాకారులు విశేష కృషి చేశారని గుర్తుచేశారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంస్కృతిక సారథిలో కేవలం 550 మందికి మాత్రమే అవకాశమిచ్చి, వేలాది మంది ఉద్యమ కళాకారులను తీవ్ర నిరక్ష ్యం చేసిందని ఆరోపించారు. గత 12 సంవత్సరాలుగా ఉపాధి లేక అనేక మంది కళాకారులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉన్నందున, అర్హులైన ఉద్యమ కళాకారులందరికీ సాంస్కృతిక సారథిలో తక్షణమే అవకాశాలు కల్పించి న్యాయం చేయాలని ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా ప్రధాన కార్యదర్శి తూండ్ల రాజయ్య, గౌరవ అధ్యక్షుడు బుర్రగడ్డ రవి, నాయకులు దాసరి శ్రీనివాస్, పెనుగొండ ఎల్లయ్య, పూసల రమణాచారి, కన్నూరి రాజయ్య, పోలవేణి శ్రీనివాస్, తాండ్ర మహేష్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యసన పురోగతిపై ప్రధానోపాధ్యాయులు నిరంతర సమీక్ష జరపాలి

పెద్దపల్లి కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధికారులతో

కలెక్టర్ కీలక సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రతి విద్యార్థి స్పష్టంగా చదవడం, రాయడం మరియు గణితంలో ప్రాథమిక నైపుణ్యాలను సాధించేలా కృషి చేయడం ఉపాధ్యాయులందరి ప్రాథమిక బాధ్యత అని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలోని సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో 180 ఎఫ్ఎల్ఎన్ కాంపిటెంట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచేందుకు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. హెచ్ఎంలు కేవలం పరిపాలనకే పరిమితం కాకుండా, విద్యార్థుల అభ్యసన పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించి తరచూ మూల్యాంకనం చేయాలని సూచించారు. ఎంఈఓలు మరియు కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు తరచుగా పాఠశాలలను సందర్శించి ఎఫ్ఎల్ఎన్ అమలును స్వయంగా తనిఖీ చేయాలని, లోపాలుంటే వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసేలా కార్యాచరణను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద, ఏఎంఓ డాక్టర్ పి.ఎం. షేక్, డీఆర్‌పీలు, ఎంఈఓలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యములో ఘనంగా ఆరోగ్య శ్రీ దినోత్సవం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రములో శుక్ర వారం ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యములో ఆరోగ్య శ్రీ దినోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా జిల్లా నాయకుడు అంబాల మధునయ్య మాట్లాడుతూ 2004 లో పేదరికంతో బాధపడుతున్న గుండె జబ్బుల చిన్నారులు,అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న నిరుపేదల ప్రాణాలు కాపాడలని కోరుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణా మాదిగ పోరాటాల ఫలితంగా అప్పటి ప్రభుత్వం దిగొచ్చి ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో కండె మహేందర్, పర్లపల్లి తిరుపతి,నందిపాటి రమేష్,మహంకాళి శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నగదు అందజేత

సైదాపూర్, ప్రభాత వార్త:



సైదాపూర్ పురుషుల పొదుపు సమితి పరిధిలోని ఆకునూర్ పురుషుల పొదుపు సంఘంలో సభ్యుడైన అంబాల అంకుష్ ఇటీవల మరణించారు. శుక్రవారం తనకు రావలిసిన రూ. 77,962 లను మొత్తం సమితి అధ్యక్షులు పైడిపల్లి రవీందర్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి సంపత్ రెడ్డి, గౌరవేణి శ్రీనివాస్, చిన్న సంపత్ రెడ్డి, ఈదులకంటి రాజిరెడ్డి, ఏజ్జ పర్శరాములు, గురాల ఉమ్మారెడ్డి, గంగము తిరుపతి రెడ్డి, అంబాల వెంకటయ్య, గౌరవేణి శంకరయ్య, గురాల సంజీవ రెడ్డి, ఈదులకంటి సతీష్ రెడ్డి, కుప్పి సమ్మయ్య, సమితి గణకులు అనగోని వీరన్న, సంఘ గణకులు మ్యాదర రాజమోళిలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలంటూ నల్ల బ్యాడ్జీలతో నిరసన



జమ్మికుంట టౌన్ ప్రభాత వార్త:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలంటూ జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి పెద్ద ఎత్తున శాంతియుత వాతావరణంలో నిరసనలు తెలిపారు. పెండింగ్ లో ఉన్న డి.ఏ. బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పి.ఆర్.సి ని తక్షణమే ప్రకటించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు పరచి ఒపిఎస్ పెన్షన్ ను పునరుద్ధరించాలని ఉపాధ్యాయులు "డిమాండ్" చేశారు. అదేవిధంగా ఢిల్లీ నుంచి తక్షణమే ఏకీకృత సర్వీసు రూల్స్ తెప్పించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని, నెలవారీ పదోన్నతుల జీవోను కార్యాచరణ రూపంలో పెట్టాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించని ఎడల రాజధానిని ముట్టడించే దిశగా అడుగులు వేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు రాం. రాజయ్య , రవీందర్ రెడ్డి తో పాటుగా ఉపాధ్యాయులు బాదం సురేష్ బాబు, ఉపాధ్యాయులుప్రభాకర్, సంపత్, శ్రీనివాస్, యం.స్వామి, బి.సమ్మయ్య, వి. ప్రకాష్, డి. వరదరాజు, స్రవంతి, వనజ, జ్యోతి, లక్ష్మి, ప్రేమలత, త్రివేణి, శైలజ, పద్మ, వైశాలి,తిరుమల తదితరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి

మంత్రి పొన్నం ప్రభాకర్

సైదాపూర్, ప్రభాత వార్త:



పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు నిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్స వం కార్యక్రమంలో భాగంగా సైదాపూర్ గ్రామంలోని చారిత్రాత్మక న్యాల చెరువు కట్ట వద్ద ఆయన తో పాటు జిల్లా కలెక్టర్ చిత్రామిశ్రా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... పచ్చదనాన్ని పెంపొందించడం, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడం మనందరి కర్తవ్యం అని తెలిపారు. మొక్కలు నాటడంతో సరిపెట్టకుండా వాటిని సంరక్షించే బాధ్యతను గ్రామ ప్రజలు, యువత తీసుకోవాలని సూచించారు. చెరువు కట్టలు, ఖాళీ స్థలాలు, ప్రభుత్వ పాఠశాలలు, రోడ్లకు ఇరువైపులా విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రామిశ్రా, సైదాపూర్ గ్రామ సర్పంచ్ మునిగంటి స్వప్న సంతోష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, వైస్ చైర్మన్ రాజ్ కుమార్, పర్సన్ ఇంచార్జీ కొత్త తిరుపతి రెడ్డి, హుజురాబాద్ తహశీల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో యాదగిరి, ఏపీవో రాణి, ఏపీవో తిరుపతి, గుండారపు శ్రీనివాస్, పల్లేని రవిందర్ రావు, ఊసకోయిల రాఘవులు, మేకల రవిందర్, మిట్టపల్లి కిష్టయ్య, సారబుద్ల రాజిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో స్థానిక ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

హిమ్మత్ నగర్ పాఠశాల విద్యార్థులచే ముందస్తు బోనాలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలము హిమ్మత్నగర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులచే ముందస్తు బోనాల పండుగ శుక్రవారం ఘనంగా జరిగింది.ఈ వేడుకలో విద్యార్థులు నెత్తిన బోన మెత్తుకొని కదలగా గ్రామ పంచాయతీ పాలక వర్గం,గ్రామ మహిళలు,అంగన్వాడీ టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు డప్పు చప్పుళ్ళతో ఊరేగింపు బయల్దేరి గ్రామ చివర్లో గల పోచమ్మ కు ప్రత్యేక పూజలు చేసి,నైవేద్యం సమర్పించారు.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్,ప్రధానోపాధ్యుడు గోనె సత్యం,ఉపాధ్యాయులు వేణు, రవళి రజిత ప్రియాంక గ్రామ ఉప సర్పంచ్ మ్యాక శ్రీనివాస్ వార్డు సభ్యులు దాసరి రమేష్,చిలువేరు స్వప్న,కర్ణకంటి రమ్య,గుంపుల రమ, మ్యాక వెంకన్న,బొంతల రవీందర్,స్కూల్ చైర్మన్ రజిత తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో పాడి గేద మృతి

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామ శివారు పరిధిలో గడ్డం రాజయ్య యొక్క బర్రెలు ఓడ్డు పొంటి గడ్డి మేస్తుంటే ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి సుమారు రూ 1,20,000 విలువ గల బర్రె మృతి చెందింది.కరెంట్ ఏఈ వెటర్నరీ డాక్టర్, శంభునిపల్లి గ్రామ సర్పంచ్ కోమల, సదానందం గ్రామ ఉపసర్పంచ్ చింతల రజిత మహేందర్ వార్డు సభ్యులు మారపల్లి ప్రశాంత్ తనుగుల గ్రామ సర్పంచ్ జెక్కే కిరణ్ తనుగుల గ్రామ వార్డు మెంబర్ జైదా శ్రీనివాస్ గ్రామ పెద్దలు సందర్శించి పరామర్శించి రైతుని ఓదార్చారు.



శిశువుల ఆరోగ్యానికి తల్లిపాలు శ్రేష్ఠమైనవి :సర్పంచ్



వీణవంక, ప్రభాత వార్త:

శిశువుల ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమైనవ నీ గ్రామ సర్పంచ్ గజ్జెల్ల మొగిల్యయ్య అన్నారు.శుక్రవారం వీణవంక మండలము పోతిరెడ్డి పల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్స వం జరిగింది.దీనికి ముఖ్య అతితులుగా ఆయుర్వేద వైద్యురాలు సంధ్య రాణి,సర్పంచ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డకు జన్మనిచ్చిన మొదటి గంటలోనే తల్లి ఇవ్వడంవల్ల బిడ్డలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు.ప్రతి తల్లి పై విషయం పై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాపర్తి సంధ్య,గ్రామ పంచాయతీ కార్యదర్శి సుష్మా,అంగన్వాడీ టీచర్లు పద్మ,సంధ్య రాణి లతో పాటు ఆశ కార్యకర్తలు,బాలింతలు,గర్భిణీ స్త్రీలు,పిల్లలు పాల్గొన్నారు.

ప్రధాన రహదారిలో ఉన్న గుంతలకు మరమ్మతులు

మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంతల వల్ల వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్(దిలీప్) దగ్గరుండి గుంతల మరమ్మత్తు పనులను చేపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణం వర్తక,వాణిజ్య వ్యాపార నిలయం కాబట్టి పట్టణానికి అనునిత్యం వచ్చివెళ్లే వారు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి ప్రమాదాలను నివారిస్తూ ప్రజలకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలనే ఉద్దేశంతో రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చివేసి మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్,కౌన్సిలర్లు ఫిరోజ్,కొలుగూరి సురేష్,మంద రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

శాంతినికేతన్ పాఠశాలలో భక్తి శ్రద్ధలతో బోనాల సంబరాలు

అమ్మవారి ఫోటోతో ఊరేగింపు, పోతరాజు విన్యాసాలతో సందడి

కమలాపూర్: ప్రభాత వార్త.తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాల పండుగను కమలాపూర్ మండలం మరిపెల్లిగూడెంలోని శాంతినికేతన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.పండుగను పురస్కరించుకొని పాఠశాల ఆవరణను రంగురంగుల తోరణాలతో, పూలతో అందంగా అలంకరించారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన అమ్మవారి ఫోటోను ఊరేగింపుగా తీసుకొచ్చి పూజలు చేశారు.విద్యార్థినులు తలపై బోనాలు పెట్టుకొని భక్తి పాటలకు అనుగుణంగా సంప్రదాయ నృత్యాలు చేశారు. పోతరాజు వేషంలో విద్యార్థుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పిల్లల ప్రత్యేక వేష ధారణ, డప్పుల చప్పుళ్లతో పాఠశాల మొత్తం ఉత్సవ శోభను సంతరించుకుంది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లింగా రెడ్డి మాట్లాడుతూ,"మన పిల్లలకు మన పండగల గొప్పతనం, ఆచారాలు, సంప్రదాయాల గురించి తెలియజేయడానికే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం. చదువుతో పాటు సంస్కృతిని కూడా పిల్లలకు అందించాలనేదే మా ఉద్దేశం" అని తెలిపారు.ఈ వేడుకల్లో విద్యార్థులు,తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల సంబరాలను కన్నుల పండుగగా జరుపుకున్నారు.



అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు

రామగిరి ప్రభాతవార్త



అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో గ్రామాలలో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలని కమాన్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. శుక్రవారం రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సమీక్ష సమావేశం మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనాథ్ అధ్యక్షతన, ఎంపిడివో శైలజ రాణి నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, సింగిల్ విండో చైర్మన్ ఇనుగంటి భాస్కర్‌రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. మండలంలోని అన్ని శాఖల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షిస్తూ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.సమావేశంలో గ్రామ సర్పంచులు తమ గ్రామాలకు సంబంధించిన తాగునీరు, రహదారులు, పారిశుద్ధం, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు, ఇతర స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై సంబంధిత శాఖల అధికారులు స్పందించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమం లో తాసిల్దార్ పర్ణంది సుమన్, వైద్యాధికారి ప్రదీప్ కుమార్, వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఎంపిఒ సమ్మిరెడ్డి, ట్రాన్స్కో ఏఈ మహేందర్ రెడ్డి, తోపాటు వివిధ శాఖల అధికారులు ఆయా గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వారం రోజుల్లో అంగన్వాడి ఆయా పోస్టులకు నోటిఫికేషన్

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని ప్రభాతవార్త :

పెద్దపల్లి జిల్లా పరిధిలో ఉన్న అంగన్వాడి ఆయా పోస్టులను భర్తీ చేయడానికి వారం రోజుల్లోపు నోటిఫికేషన్ వెలువడనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. గురువారం మంథని మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ నడుస్తుందని ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే వారం రోజుల్లోపు ఆయా పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ వెలుపరచనున్నట్లు ఆయన తెలిపారు. మంథని అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలోని ఆయా పోస్టులు ఖాళీల వివరాలు పూర్తిస్థాయిలో సంబంధిత అధికారులు నివేదికలు తయారు చేయాలని ఆయన ఆదేశించారు. మంథని మండలం కన్నాల గ్రామంలోని అంగన్వాడీ టీచర్ పోస్టు కు స్థానికంగా ఉన్న ఆయా ప్రమోషన్ లో ఉండటంతో ఆమెకే అంగన్వాడి టీచర్ పోస్టును కేటాయించ నున్నట్లు తెలిపారు. మరో రెండు నెలల లోపు జిల్లాలో అంగన్వాడి పోస్టులు ఖాళీ లేకుండా అన్నింటిని భర్తీ చేస్తామని ఆయన తెలిపారు.

జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డుకు మూడు రోజులు సెలవులు

జమ్మికుంట / హుజూరాబాద్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు మూడు రోజులు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తేది : 08.08.2026 శనివారం రోజున మార్కెట్ యార్డ్ కు సెలవు, తేది : 09.08.2026 ఆదివారం రోజున మార్కెట్ కు సాధారణ సెలవు. 10.08.2026 సోమవారం రోజున ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర సందర్భంగా ప్రభుత్వ సెలవు. తిరిగి తేది: 11.08.2026 మంగళవారము రోజున మార్కెట్ ప్రారంభం అవుతుందని ఆమె తెలిపారు. ఇట్టి సందర్భములను పురస్కరించుకొని శనివారం నుండి సోమవారము వరకు (03) మూడు రోజులు పాటు మార్కెట్ యార్డు సెలవు ఉన్నందున రైతు సోదరులు గమనించి తమ వ్యవసాయ ఉత్పత్తులను పైన తెలిపిన సెలవు రోజులలో తమ సరుకులను మార్కెట్ యార్డు నకు తరలించవద్దని కోరారు.



మంథని నుండి 14న

శ్రీకృష్ణ సేవా విద్యానిధి యాత్ర

యాదవ విద్యానిధి యాత్రను విజయవంతం చేయండి

జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్

మంథని రూరల్ ప్రభాత వార్త:



యాదవ విద్యార్థుల ఉన్నత విద్య కోసం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న "యాదవ విద్యార్థి వసతి గృహం" నిధుల సేకరణలో భాగంగా ఈనెల 14 నుండి 21 రోజుల పాటు "శ్రీకృష్ణ సేవా విద్యానిధి యాత్ర" నిర్వహించనున్నట్లు అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్ తెలిపారు. శుక్రవారం మంథని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 14న మంథని నుండి ప్రారంభమయ్యే ఈ యాత్ర వచ్చే నెల సెప్టెంబర్ 3 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. యాదవ విద్యార్థుల్లో చైతన్యం నింపి, ఉన్నత విద్య పట్ల ఆసక్తి పెంచడమే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలోని యాదవులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా యాదవ విద్య నిధి యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవ ట్రస్టీ అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్, ట్రస్టు సభ్యులు పర్స బక్కన్న యాదవ్, మంథని మండల యాదవ సంఘం అధ్యక్షుడు పర్వతేన మోహన్ యాదవ్, జిల్లా కార్యదర్శి ఉడుత పర్వతాలు యాదవ్, జిల్లా నాయకులు కనవేన శ్రీనివాస్ యాదవ్, నాయకులు వేముల లక్ష్మ ణ్ యాదవ్, కనగంటి ఓదెలు యాదవ్ , బాస అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యపురి కాలనీలో నీటి నిల్వ సమస్యకు తక్షణ పరిష్కారం

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ పరిధిలోని చైతన్యపురి కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా కుంటలో మురికి నీరు నిల్వ ఉండడంతో అనేక రకాల దోమలు ఏర్పడి విష జ్వరాలు వస్తున్నాయని స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ గురువారం సమస్యను పరిష్కరించారు. చైతన్యపురి కాలనీ వాసులు మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే చైర్మన్, వైస్ చైర్మన్, కమిషనర్, స్థానిక కౌన్సిలర్ అక్కడికి చేరుకుని సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం జేసీబీల సహాయంతో కుంటలో నిల్వ ఉన్న మురికి నీటిని తొలగించే పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేశారు.ప్రజల సమస్యపై వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టిన ప్రజాప్రతినిధులు, అధికారులను కాలనీ వాసులు అభినందిస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ కుర్రు లింగయ్య, కమిషనర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి మంత్రి పొంగులేటికి వినతి పత్రం

ప్రభాతవార్త గాంధీ చౌక్ ఆగస్టు 6 :

ఖమ్మం జిల్లాలోని రేషన్ డీలర్ల ముఖ్యమైన సమస్యలపై ఖమ్మం జిల్లా రేషన్ డీలర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బానోతు వెంకన్న నాయకత్వంలో అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, మరియు ముఖ్యులు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు శ్రీనివాస్ రెడ్డి క్యాంపు ఆఫీసు నందు పొంగులేటిని కలిసి తమ సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందజేశారు.

కమలాపూర్‌లో 402 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

లబ్ధిదారులకు అన్ని వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశాలు

జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఎన్ రవి

కమలాపూర్: ప్రభాత వార్త.



ఎన్నో ఏళ్లుగా సొంతింటి కల కంటున్న కమలాపూర్ మండల పేదల కల త్వరలోనే నెరవేరనుంది. కమలాపూర్, గూడూరు, మర్రిపల్లిగూడెం గ్రామాల్లో నిర్మాణం పూర్తి చేసుకున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ రవి మొదట గూడూరు, అనంతరం కమలాపూర్, మర్రిపల్లిగూడెం గ్రామాల్లో నిర్మించిన ఇళ్ల సముదాయాలను సందర్శించారు. ఒక్కో ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఇళ్లలోని గదులు, వంటగది, టాయిలెట్ సౌకర్యాలతో పాటు కాలనీలో నీటి సరఫరా, విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఎలా ఉన్నాయో క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. లబ్ధిదారులు ఇళ్లలోకి వెళ్లిన వెంటనే ఎలాంటి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రాథమిక వసతులు వెంటనే పూర్తి చేయాలని గృహ నిర్మాణ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కమలాపూర్ మండలంలో మొత్తం 402 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించడం జరిగిందని తెలిపారు. ఇందులో కమలాపూర్‌లో 302, గూడూరులో 50, మర్రిపల్లిగూడెంలో 50 ఇళ్లు ఉన్నాయన్నారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి పక్షపాతం ఉండకూడదని, పూర్తి పారదర్శకతతో ర్యాండమైజేషన్ పద్ధతి ద్వారా ఇళ్లను కేటాయించనున్నట్లు స్పష్టం చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని, ఆ మేరకు అన్ని ఏర్పాట్లు ఘనంగా ఉండాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్,గూడూరు సర్పంచ్ బండి వనజ, కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, మర్రిపల్లిగూడెం సర్పంచ్ కదురు కవిత, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తౌటం ఝాన్సీ తో పాటు గృహ నిర్మాణ శాఖ పీడీ సిద్ధార్థ నాయక్, ఆర్ అండ్ బీ ఈఈ దేవిక, తహసీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో గుండె బాబు ఇతర శాఖల అధికారులు పాల్గొని కలెక్టర్‌కు వివరాలు అందించారు.

బడుగు కుటుంబానికి అండగా నిలిచిన బీఎస్పీ నాయకులు డాక్టర్ అంబాల ప్రభాకర్

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త: జమ్మికుంట మండలం, వెన్నెదా బాద్ గ్రామానికి చెందిన దొగ్గెల సుమలత నరేష్ దంపతులకు ఇద్దరు కుమార్తెలు వారి దాంపత్య జీవితం మంచిగా కొనసాగుతుండగా సుమారు ఐదు సంవత్సరాల క్రితం సుమలత మెదడు సంబంధిత తీవ్రమైన అనారోగ్యానికి గురై నాలుగు సార్లు శస్త్రచికిత్స చేయించుకోగా లక్షల్లో అప్పులు కాగా, ఆ క్లిష్ట పరిస్థితిలో దాతల సహకారంతో ఆమెకు ఆర్థిక సహాయం అందేలా డాక్టర్ అంబాల ప్రభాకర్ కృషి చేసినట్లు తెలిపారు. శుక్రవారం జమ్మికుంట సెయింట్ జోసెఫ్ హైస్కూల్ కరస్పాండెంట్ సునీల్ సహకారంతో ఎలాంటి ఫీజులు లేకుండా ఆమె ఇద్దరు పిల్లలకు గత ఐదు సంవత్సరాలుగా నాణ్యమైన ఉచిత విద్య పాటు ఉచిత బస్సు సౌకర్యం అందేలా కృషి చేసినట్లు తెలిపారు. పండుగలు, పుట్టిన రోజులు వంటి సందర్భాల్లో పిల్లలకు కొత్త దుస్తులు అందిస్తూ వారి అవసరాలను తీర్చేందుకు సహకరిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ పరిస్థితులు మరింత విషమంగా మారిన నేపథ్యంలో, కుటుంబానికి భద్రతగా ఉండవలసిన తండ్రి ఆడపిల్లలపై అసభ్యంగా ప్రవర్తించడంతో ఇటీవల జమ్మికుంట పోక్సో చట్టం కింద కేసు నమోదై ప్రస్తుతం జైలులో ఉన్నట్లు తెలిపారు. జైల్ నుండి విడుదలైన తరువాత తనను తన పిల్లలను చంపుతాడని భయంతో ప్రభు ను ఆశ్రయించినట్లు తెలిపారు. పిల్లల భద్రత, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారిని గురుకుల పాఠశాలలో చేర్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నానని చెప్పారు. ఈ కుటుంబానికి ఇంకా ఆర్థిక సహాయం, పిల్లల విద్య, పోషణ కోసం దాతల సహకారం అవసరమని డాక్టర్ అంబాల ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. సమాజంలోని దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకు వచ్చి ఈ తల్లి-బిడ్డలకు అండగా నిలవాలని ఆయన కోరారు.



చేనేత కార్మికులను సన్మానించిన భారత్ సురక్ష సమితి నాయకులు

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణంలో ఉన్న చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో పనిచేస్తున్న చేనేత వస్త్ర కార్మికులను సంఘ భవనంలో భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ సి ఎస్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు జగిత్యాల శాసనసభ ఇంచార్జ్ ముదుగంటి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ అద్భుతమైన వస్త్రాలను మగ్గాలపై నేసి దేశ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతున్న చేనేత కళాకారులందరికి జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్రోద్యమంలో భాగంగా ప్రారంభమైన స్వదేశీ ఉద్యమం నుంచే మన చేనేత ఉత్పత్తులకు, స్వదేశీ వస్త్రాలకు ప్రోత్సాహం ప్రారంభమైందని అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వస్త్రాలనునేసిన ఘనత మన చేనేత కార్మికులదని, ఆనాడు స్వాతంత్రోద్యమ కాలంలో మన వస్త్ర పరిశ్రమతో పోటీని తట్టుకోలేక ఆంగ్లేయులు మన వస్త కార్మికుల చేతి వేళ్లను కూడ నరికారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ముద్ర లోన్ల ద్వారా హ్యాండ్లూమ్ సహకార సంఘాల ద్వారా కార్మికులకు ప్రయోజనాలు కల్పిస్తుందని వీరికి పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ముడి సరుకుల ధరలు అందుబాటులో లేకపోవడం, చేనేత వస్త్రాలకు గిట్టుబాటు ధర లభించకపోవడం, ఉపాధి అవకాశాలు తగ్గి చేనేతవస పరిశ్రమ ఆదరణ



కోల్పోతుందని బలవన్మరనాలు కూడా జరుగుతున్నాయని వీరిని ప్రభుత్వాలు ఆదుకొని చేనేత వస్త్ర పరిశ్రమకు తగిన ప్రోత్సాహాన్ని కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిట్ల గంగాధర్,నేత సహకార సంఘం బాధ్యులు ఆడెపు రాజేశ్వర్ పట్టణ పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి చిలుక రాజన్న ,నాయకులు వేముల దేవరాజం ,విటల్ ,గాదసు భూమన్న నరేందుల శ్రీనివాస్, కొత్తకొండ బాలన్న ,నాయని సంజీవరావు ,కె ఆర్ కృష్ణ ,ఆడెపు జానయ్య, ఎడమల వెంకట్ రెడ్డి ,గొల్లపల్లి సత్యనారాయణ గౌడ్ చల్గల్ శంకర్ సిరిపురం గంగారం మాదాసు మల్లేష్ అడ్డగట్ల శంకర్ బొందుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్‌ను విమర్శించే స్థాయి నీది కాదు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:

నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ను మేట్ట సాయికుమార్ విమర్శించే స్థాయి కాదని నోరు అదుపులో పెట్టుకోవాలని బీజేవైఎం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఇట్టేడి రాజు (శేఖర్ రెడ్డి) పేర్కొన్నారు జగిత్యాల పట్టణంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పందిరి నాగరాజు గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మెట్టు సాయికుమార్ స్థాయికి మించి మాట్లాడవద్దని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని,ఇకపై నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ వరుసగా రెండుసార్లు ప్రజల ఆశీర్వాదంతో ఎంపీగా విజయం సాధించారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు అనేక మంది పసిపిల్లల ప్రాణాలను కాపాడేందుకు కృషి చేశారని, బూత్ స్థాయి కార్యకర్తల నుంచి ప్రతి ఒక్కరికీ అండగా నిలిచే నాయకుడని కొనియాడారు. అలాంటి నాయకుడిని విమర్శించే స్థాయి మెట్టు సాయికుమార్‌కు లేదని అన్నారు.గంగపుత్రులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి కమిషన్లు వసూలు



చేశారంటూ విమర్శించారు."దేశ జాతీయ జెండా కున్నంత పొగరు మాకు ఉంది.ఆ పొగరుతోనే జీవిస్తాం.. అదే ఆత్మగౌరవంతో ప్రజాసేవ చేస్తాం" అని పేర్కొన్నారు. బీజేపీ ఇచ్చిన హామీ మేరకు పసుపు బోర్డును కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. మండల అధ్యక్షుడు పందిరి నాగరాజు మాట్లాడుతూ.. మెట్టు సాయికుమార్ కాదని, "మెంటల్ సాయికుమార్" అని వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గంగపుత్రుల కోసం మూడు ఎకరాల స్థలం కేటాయించినప్పటికీ, కోటి రూపాయలు డిమాండ్ చేయడంతో సంఘ భవనం నిర్మాణం ముందుకు సాగలేదని ఆరోపించారు. .ఈ సమావేశంలో బీజేవైఎం నాయకులు పూదరి పవన్, పందిరి నాగరాజు, వాకిటి తిరుపతి రెడ్డి, కొండ్ర రవితేజ, పుప్పాల శివ, సంబూ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన

చందుర్తి ,ప్రభాతవార్త :



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన. అక్షరాభ్యాస కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, గర్భిణీకి సీమంతం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులకు గ్రామ సర్పంచ్ కటకం మల్లేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం. అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లింగంపల్లి బాబు. బత్తుల తిరుపతి అంగన్వాడి ఉపాధ్యాయులు న్యాత పద్మ. బుర్ర రేణుక. గసికంటి రేణుక ఆశా కార్యకర్త వసంత ఆరోగ్యలక్ష్మి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లింగంపేట ప్రభుత్వ పాఠశాల అభ్యున్నతికి యువత చేయుత

చందుర్తి,ప్రభాతవార్త :

చందుర్తి మండలం లింగంపేట జిల్లా పరిషత్ పాఠశాలకు గ్రామ యువత లక్ష రూపాయలతో పాఠశాలకు మౌలిక వసతులను సమకూర్చారు. ప్రభుత్వ పాఠశాలకు టీషర్టులు, మినీ సైన్స్ ల్యాబ్, లైబ్రరీ పుస్తకాలు, స్పోర్ట్స్ కిట్లు, ప్రింటర్ సమకూర్చారు.పేద విద్యార్థులు సైతం గొప్పగా ఎదగాలన్నదే లక్ష్యం తో ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చారు. ఐక్యత యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ సామాగ్రిని సమకూర్చారు. ఆగస్టు 15వ తేదీ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలకు ఈ వస్తువులను అందజేయనున్నారు. పాఠశాల అభ్యున్నతికి చేతనందించిన యువకులను గ్రామస్తులు అభినందించారు.

పురానిపేట పాఠశాల లో మధ్యాహ్నం భోజనం తనిఖీ

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణంలోని పురానిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసిన అనంతరం తరగతి గదులు, తాగునీరు, పారిశుద్ధం, వంటశాల, భోజనశాల తదితర సౌకర్యాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో మమేకమై వారి విద్యాభ్యాసం, బోధన విధానాలపై ఆరా తీశారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యారంగంలో ప్రతిభ కనబరచాలని సూచించారు. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని తెలిపారు. భవిష్యత్తు లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం నేర్చుకునే తపనతో ముందుకు సాగాలని విద్యార్థులను ప్రోత్సహించారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజానికి తల్లిపాలే పునాది

మోరపెల్లిలో అంతర్జాతీయ వారోత్సవాలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల రూరల్ మండలం మోరపెల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని గర్భిణులు,బాలింతలకు తల్లిపాల ప్రాధాన్యతపై వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.శిశువు జన్మించిన గంటలోనే ముర్రుపాలు తప్పనిసరిగా అందించాలని,తొలి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలను మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాల ద్వారా పిల్లల్లో రోగనిరోధక శక్తి గణనీయంగా పెరిగి,వారు ఆరోగ్యంగా ఎదుగుతారని స్పష్టం చేశారు.అనంతరం ఏడు నెలలు నిండిన చిన్నారులకు ప్రజాప్రతినిధుల సమక్షంలో అన్నప్రాసన కార్యక్రమం జరిపించారు. అలాగే ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టికాహారంలో భాగంగా గుడ్లు,బాలామృతం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్ట రాజేందర్,ఉపసర్పంచ్ అగునూరి గంగరాజు,పంచాయతీ కార్యదర్శి హుమేరా,ఎంఎల్ హెచ్‌పి డాక్టర్ అనూష,ఏఎన్ఎం శిరీష,అంగన్వాడీ టీచర్లు సంకోజి పద్మారాణి, జమున, శైలజ, ఆశా కార్యకర్త సత్యవాణితో పాటు గర్భిణులు,బాలింతలు,చిన్నారులు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తల్లి దండ్రులను గెంటేసిన కొడుకు

ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు హరి అశోక్‌కుమార్

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంకు చెందిన గొల్లం హన్మాండ్లుల (70),కాంతమ్మ (65) అనే వృద్ధ తల్లిదండ్రుల ను కన్న కొడుకు సుధాకర్ కోడలు సువర్ణలు గురువారం రాత్రి గొడవ పెట్టుకొని బలవంతంగా ఇంట్లోంచి గెంటి వేశారు. ధీంతో సదరు వృద్ధుడు సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించాడు. తన ఇంటిలో రాత్రి ఆశ్రయమిచ్చి శుక్రవారం ఉదయమే హరి అశోక్‌కుమార్, వారి అసోసియేషన్ ప్రతినిధుల తో ఆ తల్లి దండ్రులను వారి ఇంటికి తీసుకెళ్లి తండ్రి పేరిట ఉన్న ఇల్లు ను, భూములను పట్టా చేయించుకొని పోషించక భార్య చెప్పుడు మాటలు విని గెంటే సిన విషయం లో తీవ్రంగా మంలించారు.వృద్ధ తల్లి దండ్రుల సంరక్షణ చట్టం ప్రకారం ఆ ఇల్లు, భూములు మళ్ళీ తండ్రి పేరిట కలెక్టర్ కు ఫిర్యాదు చేసి పట్టా మార్పు చేయిస్తామని, 6 మాసాల జైలు శిక్ష పడుతుందని కొడుకు, కోడలును హెచ్చరించారు. కౌన్సిలింగ్ మేరకు ఇక ముందు వెళ్ళ గొట్టమని, పోషణ,, వైద్య ఖర్చులు పెడుతూ సంరక్షిస్తామని నోటరీ అఫిడవిట్ రాసిచ్చి ఆ తల్లి దండ్రుల కు క్షమాపణ చెప్పి వారి ఇంట్లోకి తీసుకెళ్లారు.ఈ కౌన్సిలింగ్ లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రతినిధులు పి. సి. హన్మంత్ రెడ్డి, గౌరి శెట్టి విశ్వనాతం, బొల్లం విజయ్, పి. అశోక్ రావ్,ఎం. డి. యాకూబ్, కరుణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల డిమాండ్‌లను పరిష్కరించాలి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

ఉపాధ్యాయుల డిమాండ్‌లను పరిష్కరించాలని టీఎస్యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జంగిటి రాజు కోరారు. ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు నల్లబ్యాడ్జీ ధరించి నిరసన వ్యక్తం చేశారు. పీఆర్సీ వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, జీవో 25ను సవరించాలని, సీపీఎస్ రద్దు చేసి, ఓపీఎస్ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ మండల అధ్యక్షుడు గాలిపెల్లి సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

ఏ ఎస్ఐ గంగాధర్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



జగిత్యాల ఇంటెలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ వావిలాల గంగాధర్ ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలవగా గంగాధర్ కు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంటగిరి నాగభూషణం గట్టు సతీష్ ఉన్నారు.

రైతులకు 24 గంటల విద్యుత్, తగిన ఎరువులు అందించాలి

రాష్ట్ర బీఆరెస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి

సారంగాపూర్, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారంలో విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం సారంగాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలినో ప్రభావంపై వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికలు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టలేదని ఆయన ఆరోపించారు. కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీటిని ఎగువకు తరలించడంలో నిరక్ష ్యం జరిగిందని, అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురవడంతో రైతులకు కొంత ఊరట లభించిందన్నారు.ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు విద్యుత్, ఎరువులేనని పేర్కొన్న ఆయన, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించగా, ప్రస్తుతం విద్యుత్ కోతలు పెరిగి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.శ్రీశైలం జలాశయంలో పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేయకుండా తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన వైఖరి తీసుకోవాలని డిమాండ్ చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టును



విమర్శించడం మానుకుని దాని ప్రయోజనాలను గుర్తించాలని సూచించిన ఆయన, డీఏపీ, యూరియా ధరల పెరుగుదలతో పాటు ఎరువుల పంపిణీలో అమలు చేస్తున్న ఆంక్షలు రైతులపై అదనపు భారం మోపుతున్నాయని విమర్శించారు.వ్యవసాయానికి అవసరమైన ఎరువులపై ఉన్న పరిమితులను తొలగించి, యాప్ ఆధారిత విధానాల వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు తగిన ఎరువులు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సత్యంరావు, తేలు రాజు, రాంచంద్ర రెడ్డి, గంగన్న, యశ్వంత్, పూర్ణచందర్ రెడ్డి, మధు తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటి నుంచి చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి అందించడం ప్రతి పౌరుడి బాధ్యత

-మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణంలోని స్థానిక 27వ వార్డులోని నారాయణ దాస్ ఆశ్రమంలో వార్డు మహిళా సంఘ సభ్యులతో ఘన వ్యర్థాల నిర్వహణలో భాగంగా చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి అందించడంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి సమిండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ, పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అన్నారు. ఇంటి వద్దనే తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, గృహ ప్రమాదకర వ్యర్థాలను నాలుగు రకాలుగా వేరు చేసి మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి అందించడం ద్వారా వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు. ఈ విధానం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు పునర్వినియోగం, కంపోస్టు తయారీ వంటి ప్రక్రియలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు. మహిళా సంఘ సభ్యులు ఈ అవగాహనను ప్రతి ఇంటికి తీసుకెళ్లి పరిశుభ్రమైన జగిత్యాల నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ



కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు మహిళా సంఘ సభ్యులకు ఇంటి వద్దే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి అందించే విధానం, తడి మరియు పొడి వ్యర్థాల వేరు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, ప్లాస్టిక్ వ్యర్థాల పునర్వినియోగం, గృహ ప్రమాదకర వ్యర్థాల సురక్షి త నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జుంబర్తి గంగా లక్షి ్మ రాజ్ కుమార్, కోఆర్డినేటర్ మణికంఠ, టీఎంసీ రజిత, రిసోర్స్ పర్సన్స్, వార్డు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి - మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త;

జగిత్యాల పట్టణంలోని నవ్య గర్ల్స్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన "పరిచయ్-2K26" ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి సమిండ్ల వాణి శ్రీనివాస్ విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ విద్య జీవితానికి బలమైన పునాది అని, ఈ దశలో విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణ, అంకితభావం, ఆత్మవిశ్వాసంతో చదువుకుంటే ఏ రంగంలోనైనా అత్యున్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతలను కూడా పెంపొందించుకోవాలని సూచించారు.కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ మాట్లాడుతూ, నవ్య గర్ల్స్ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ, విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థిని తన లక్ష్యాన్ని సాధించేలా కళాశాల యాజమాన్యం సంపూర్ణ సహకారం అందిస్తుందని పేర్కొన్నారు.మొదటి సంవత్సరము



అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను అభినందించారు అనంతరం కళాశాల యాజమాన్యం మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపాల్ ఈశ్వర్, కౌన్సిలర్ బోలుసాని శ్రీనివాస్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావంతో తగ్గనున్న వర్షాలు రైతులు ఆరుతడి పంటలు పంటలు వేసుకోవాలి

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తగ్గనున్నాయని రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లాలో ఎల్‌నినో ప్రభావంతో రాబోయే ఆగస్టు,సెప్టెంబర్ నెలల్లో నీటి సంక్షోభం తీవ్రమయ్యే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు.వాతావరణ అంచనాల ప్రకారం వర్షపాతం తగ్గడంతో పాటు వర్షాల మధ్య సుదీర్ఘ విరామాలు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. దీనివల్ల చెరువుల్లో నీటి నిల్వలు,భూగర్భ జలాలు గణనీయంగా పడిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుతం జిల్లాలోని 1,010 చెరువులలో కేవలం 268 చెరువులు మాత్రమే నిండి ఉన్నాయని,ఇవి సాగు నీటి అవసరాలకు ఏమాత్రం సరిపోవని పేర్కొన్నారు.గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో భూగర్భ జలమట్టం ఇప్పటికే సగటున 1.12 మీటర్లు తగ్గిందని వెల్లడించారు.మరోకవైపు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు లో అందుబాటులో ఉన్న నీటిని సాగునీటి కంటే తాగునీటి అవసరాలకే ప్రాధాన్యతగా కేటాయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అందువల్ల రైతులు నీటి



సరఫరాపై ఆధారపడి కొత్తగా వరి నాట్లు వేయడం లేదా వరి సాగు విస్తీర్ణాన్ని పెంచడం పూర్తిగా మానుకోవాలని సూచించారు.వరి సాగుకు ప్రత్యామ్నా యంగా తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలని కోరారు. ముఖ్యంగా కందులు,పెసర, మినుములు, ఆముదం, జొన్న,సజ్జలతో పాటు తగినంత తేమ ఉన్న ప్రాంతా ల్లో మొక్కజొన్న సాగు చేయాలని సూచించారు.ప్రత్యామ్నాయ పంటల విత్తనాల లభ్యత,సాంకేతిక సలహాల కోసం రైతులు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించాలని స్పష్టం చేశారు

కొండస్వామి ఆలయంలో సీఐ ప్రత్యేక పూజలు

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



మండలంలోని జగ్గాసాగర్ కొండస్వామి ఆల్నయలో మెటుపల్లి సీఐ సురేష్ బాబు,ఎస్ఐ కిరణ్ కుమార్ లు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆలయ దర్శనానికి వచ్చిన సీఐ ఎస్ఐ లకు సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్ పూల మొక్క ఇచ్చి సత్కారం చేయగా..శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామీ (కొండస్వామి) ఆలయ కమిటి ఆధ్వర్యంలో వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి,పురోహితులు స్వామీ వారి ఆశీర్వచనం అంద చేశారు.అలాగే ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ ను సన్మాన్నిచగా..ఆలయ ఆవరణలో సీఐ,ఎస్ఐ లు మొక్కలు నాటారు.ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పిడుగు తిరుపతి రెడ్డి,మాన రాజేందర్,ఇల్లేందుల కృష్ణమాచారి,గడ్డం రాజారెడ్డి,బొల్లె గంగనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేతన్నల కన్నీళ్లు తుడిచేదెవరు?

కాంగ్రెస్,బీజేపీ వైఖరిపై తొలి జడ్పీ చైర్‌పర్సన్ ధ్వజం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ సురేష్ కేంద్రంలోని బీజేపీ,రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల వైఖరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.నేతన్నల కన్నీళ్లు తుడవడంలో ఉభయ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమ య్యాయని, తక్షణమే చేనేతను కాపాడకపోతే లక్షలాది నేతన్నల కుటుంబాల మనుగడ తీవ్ర ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో



అందిన చేనేత ప్రోత్సాహం,సంక్షేమ పథకాలు నేడు కనుమరుగయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు విస్మరించి,ప్రభుత్వ ఆర్డర్లు చేనేత సహకార సంఘాలకు కాకుండా ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టడం వల్ల వేలాది కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని పేర్కొన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వం ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డు,హ్యాండీక్రాఫ్ట్స్ బోర్డుల రద్దుతో పాటు చేనేతపై 5 శాతం జీఎస్‌టీ విధించడం వల్ల నేతన్నల జీవనోపాధి తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందని విమర్శించారు.కేవలం మాటలు చెప్పడం కాకుండా,చేనేత సహకార సంఘాలు పునరుద్ధరణకు తగిన చర్యలు తీసుకోవాలని, జీఎస్‌టీని వెంటనే రద్దు చేసి చేనేత సంస్కృతిని పరిరక్షించేలా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలకు అతీతంగా నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన కె. తిరుపతి కి సన్మానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ (డిపి ఈవో) గా పదోన్నతిపై బాధ్యతలు స్వీకరించిన కె. తిరుపతి ని టీఎన్జీఓస్ ఎక్సైజ్ సెంట్రల్ ఫోరమ్ మర్యాద పూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు.,ఎక్సైజ్ సెంట్రల్ ఫోరమ్ వైస్ ప్రెసిడెంట్ కె. అరుణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ ఎన్. మహేష్ ల ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధులు కె. తిరుపతి కి పుష్ప లగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వపు సెంట్రల్ ఫోరమ్ సెక్రటరీ ఎం. శ్రీధర్, ఆఫీస్ సూపరింటెండెంట్ రషీద్ అహ్మద్, సీనియర్ అసిస్టెంట్ శ్రీమతి స్వప్న, జూనియర్ అసిస్టెంట్లు వైవస్వత్, శ్రీకాంత్, ప్రశాంత్, తేజ, నవ్య తదితరులు పాల్గొన్నారు.